


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఏపేపర్: epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital




Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 17 పేజీలు: 12 వెల: 6.50



17-02pg2exHMNWJQE 2_17-02pg2exHMNWJQE.qxd 17/Feb/26 12:21 AM Page 1



# 'గేట్స్'తో రాష్ట్రానికి కొత్త దిశ

>> ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశదిశ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాడుతుందన్నారు. బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని సమావేశంలో ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1997లో మొదటిసారి బిల్ గేట్స్‌ను కలిసిన సంగతిని సమావేశంలో సీఎం ప్రస్తావించారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ రాకతో ఐట రంగంలో అభివృద్ధి చెందిందన్నారు.. వైద్యరంగంలో తెచ్చిన మార్పులు సాధించిన ఫలితాలపైనా ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో ముఖ్యమంత్రి వివరించారు. వాస్తవానికి ఆనాడు మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగంలో హైదరాబాద్ మేటిగా నిలబడిందన్నారు. ఏపీలో అన్ని వనరులు ఉన్నాయి, ఇప్పుడు సంపద సృష్టి జరగాల్సి ఉంది అన్నారు. బిల్ గేట్స్ సహకారంతో వివిధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం అన్నారు. 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నాం అన్నారు.. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానం అన్నారు. ఇందుకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నాం. అన్నారు. అమరావతి డిజైన్ అండ్ ఫౌండ్రీ, క్వాంటం వ్యాలీగా ఆవిష్కృతం అవుతుంది. డేటాఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లును తీర్చిదిద్దుతున్నాం. ఎలక్ట్రానిక్స్ ఏరో సిటీగా లేపాక్షి , ఎలక్ట్రానిక్స్ స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తు న్నాం అన్నారు. విద్యారంగంలో అధునిక విధానాలను పాటిస్తున్నాంఅన్నారు. పారిశ్రామిక అవసరాలకు అనుగు ణంగా బోధనలో మార్పులు చేస్తున్నాంఅన్నారు. వ్యవ సాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నాం అన్నారు. రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నాం అన్నారు. మెరుగైన ప్రజారోగ్య సేవలు అందించేందుకు అత్యున్నత స్థాయి నిపుణులతో సలహా మండలి ఏర్పాటు చేశాం. అన్నారు. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ విధానం ప్రజలకు ముందస్తుగానే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. సీఎం, మంత్రులు, సెక్రట రీలతో సమావేశంలో పలు అంశాలపై తన అభిప్రాయాలు పంచుకున్న బిల్ గేట్స్ సమావేశంలో చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్‌ఫ్రెండ్ అనిసమావేశంలో సరదాగా బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఇన్నోవేషన్స్, వేగవంతమైన నిర్ణయాలు, చర్యలు అద్భుతంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. డిజిటల్ విప్లవానికి భారతదేశంలో బలమైన పునాదులు పడ్డాయన్న బిల్ గేట్స్ భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తా న ౦ మొదటిసారి సీఎం చంద్రబాబును కలిసినప్పటి విషయాలను సమావేశంలో బిల్ గేట్స్ పంచుకున్నారు. ప్రపంచ దేశాల్లో తాను కలిసిన ఎంతో మంది నాయకుల ఆలోచనల కంటే చంద్రబాబు ఆలోచనలు చాలా ముందున్నాయని తొలి భేటీలోనే గ్రహించినట్టు వెల్లడించారు.. నాటి సింగపూర్ ప్రధాని కూడా చంద్రబాబు తరహా భిన్నమైన, విజన్‌తో కూడిన ఆలోచనలు చేసేవారని సమావేశంలో వివరించారు.. గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో ఆరోగ్య రంగానికి చెందిన ప్రాజెక్టులే మెజార్టీ ప్రాజెక్టులని వివరించిన గేట్స్. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని సమావేశంలో అభినందించారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి... వారికి సరైన రీతిలో.. తగిన స్థాయిలో విద్యా బోధన చేయడానికి ఏఐ సహాయపడుతుందని వివరించారు.. విద్యారంగంలో అద్భుతమైన మార్పులు తీసుకురావడానికి ఏఐటెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పారు. వ్యవసాయం రంగ చాలా ముఖ్యమైన రంగమని అభిప్రాయపడ్డ బిల్ గేట్స్... ఈ రంగం ఎంత ముఖ్యమో ఇప్పటికీ చాలా మందికి తెలియదని వ్యాఖ్యానించారు. టెక్నాలజీ సాయంతో ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన బిల్ గేట్స్. టెక్నాలజీని రైతులకు అందించేందుకు. ఏఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేసేందుకు ఏపీ కృషి చేస్తోందని చెప్పిన బిల్ గేట్స్ అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో టెక్నాలజీని వినియోగించడం లేదని... కానీ ఆంధ్రప్రదేశ్ దాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుండం మంచి పరిణామమని వెల్లడించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం టెక్నాలజీతో ముందస్తు అంచనాలతో ప్రాణ నష్టం జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకునే వ్యవస్థ ఏర్పాటు కావడం బాగుందన్న బిల్ గేట్స్ డిజిటల్ గవర్నెన్స్ అనే ఆలోచనను ప్రపంచానికి అర్థమయ్యేలా చెప్పడానికి తాను ప్రయత్నిస్తున్న సమయంలో సీఎం చంద్రబాబు దాని గురించి ఆలోచన చేయడమే కాకుండా... అమలు చేశారన్నారు. డ్రోన్లతో వివిధరకాల సేవలు వినియోగించుకునే ఆలోచన అద్భుతంగా ఉందన్న బిల్ గేట్స్, మలేరియా, అనీమియా జబ్బుల నివారణ కోసం అందరం కలిసి పని చేయాలని బిల్ గేట్స్ సూచించారు. సమావేశంలో గేట్స్‌ను పలు అంశాలపై ప్రశ్నలు వేసి అభిప్రాయాలు కోరిన మంత్రులు పయ్యావుల, సత్యకుమార్ యాదవ్.. హైదరాబాద్‌లో మైక్రో సాఫ్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ఆలోచనకు కారణమేంటని పయ్యావుల ప్రశ్నించారు. దీనికి ఆసక్తికర సమాధానం చెప్పారు చంద్రబాబు ఐటీని ప్రమోట్ చేయడం వల్ల టెక్ నిపుణులు చాలా మంది హైదరాబాద్ నుంచే వచ్చేవారని చెప్పారుజ. అదే సమయంలో చంద్రబాబు మైక్రో సాఫ్ట్ కార్యాలయాన్ని హైదరాబాద్ లో పెట్టాలనే ప్రతిపాదన పెట్టారని బిల్ గేట్స్ చెప్పారు. దీనిపై తమ వద్ద పని చేసే వారి అభిప్రాయం కోరితే... హైదరాబాద్ సెంటర్ ఏర్పాటు చేస్తే తాము వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారని వివరించిన బిల్ గేట్స్.. ఇప్పుడు కూడా భారతదేశంలో మైక్రో సాఫ్ట్ కంపెనీల్లో పని చేసే చాలా మంది ఉద్యోగుల్లో హైదరాబాద్ వారే ఎక్కువగా ఉన్నారని బిల్ గేట్స్ వివరించారు. ఈ సమావేశంలో బిల్‌గేట్స్‌ను సీఎం, డీసీఎం. మంత్రి నారాలోకేష్ సత్కరించారు. ఇక బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటన ముగిసింది. విజయవాడ నుంచి ముంబై మీదుగా దిల్లీకి వెళ్లనున్నారు. దాదాపు ఐదున్నర గంటల పాటు వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పటమట చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్



ఉండవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో మహిళా రైతులతో మాట్లాడుతున్న బిల్‌గేట్స్. చిత్రంలో సిఎం చంద్రబాబు నాయుడు

## ఉండవల్లిలోని వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించిన బిల్‌గేట్స్

**విజయవాడ,ఫిబ్రవరి16, ప్రభాతవార్తప్రతినిధి:** ఉండవల్లిలోని వ్యవసాయ క్షేత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ సందర్శించారు. అక్కడ ప్రకృతి సాగుఉత్పత్తులను పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయ రంగంలో అవలంభిస్తున్నఏఐ సహా ఇతర సాంకేతిక విధానాల గురించి అధికారులు ఈ సందర్భంగా వివరించారు. డ్రోన్ల సాయంతో పంటల్లో చీడపీడలు నివారిస్తున్న తీరును స్వయంగా పొలంలోకి వెళ్లి గేట్స్ తిలకించారు. అనంతరం అక్కడ రైతులతో బిల్‌గేట్స్ ముఖాముఖిచర్చించారు. వ్యవసాయక్షేత్రానికి చేరుకున్న సిఎంకు, బిల్‌గేట్స్‌కు మహిళా రైతులు స్వాగతం పలికారు. వారు వండి తీసుకుచ్చిన స్థానిక వంటలను బిల్ గేట్స్ రుచి చూశారు.

## 'పరకామణి'లో లెక్క తప్పిందా?

>> ఉన్నతాధికారి, పోలీసు అధికారులు వ్యాఖ్యలు కూడా సంచలనం రేకెత్తించాయి. చిన్నమొత్తమే చోరీ చేస్తే భారీగా నిందితుడుగా తేల్చిన సివిరవికుమార్ నుండి టిటిడి బోర్డు ఆయన ఆస్తుల్లో 14కోట్ల రూపాయలు దేవునికి కానుకగా 07గిఫ్ట్‌డీడ్‌పేరుతో రాసివ్వడమేంటనేది నేటికీ వీడని సందిగ్ధత. ఈ కేసులో సిఐడి అధికారులు ఇప్పటికే పలు కోణాల్లో 40మందివరకు సాక్షులను, పోలీసు, విజిలెన్స్ అధికారులను, ఫిర్యాదిదారుడ్ని, కేసుకు సంబంధం ఉన్న వ్యక్తులను గత నవంబర్ 6వతేదీ నుండి సుదీర్ఘంగా విచారణ చేపట్టి వివరాలను 156 పేజీల నివేదికలను హైకోర్టుకు అందజేశారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తుకు ఆయన ఆస్తులపై కూడా ఏసిబి అధికారులు విచారణ చేసి ఐటి, ఇడికి సమాచారం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశాలు. అదే సమయంలో నిందితుడుగా వున్న వ్యక్తి పరకామణిలో చోరీ కేసుపై స్వతహాగా ఓ వీడియోను కూడా విడుదల చేయడం, మహాపాపం ,క్షమించరాని పెద్దతప్పు చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. మరీ ఆ తరువాత వరుసగా సిఐడి, ఏసిబి, ఐటి, ఇడి దర్యాప్తు ఏం తేల్చారనేది మాత్రం వీడని రహస్యం. ఏడుకొండల వేంకటేశ్వరునికి రోజువారీగా 90వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో ముడుపులుగా హుండీకి పలు విధాలుగా కానుకలు సమర్పించుకుంటున్నారు. ఈ కానుకలను తిరుమలలోనే అధునాతన పరకామణి భవనంలో లెక్కిస్తారు. అక్కడ కరెన్సీ, నాణేలు, విదేశీ కరెన్సీ వేర్వేరుగా ఖజానాకు తరలిస్తారు. ఆ సమయంలో మూడేళ్ళక్రిందట పరకామణిలో దొంగతనం ఉదంతం ఇంకా స్తబ్ధత వీడటంలేదు. నిందితుడికి ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి, విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులపై సిఐడి ,ఎసిబివిచారణ ఏమైందనేది వీడని అనుమానాలు.

## ప్రపంచం చూపు భారత్ వైపు

>> చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం ప్రపంచ నలుమూలల వచ్చిన నాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లు, టెక్ నిపుణులను స్వాగతిస్తున్నా. ఇది మా దేశానికి గర్వకారణం. అలాగే భారత యువత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ అభివృద్ధికి భారత్ సహకారాన్ని అందిస్తోందనడాన్ని ఈ సమ్మిట్ మరింత బలపరుస్తుంది" అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.

## ఆ ఐదు ఊళ్లివ్వండి

>> అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు తదితర అంశాలు స్థానిక గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. ఈ మేరకు అమరావతి వెళ్లిన మంత్రి తుమ్మల సోమవారం అక్కడ ఏపీ సీఎంను కలిశారు. ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని విన్నవించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో సుమారు 13,640 ఎకరాలు (85.25శాతం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75శాతం ) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సాగు, జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఉన్నందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. కరకట్టలోని కొంత భాగం విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని ఏపీ సీఎంను కోరారు. ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పూర్తైందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై ఎపిప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

>> పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంకు సాధించాడు. 100 పర్సంటైల్ సాధించిన 12 మంది విద్యార్థుల వివరాలు శ్రీయాన్ మిశ్రా(ఢిల్లీ), జి నరేంద్ర బాబు(ఏపి), శుభమ్ కుమార్(బీహార్), కబీర్ చిల్లార్(రాజస్థాన్), చిరంజిబ్ కర్(రాజస్థాన్), భవేష్ పాత్ర(ఒడిషా), అనయ్ జైన్(హర్యానా), అర్నవ్ గౌతమ్(రాజస్థాన్), పసల మోహిత్(ఏపి), మాధవ్ విరాదియా(మహారాష్ట్ర), పురోహిత్ నిమయ్(గుజరాత్), వివాన్ శరద్ మహేశ్వరి(తెలంగాణ) ఉన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ లీగ్

>> సింధులు శాఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహించే శాఫ్ లీగ్ ట్రోఫీ, మస్కట్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడాపాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ లీగ్‌తో నూతన క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలోని అట్టడుగు స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యమన్నారు. ఈ లీగ్ ఫిబ్రవరి రెండో వారం నుండి డిసెంబర్ వరకు ఏడాది పొడవునా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు, ముఖ్యంగా పాఠశాల స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. దీని కోసం పాఠశాల విద్యాశాఖ, శాప్‌తో కలిసి పని చేస్తాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, ఎంపికైన వారు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21న తిరుపతిలో రాష్ట్రస్థాయి చెస్ లీగ్ ప్రారంభం కానుందన్నారు. దీని కోసం ఇప్పటికే సుమారు 20, 000 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పిస్తామని వీసీ మరియు ఎండీ బి. భరణి తెలియజేశారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ... రాష్ట్రంలో వివిధ క్రీడల్లో నైపుణ్యం కలిగిన ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని, వారిలోదాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి శాప్ ఈ లీగ్‌ను ఒక వేదికగా ఏర్పాటు చేసిందన్నారు. ఈ లీగ్ ద్వారా గుర్తించబడిన క్రీడాకారులకు భవిష్యత్తులో అవసరమైన మెరుగైన శిక్షణ, ఆర్థిక సహాయం అందించి, వారు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడం శాప్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకుశాప్ అధికారులకు, సభ్యులందరికీధన్యవాదాలు తెలియజేస్తూ, క్రీడాకారులందరికీ సింధు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడానికి ఈ లీగ్‌ను ప్లాట్‌ఫారమ్‌గా ఎంచుకుందన్నారు. ఈ లీగ్ ద్వారా విభిన్న క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని వెలికితీసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో అవసరమైన శిక్షణతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా శాప్ ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో క్రీడలకు ఎల్లప్పుడూ మంచి ప్రోత్సాహం లభిస్తుందని, శాప్ తీసుకున్న ఈ చొరవ వల్ల భవిష్యత్తులో మన రాష్ట్రం నుండి ఎంతోమంది అంతర్జాతీయ విజేతలుగా తయారవుతారని ఆశాభావం కోనేరు హంపి వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

17-02-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
అమావాస్య సా. 5.27
ధనిష్ఠ రా. 9.12
వర్జ్యం : తె. 4.24-6.00
దు.ఉ. 8.53-9.40, 2) రా. 10.50-11.37
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** మీ వ్యక్తిగత విషయములను బయటకు వెల్లడి చేసే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండుట మంచిది. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** ఆలోచనలతో మీ మనస్సును ఆందోళనకు గురి చేయకండి. పొదుపుకు సంబంధించి పురోగతి సాధిస్తారు.

**మిథునం:** పెద్దలతో సంభాషించునప్పుడు, సంయమనమును పాటించండి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:** ఆర్థిక సంబంధిత విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరించ వలసి వస్తుంది. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** మీ కార్యచరణకు సంబంధించిన ప్రణాళికలు వలువురితో ముడిపడి ఉండడం వలన పురోభివృద్ధి ఉండదు.

**కన్య :** మీకు అనుకూలంగా వ్రాయబడిన దస్తావేజులలో ముఖ్యమైన పత్రాలలో కొన్ని లోపాలను గమనిస్తారు.

**తుల :** ఇష్టపడి కొనుగోలుచేసినా వాటిని తిరిగి మార్పుచేయాలని యోచిస్తారు. మిత్రుల సలహాలు, పోరు విసుగు కలిగిస్తాయి

**వృశ్చికం:** ధనమే అన్నిటికి మూలమని రూఢీ చేసుకుంటారు. తప్పనిసరి పరిస్థితులలో అప్పు చేయవలసి రావచ్చు.

**ధనుస్సు:** ఎంత పనిచేసినా సవతిప్రేమ చూపే ఉన్నతాధికారుల వైఖరి కొంత నిరాశకు గురిచేస్తుంది. ప్రయాణాలు.

**మకరం:** మనపని మనం చేసుకుపోతే ఏనాటికి ఫలితాలు అనుకూలంగానే ఉంటాయని భావిస్తారు. ప్రముఖుల కలయిక.

**కుంభం:** వృత్తి, ఉద్యోగములలో మీరు ఆశించిన మార్పులు, బదిలీలు జరుగు తాయి. మానసిక ధైర్యం అన్నిటి కన్నా గొప్పదని గుర్తించండి.

**మీనం:** అనాలోచితంగా మీరు పెట్టిన పెట్టుబడులకు కొద్దిపాటి నష్టము కలుగవచ్చును. క్రమశిక్షణ మరింత మేలు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం అమరావతిలో బిల్‌గేట్స్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డి.సిఎం పవన్. చిత్రంలో సిఎం చంద్రబాబు

## బిల్ గేట్స్ ఫౌండేషన్ సేవలు అసాధారణం

### ఆయనకు స్వాగతం పలుకడం ఆనందంగా ఉంది: డి.సిఎం పవన్

**విజయవాడ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం "ఎక్స్" లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న టెక్నాలజీ ఆధారిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర, స్థిర అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## పాలన మరింత సరళం

>> వేయాలన్నారు. ప్రజల్లో డిజిటల్ లిటరసీ పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వంలోని 8.20 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణా సామర్థ్యాలను మరింత మెరుగు పరుచుకునేలా వివిధ కోర్సుల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ కోర్సులను అందించాలని సీఎం సూచించారు. వార్షిక నివేదికల్లోనూ సామర్థ్యాన్ని ప్రతిఫలించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఆర్టీజీఎస్ కేంద్రంలో ఇచ్చిన ప్రజెంటేషన్లు అద్భుతంగా ఉన్నాయని ఆయన అధికారులను అభినందించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏపీఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టులపై చూపిన ప్రజెంటేషన్లు బిల్ గేట్స్‌ను కూడా ఆకట్టుకున్నాయని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో గేట్స్ ఫౌండేషన్ ద్వారా చేపట్టే ప్రాజెక్టులను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల్లో అమలవుతున్న అత్యుత్తమ ప్రమాణాల్ని అన్నింటా అనుసరించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రజల నుంచి మంచి అభిప్రాయం వ్యక్తం అవుతుందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్నా క్యాంటీన్లలో వడ్డించే ఆహారాన్ని మరింత రుచికరంగా ఉండేలా చూడాలని సీఎం సూచనలు చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక బెస్ట్ హాస్టల్‌ను మోడల్‌గా తీసుకుని మిగిలిన వాటిలోనూ అవే ప్రమాణాలను పాటించేలా చూడాలన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో విజిబుల్ పోలీసింగ్ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. నేరాల రేటును తగ్గించే అంశంలో పోలీసు విభాగం తమ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న చర్యల్ని ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని హోంశాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎప్పటికప్పుడు చెత్తను క్లియర్ చేయటంతో పాటు కలుషిత నీటి సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే ముందస్తు కార్యాచరణ చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు డ్రోన్ వినియోగాన్ని పెంచి పౌరసేవలను మరింత సరళతరం చేయాలన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ కె.విజయానంద్ పురపాలక, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## హలో ఫ్రెండ్! హౌ ఆర్ యు?

### సిఎం చంద్రబాబును పలకరించిన బిల్‌గేట్స్

**విజయవాడ,, ఫిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..? ఇదీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి బిల్ గేట్స్ పలకరింపు. సోమవారం ఏపీలో పర్యటించేందుకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. చంద్రబాబును చూడగానే.. బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు.

హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ అంటూ సీఎం చంద్రబాబును బిల్ గేట్స్ అడిగారు. ఆ తర్వాత తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి పరిచయం చేశారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను మంత్రి నారా లోకేష్ రిసీవ్ చేసుకున్నారు. విమానాశ్రయం వద్ద బిల్ గేట్స్‌కు స్వాగతం పలికిన బృందంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఉన్నారు.

## నెల్లూరు, ఏలూరు మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

**విజయవాడ, ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ ఎన్నికకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించాల్సిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నెల్లూరు మేయర్ విషయంలో అన్యాయం జరుగుతోందంటూ మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఆందోళనలు చేపట్టారు. అయితే జయవర్ధన్ ఆరోపణలను టీడీపీ నేతలు ఖండించారు. వైసీపీ ప్రోత్సాహంతోనే తమపై విషప్రచారం సాగించారని టీడీపీ నేతలు ఆరోపించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. నెలాఖరున వర్షాలు

**విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం అల్పపీడనంగా మారనుంది. దీని ప్రభావంతో ఈనెల 25నుంచి 28 వరకు తెలంగాణ, ఏపీలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఏపీ రాష్ట్రంలో చలి తీవ్రత తగ్గి పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రత 30 డిగ్రీలు దాటగా, నెలాఖరుకు గరిష్ఠంగా 40 డిగ్రీలకు చేరే సూచనలున్నాయని అధికారులు హెచ్చరించారు.

## కేంద్ర మంత్రి 12 గంటల ప్రజా దర్బార్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాకుళం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వెల్లువలా తరలి వచ్చిన ప్రజలు తమ వినతులను కేంద్ర మంత్రికి నేరుగా అందించారు. ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటలు దాటిన వరకు గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగగా ఓపికగా వాటిని అందుకున్న రామ్మోహన్ నాయుడు పరిష్కార మార్గాలను సూచించారు. అవసరమైన వాటికి అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించి స్పష్టమైన ఆదేశాలను అందించారు. త్వరలో జరగబోయే ఉత్సవాలు, శుభకార్యాలయాలకు ఆహ్వానాలను అందుకున్నారు. దాదాపు పన్నెండు గంటల పాటు సాగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో సుమారు పదిహేను వందలమంది ప్రజలు తమ వినతులను కేంద్ర మంత్రి చెంతకు చేర్చారు. అమాత్యుల నుండి భరోసా లభించిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Project Office: Rayapudi(V), Thullur (M), Amaravati - 522237
E-Procurement Tender Notice (Second Call)
NIT No. 110/MAU61-PLG0CCMP/01/2026-PLG/2nd call Dt. 16.02.2026
Name of Work: APCRDA - "RFP for Engagement of Consultant for Integrated Master Plan including Infrastructure, Financial Plan and Detailed Land Pooling Area Plan in APCRDA Region". The bid can be downloaded on AP e-procurement portal from 17.02.2026 to 04.03.2026 up to 14.00 Hrs. Due date for submission of Bid is 04.03.2026 up to 15.00 Hrs. Technical bid opening 04.03.2026 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Amaravati

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 17 పేజీలు: 12 వెల: 6.50

ఏపిలో టెక్నాలజీ పాలన భేష్: బిల్‌గేట్స్ 9

కన్నుల పండువగా శ్రీశైల మల్లన్న రథోత్సవం

## ఎఐతో విప్లవాత్మక మార్పులు

140 కోట్ల మంది భారతీయుల వల్లే ఎఐలో ముందంజ

ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

# ప్రపంచం చూపు భారత్ వైపు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కృత్రిమ మేథస్సు (ఎఐ) ఇప్పటికే పలు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పాలన, పరిశ్రమలు వంటి రంగాల్లో మార్పులు వచ్చాయని వివరించారు. అయితే ఎఐ వినియోగంలో బాధ్యతాయుతంగా ఉండాలని అభిప్రాయ పడ్డారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని భారత మండపంలో ఐదురోజులపాటు నిర్వహిస్తున్న ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ప్రపంచ స్థాయిలో చర్చలకు ఈ సమ్మిట్ దోహదపడుతుందన్నారు. ఈ సమ్మిట్ ఫలితాలు ప్రగతిశీల, వినూత్నమైన అవకాశాల ఆధారిత భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. 140కోట్ల మంది భారతీయుల వల్లే దేశం ఎఐ మార్పులో ముందంజలో ఉందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఆధునిక పరిశోధనలు ఇవన్నీ ఎఐ పట్ల భారత్‌కు ఉన్న ఆశయం, బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయని ప్రధాని మోడీ తెలిపారు. సదస్సు ప్రారంభానికి ముందు ప్రధాని మోడీ, వేదిక వద్ద ఉన్న వివిధ స్టాళ్లను సందర్శించి, ఎక్స్‌పోలో పాల్గొన్న కంపెనీలతో పాటు స్టార్టప్‌లతో మాట్లాడారు. ఈ ఎక్స్‌పోలో 600కు పైగా స్టార్టప్‌లు, ఎఐ పర్యావరణ వ్యవస్థలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రదర్శించే 13 దేశ పెవిలియన్‌లు ఉన్నాయి. వీటిలో ఆస్ట్రేలియా,జపాన్, రష్యా,యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, సెర్బియా, ఎస్టోనియా, తజికిస్తాన్, ఆఫ్రికా నుండి పెవిలియన్‌లు ఉన్నాయి. అంతర్జాతీయ ప్రతినిధులతో సహా 2.5 లక్షలకు పైగా సందర్శకులు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరుకానున్నారు. అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై సోషల్ మీడియా 'ఎక్స్'లో ప్రపంచ దేశాలను ఆహ్వానిస్తూ ఎఐ సదస్సు ఉద్దేశాలు, లక్ష్యాలను గురించి రాసుకొచ్చారు. ప్రపంచం ఇప్పుడు ఇండియాకు వస్తోందన్నారు. "ఏఐపై >>2

## ముగ్గురు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్

జెఇఇ ఫలితాలు



100 పర్సంటైల్ సాధించిన శరద్, మోహిత్

### ఎపి నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ఒకరు

### దేశవ్యాప్తంగా 12 మందికి 100 పర్సంటైల్

### జెఇఇ మెయిన్ 2026 ఫలితాలు విడుదల చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:** దేశ వ్యాప్తంగా జనవరి 21 నుంచి 28 వరకు నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఈఈ) మెయిన్-2026 జనవరి ఫలితాల్లో ముగ్గురు తెలుగు విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. వారిలో ఒకరు తెలంగాణ విద్యార్థి కాగా.. ఇద్దరు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 12 మంది విద్యార్థులు జెఈఈ మెయిన్ ఫలితాల్లో 100 పర్సంటైల్ సాధించారు. జనవరి 21 నుంచి 28 వరకు నిర్వహించిన జెఈఈ మెయిన్ పేపర్-1 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) సోమవారం సాయంత్రం ప్రకటించింది. సోమవారం ఉదయం జెఈఈ మెయిన్ మొదటి సెషన్‌కి సంబంధించిన ఫైనల్ కీని విడుదల చేయగా.. సాయంత్రం ఫలితాలను రిలీజ్ చేశారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోర్ కార్డులను ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జనవరిలో జరిగిన జెఈఈ మెయిన్ మొదటి సెషన్‌కి 13, 55,293 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 13,04,653 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షకు 4,67,817 మంది బాలికలు, 8,87,476 476 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణకి చెందిన విద్యార్థి వివన్ శరద్ మహేశ్వరి 100 పర్సెంటైల్ సాధించగా.. ఏపీకి చెందిన జి.నరేంద్రబాబు, పసల మోహిత్ ఇద్దరు 100 పర్సంటైల్ సాధించారు. ఓబీసీ కేటగిరీలో ఏపీ విద్యార్థి జి నరేంద్ర బాబు ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించాడు. ఎస్సీ కేటగిరీలో ఏపీ విద్యార్థి దేవ శ్రీవేద్ 99.9992271 >>2

# 'గేట్స్'తో రాష్ట్రానికి కొత్త దిశ



సోమవారం అమరావతిలో బిల్‌గేట్స్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్. చిత్రంలో మంత్రి లోకేశ్

### ప్రభుత్వం, గేట్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సమావేశం

స్వర్ణాంధ్రవిజన్, పాలసీలపై బిల్‌గేట్స్‌కు ప్రెజెంటేషన్ ఇచ్చిన సిఎం

వివిధ ప్రాజెక్టులకు ఫౌండేషన్ సాయంపై చర్చలు

గేట్స్ అమరావతి పర్యటన చరిత్రాత్మకం: సిఎం చంద్రబాబు



బిల్‌గేట్స్‌కు స్వాగతం పలుకుతున్న సిఎం

2

### హాలో ఫ్రెండ్! హౌ ఆర్ యు?

సిఎంను పలకరించిన బిల్‌గేట్స్

**విజయవాడ.ఫిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని ఎప్పటికప్పుడు వినూత్న రీతుల్లో అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అమలు చేస్తామన్నారు.శాస్త్రీయంగా అనేక ఆవిష్కరణలను వెలుగు చూస్తున్నాయని,వాటిని సద్వినియోగం చేసుకునే మానవ వనరులు రాష్ట్రానికి అపారంగా ఉన్నాయన్నారు.ఈ క్రమంలో గెట్స్ ఫౌండేషన్‌తో కీలక ఒప్పందాలను చేసుకుని రాష్ట్రంలో పలు రంగాల్లో అభివృద్ధికి శ్రీకారం చూడు తున్నామన్నారు.ఈ క్రమంలో గెట్స్ పౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటన చారిత్రాత్మకం అన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ పర్యటన దోహదం చేస్తుంది అన్నారు. బిల్‌గేట్స్ అమరావతి పర్యటన సందర్భంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047,ప్రభుత్వ పాలసీలు,లక్ష్యాలు, కార్యక్రమాలపై బిల్‌గేట్స్‌కు >>2



సోమవారం తంబళ్లపల్లె కోర్టులో జోగి రమేష్ తదితరులు

## తంబళ్లపల్లె కోర్టుకు జోగి బ్రదర్స్

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ములకలచెరువు కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న ఏ 32 మాజీ మంత్రి జోగి రమేష్ ఆయన సోదరుడు ఏ 33 జోగి రాము, ఏ 29 అల్లాబక్షు, ఏ 19 ఆన్సర్రాసు, ఏ 16 కిరీకంటి రవి, ఏ 14 బాల రాజు, ఏ6 మని మారన్, ఏ 5 రాజేష్, మొత్తం ఎనిమిది మంది నిందితులు సోమవారం తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు లో విచారణ నిమిత్తం హాజరయ్యారు. అనంతరం కేసువాయిదా పడడంతో జోగి సోదరులు మల్లయ్య కొండకు బయలు దేరారు. జోగి సోదరులను కలవడానికి తంబళ్లపల్లెకు చెందిన వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున కోర్టు వద్దకు హాజరయ్యారు. జోగి సోదరులు కూడా హాజరవుతున్న సందర్భంగా మొలకలచెరువు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు నుండి బయటకు వచ్చిన జోగి సోదరులకువైకాపా నాయకులు పెద్ద ఎత్తున హర్షద్వానాలు ప్రకటించారు.

# ఆ ఐదు ఊళ్లివ్వండి

రాష్ట్ర విభజనలో ఎపికి వెళ్లిన భద్రాద్రి మండలం ఐదుగ్రామాలను తెలంగాణలో విలీనం చేయండి

సిఎం చంద్రబాబును కోరిన తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తిరుమలలో తెలంగాణకు ఐదెకరాలివ్వండి

పెదవాగు మరమ్మతుకు 85% నిధులు విడుదల చేయండి..



సోమవారం అమరావతిలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్‌లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఖమ్మం జిల్లాకు సంబంధిచిన సాగునీటి వసతులు, భక్తులు, ప్రజల సౌకర్యానికి సంబంధించిన పలు కీలక విజ్ఞప్తులు చేసారు. రాష్ట్ర పునర్విభనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అయిదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఏటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు భౌగోళికంగా తెలంగాణ ప్రాంతాల మధ్యలో ఉండటం వల్ల ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ గ్రామాలు గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంక్లేవ్‌లా మారిపోయాయని, జిల్లా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజలు దాదాపు 8గంటలు ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, పన్నులు, పరిపాలనా >>2

## విమానయానానికి ప్రపంచస్థాయి నైపుణ్యం: మంత్రి లోకేశ్

**విజయవాడ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:** విమానయాన రంగానికి ప్రపంచస్థాయి నైపుణ్యాల దిశగా కీలక ముందడుగు పడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు.లోకేష్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు.సోమవారం మధ్యాహ్నం తరువాత ఆయన ఢిల్లీ చేరుకున్నారు.ఆయనకు అక్కడి విమానాశ్రయంలో విజయవాడ ఏంపీ కేశినేని శివనాథ్ తనపర్యటనలో భాగంగా పలుకార్యక్రమాల్లో యువనేత పాల్గొం టున్నారు. చార్లీఫాక్స్ ట్రాట్‌ఏవియేషన్ సర్వీసెస్‌ను లోకేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ పైలెట్ కేడట్లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మీడియాతో మాట్లాడారు. అట్లాంటా పర్యటన సమయంలో ఆలోచనగా మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు నిజంగా రెక్కలు తొడుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి ప్రతిభతో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగాన్ని శక్తివంతం చేయడానికి ఇదో పెద్ద ముందడుగని వివరించారు. యువపైలట్ కేడట్లతో జరిగిన ముఖాముఖి కార్యక్రమం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.




## 'పరకామణి'లో లెక్క తప్పిందా?

దేవుని సొమ్ము చోరీపై దర్యాప్తు నత్తనడకేనా?

**తిరుపతి,పిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** 'ఎక్కడవేసిన గొంగడి అక్కడే' అనే చందంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కానుకలు లెక్కించే పరకామణిలో మూడేళ్ళక్రిందట జరిగిన చోరీ ఉదంతంలో దర్యాప్తు లెక్కతప్పిందా?అనే ప్రశ్నలు అటు భక్తుల్లోనూ ఇటు టిటిడి వర్గాల్లోనూ దుమారం రేపుతున్నాయి. ఈ కేసులో సమగ్ర విచారణకు హైకోర్టు ధర్మాసనం ఏసిబి, సిఐడి దర్యాప్తు విభాగాలతో బాటు ఐటి ,ఇడికి కూడా సమాచారం అందించాలని ఆదేశాలు. మరీ ఈ ఆదేశాలు వెలువడి రెండునెలలపైగానే కావస్తున్నా దేవుని సొమ్ము చోరీపై దర్యాప్తులో ఏం తేల్చారనేది సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఆయా విభాగాలు దర్యాప్తు చేపట్టినా వాటి వివరాలు మాత్రం బయటకు రానీయకపోవడంలో ఆంతర్యమేమిటనే అనుమానాలు టిటిడిలో చర్చసాగుతోంది. వందరూపాయలు దేవుని హుండీలో చోరీచేస్తేనే సిసికెమెరాల ద్వారా గమనించి పట్టుకుని అరెస్ట్‌చేసే దొంగను అంత పెద్ద మొత్తంలో కోట్లరూపాయలు విలువైన అమెరికన్ డాలర్లు చోరీ అయినా ఇప్పుడూ ఉదాసీనత ఎందుకనేది భక్తుల్లో విస్మయం కలిగిస్తోంది. హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు కూడా ఏమయ్యాయనేది అటు పిటిషనర్ అనుచరుల నుండి కూడా ఒకింత అసహనం వ్యక్తమవుతోంది. ఈ కేసులో అనేక మలుపులు తిరిగినా నిందితుడిగా గుర్తించిన వ్యక్తిని కాపాడిందెవరనేది తేల్చలేకపోతుండటం వెనుక బలమైన కారణాలేమిటనేది ఇప్పుడు టిటిడిలో గుప్పుమంటోంది. 2023లో జరిగిన పరకామణి చోరీ కేసులో అన్ని వైపుల నుండి సంబంధిత అధికారులను సిఐడి అధికారులు సమగ్రంగా విచారణ చేశారు. గత టిటిడి బోర్డులో కొందరు పెద్దల్ని,పోలీసు అధికారులను విచారణ చేసిన విషయం విదితమే. మరీ ఈ కేసులో ఏం తేల్చారనేది మాత్రం గుట్టువిప్పడంలేదు. మరీ నిజంగా ఎంతమొత్తంలో దేవుని సొమ్ముచోరీ జరిగిందనేది కూడా లెక్కలు తేల్చాల్సిన అవసరం ఉందనేది భక్తుల్లో వాదనలు. కేవలం 920 అమెరికన్ డాలర్లు 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, >>2

# పాలన మరింత సరళం

కొన్ని చట్టాలను కూడా సరళతరం చేసేలా నిర్ణయం

ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువచేయడమే లక్ష్యం

రియల్ టైమ్ గవర్నెన్స్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తప్రతినిధి:** పాలనలో వివిధ ప్రక్రియలను, నిబంధనల్ని మరింత సరళీకరించేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా కొన్ని చట్టాలను కూడా సరళతరం చేసేలా నిర్ణయం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు అత్యంత సులభంగా ప్రజలకు చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. దీనిపై అధ్యయనం కోసం ఓ కమిటీ వేయాలని ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం సమీక్షించారు. టెక్నాలజీ అనుసంధానంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి అనుగుణంగా ప్రతీ ప్రభుత్వ శాఖ సన్నద్ధం కావాలని.. సులభతరమైన పౌర సేవల్ని అందించాలని సీఎం సూచించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా చెల్లింపులు ఇతర ప్రభుత్వ సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కోకూడదని..ఆటోమేషన్ దిశగా అడుగులు >>2




శాప్‌లీగ్ ట్రోఫీ మస్కట్‌ను ఆవిష్కరించిన సింధూ, హంపి

## తిరుపతిలో 21న రాష్ట్రస్థాయి చెస్ లీగ్

క్రీడాప్రాధికార సంస్థ విసి, ఎండి బి. భరణి

జాతీయ స్థాయిలో రాణించేందుకు విద్యార్థులకు తర్ఫీదు

శాప్‌లీగ్ ట్రోఫీ, మస్కట్‌లను ఆవిష్కరించిన కోనేరు హంపి, పివి సింధు

**విజయవాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తయారు చేసి వారు జాతీయ, అంతర్జాతీయ క్రీడాంశాల్లో పోటీపడి విజేతలుగా నిలిచేలా శాఫ్ లీగ్ నిర్వహిస్తున్నామని క్రీడాపాధికార సంస్థ వీసీ, ఎండీ బి.భరణి అన్నారు. స్థానిక బెరంపార్క్‌లో సోమవారం క్రీడాపాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి, ప్రముఖ చెస్ క్రీడా కారిణి కోనేరు హంపి, ప్రముఖ బ్యాట్మింటన్ క్రీడాకారిణి పీవీ >>2

# గుంటూరు వార్త

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**గుంటూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి :** సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ సమస్యల పై వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక





దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగుల పట్ల కలెక్టర్ దాతృత్వం చాటారు. వారి సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ట్రై సైకిళ్లను పంపిణి చేశారు.

## అంబటి రాంబాబు బెయిల్ పై తీర్పు వాయిదా

### చట్టబద్ధమైన సౌకర్యాల కల్పనకు ఆదేశం

గుంటూరు లీగల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన సంక్రాంతి సంబరాల లాటరీ కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు బెయిల్, కస్టడీ పిటిషన్ లపై చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్, గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుముదుని బుధవారానికి వాయిదా వేశారు. సత్తెనపల్లి పోలీసులు కస్టడీ పిటిషన్, రాంబాబు తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ రెండు పిటిషన్లపై ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులు కోర్టులో తమ వాదనలు వినిపించారు. ప్రజల మనసుల్లో ఉన్న నాయకుడిని కక్షపూరితంగా వేధిస్తున్నారని అంబటి రాంబాబు తరఫున న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసును ఆర్థిక నేరంగా చూపించే ప్రయత్నం వాస్తవాలకు విరుద్ధమని, ఏ బ్యాంకు లేదా ప్రభుత్వ సంస్థను మోసం చేసిన అంశం లేదని, రెండు మూడు సంవత్సరాలలోపు శిక్ష ఉండే కేసుల్లో కస్టడీ తప్పనిసరి అనే చట్టబద్ధమైన నియమం లేదని వాదించారు. ప్రాసిక్యూషన్ సంబంధం లేని తీర్పులను ఉదహరిస్తూ కోర్టును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని, ప్రజల విశ్వాసంతో ఎదిగిన నాయకుడిని రాజకీయ విభేదాల నేపథ్యంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని కోర్టుకు వివరించారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి తన వాదనలో, ఈ కేసులో ప్రజా సేవకుడిగా ఉన్న అంబటి రాంబాబు, ప్రజా ధనం దుర్వినియోగం చేశారని, సంబంధిత ఆధారాలు ఉన్నాయని కోర్టుకు వివరించారు. దర్యాప్తు కోసం కస్టడీ అవసరమని, బెయిల్ మంజూరు చేయరాదని వాదించారు. కస్టడీ, బెయిల్ పిటిషన్ ల ఉత్తర్వులకై కేసును బుధవారానికి వాయిదా వేశారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించండి మాజీ మంత్రి స్థాయిలో ఉన్న అంబటి రాంబాబుకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో, ఆయన స్థాయికి తగిన చట్టబద్ధమైన సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని న్యాయమూర్తి కుముదుని ఆదేశించారు.

## ఫార్మశీ కళాశాలకు బహుమతులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** ఏఎన్‌యు ఫార్మశీ కళాశాల విద్యార్థులు చలపతి ఫార్మశీ కళాశాల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా సమ్మేళనం-2026లో ఓవరాల్‌గా చాంపియన్ రన్నర్‌గా నిలిచింది. కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్, షాట్‌పుట్ వంటి క్రీడల్లో రెండవ, మూడవ, నాల్గవ సంవత్సరాల బీ- ఫార్మశీ విద్యార్థులు పలు పతకాలు సాధించారు. విజేతలను సోమవారం వీసి ఆచార్య కె.గంగాధరరావు అభినందించారు. ఇలాంటి క్రీడల ద్వారా వర్సిటీకి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ ఆచార్య తేజోమూర్తిని అభినందించారు.



## కలెక్టర్ పీజీఆర్ఎస్‌కు 217 అర్జీలు

**గుంటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి :** సోమవారం గుంటూరు కలెక్టరేట్ లోని జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో (పీజీ ఆర్ఎస్) ప్రజలు 217 అర్జీలను అందించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కేఖాజావలి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, డ్వామాపీడీ శంకర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస్ లోని రెవెన్యూ క్లినిక్‌లో జిల్లాలోని 18 మండలాల తహసీల్దార్లు రెవెన్యూ అంశాల అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను సత్వరమే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ శాఖలకు సంబంధించి డార్మెంటరీలో ఉన్న బ్యాంక్ అకౌంట్లను సంబంధిత శాఖల డీడీఓలు ఈకేవైసీ చేసి వెంటనే యాక్టివ్లోకి తీసుకురావాలని సూచించారు. కార్యాలయాల్లోని అన్ని ఫైళ్లను ఈపిటిఎస్‌లో నమోదు ప్రక్రియను నూరు శాతం వెంటనే పూర్తి చేయాలి అన్నారు.



## స్థలం ఆక్రమించారని రాస్తారోకో

### భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** తమ స్థలాన్ని హార్వెస్ట్ ఆఫ్ ఇండియా సంస్థ ఆక్రమించిందని, తనకు న్యాయం చేయాలని కోరుతూ చేబ్రోలు మండలం, వడ్లమూడి, గరువుపాలెం అడ్డరోడ్డు వద్ద వాకా క్రాంతిశ్రీ కుటుంబ సభ్యులు తెనాలి-వయా నారాకోడూరు-గుంటూరు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. కోర్టు సర్వే చేయాలని ఆదేశించినప్పటికీ చేబ్రోలు మండల సర్వేయర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు కోర్టు ఉత్తర్వులను గౌరవించి తమ 20సెంట్ల భూమిని న్యాయబద్ధంగా తనకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై చేబ్రోలు తహశీల్దార్ కళ్ళెం శ్రీనివాసశర్మ స్పందిస్తూ 2013వ సంవత్సరంలో కోర్టు ఉత్తర్వుల ప్రకారం అప్పటి సర్వేయర్ సర్వే చేసి రిపోర్టును ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మళ్ళీ సర్వే చేయాలని దరఖాస్తు చేసుకున్నారన్నారు. సర్వే చేసేందుకు హార్వెస్ట్ ఇండియా సంస్థకు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే సదరు సంస్థ వారు సర్వేకు రాలేదన్నారు. మళ్ళీ మరో నోటీసి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే హార్వెస్ట్ ఇండియా సంస్థ సదరు భూమికి సంబంధించిన దస్తావేజు తమ సంస్థకే ఉందని, ఆ భూమిని కొలవడానికి వీలులేదని చెప్పారన్నారు. రాస్తారోకో చేసిన వారు తమకు కూడా దస్తావేజు ఉందని తాము కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వ్రాతపూర్వకంగా ఇచ్చినట్లు తెలిపారు. ఇది వివాదంలో ఉన్న భూమి అయినందున సర్వే చేసే అధికారం తమకు లేదని తహశీల్దార్ చెప్పారు. దీంతో రాస్తారోకో విరమించారు.






## శాప్ లీగ్ పోస్టరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన శాప్ లీగ్ పోస్టర్ ను గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. రాష్ట్రంలోని అట్టడుగు స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖిశాప్ లీగ్ఖి తో నూతన క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభిస్తోందని కలెక్టర్ అన్నారు. ఈ లీగ్ ఫిబ్రవరి రెండో వారం నుండి డిసెంబర్ వరకు ఏడాది పొడవునా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు, ముఖ్యంగా పాఠశాల స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. దీని కోసం పాఠశాల విద్యాశాఖతో కలిసి పని చేస్తాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తారని, ఎంపికైన వారు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21 న తిరుపతిలో రాష్ట్ర స్థాయి చెస్ లీగ్ ప్రారంభం కానుందన్నారు. కేవలం ప్రతిభను గుర్తించడమే కాకుండా, ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




### వంట గ్యాస్ వాడకంలో భద్రతా జాగ్రత్తలు పాటిస్తేనే

# వినియోగదారులకు రక్షణ

రేపల్లె-ప్రభాతవార్త

> -ఆదమరిస్తే అడుగడుగునా ప్రమాదాలే
> -గ్యాస్ సిలిండరు డెలివరీలో చేతివాటం !?

సహజ వాయువు వినియోగంలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అజాగ్రత్తతో ఉంటే అడుగడుగునా ప్రమాదాలు తప్పవనే వాస్తవాన్ని వినియోగదారులు విస్మరించకూడదు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 55 లక్షల ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. అదే విధంగా 120 సిఎన్‌జి స్టేషన్ల కింద 3 లక్షలకు పైగా సిఎన్‌జి కనెక్షన్లు ఉన్నాయి. సులభంగా వంట గ్యాస్ ఆధారంగా ఆహారాన్ని వినియోగదారులు తయారు చేసుకుంటున్నారు. ఇళ్ళలో వంట చేయడానికి స్టవ్‌లకు, ఓవెన్‌లకు ఇంధనంగా సహజ వాయువు ఉపయోగపడుతోంది. ఒకప్పుడు బొగ్గు, కట్టెలపై వంటను తయారు చేసుకునేవారు. కాలుష్యం సమస్య తీవ్రమై మహిళలు అనారోగ్యానికి గురవుతుండేవారు. భారతదేశంలో ఎల్‌పిజి సిలిండర్లు 1955 సంవత్సరంలో రంగప్రవేశం చేసాయి. ఆధునిక ఎల్‌పిజి సిలిండర్లు 20వ శతాబ్దపు మధ్యకాలం నుంచి అందుబాటులోకి రావడంతో ఇంటింటి వంటగదిలోకి చేరాయి. అనేక గ్యాస్ ఏజెన్సీల ద్వారా వినియోగదారులు గ్యాస్ పొందుతున్నారు. బొగ్గు, కట్టెపుల్లల నుండి వెలువడే కాలుష్య సమస్యకు పరిష్కర మార్గం లభించింది. వాటర్ హీటర్లు, విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక అవసరాల కోసం సహజ వాయువును వినియోగించే పరిస్థితి కొనసాగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కోసం సహజవాయువును ఇంధనంగా వినియోగిస్తున్నారు. విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేయడానికి విద్యుత్ గ్రిడ్లలో చోటుచేసుకునే అంతరాయాలను అరికట్టేందుకు సహజ వాయువును వినియోగించడం గమనార్హం. ఇతర ఇంధనాలలో కెల్లా సహజ వాయువును పైప్ లైన్ల ద్వారా, ద్రవీకరించి ట్యాంకర్ల ద్వారా, సిలిండర్ల ద్వారా సులభమైన రీతిలో రవాణా చేయడం సురక్షితంగా మారింది. గ్యాస్ వినియోగం కారణంగా ఇంటి పరిసరాలకు పొగ వ్యాపించదు.



**సిలిండర్ల వినియోగంలో కఠిన నిబంధనలు..**

గ్యాస్ సిలిండర్ల భద్రత, నాణ్యత వ్యవహారంలో కఠినమైన నిబంధనలు అమలు చేస్తున్నట్లు చమురు కంపెనీలు, ప్రభుత్వం స్పష్టం చేస్తున్నాయి. సిలిండరు నాణ్యతను పరిశీలించుకోవాల్సిన బాధ్యత వినియోగదారులపై ఉంది. గ్యాస్ సిలిండరు డెలివరీ తీసుకునేటప్పుడు విధిగా తనిఖీ చేసుకోవాలి. సిలిండర్ సీల్ సవ్యంగా ఉందా లేదా అని నిర్ధారించుకోవాలి. సీల్ చిరిగిపోతే ఆ సిలిండరును ఎట్టి పరిస్థితులలో వినియోగదారులు తీసు కోకూడదు. సిలిండర్‌పై ఉండే ఎక్స్‌పైరీ తేదీని తనిఖీ చేసుకోవాలి. సిలిండరుకు ఉండే 3 ఇనుప పట్టీలపై లేదా గ్యాస్ సిలిండరు భాగంలో ఇంగ్లీషు అక్షరాలు(ఎబిసిడి), సంఖ్యలు గమనించాలి. 'ఎ' అంటే జనవరి, ఫిబ్రవరి, మార్చి, 'బి' అంటే ఏప్రిల్, మే, జూన్, 'సి' అంటే జూలై, ఆగస్టు, సెప్టెంబరు, 'డి' అంటే అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలుగా గమనించాలి. ఎ26 అని ఉంటే మార్చి నెల తర్వాత, బి26 అంటే జూన్ తర్వాత, సి26 అంటే సెప్టెంబరు నెల తర్వాత, డి26 అంటే డిసెంబరు నెల తర్వాత ఆ గ్యాస్ సిలిండరును వాడకూడదు. చాలా చోట్ల పాత సిలెండర్లు పంపిణీ చేస్తున్నారు. ఇటువంటి సిలిండర్లను పొందే వినియోగదారులు కాలం చెల్లిన సిలెండరు ఎక్స్‌ప్రైరీ తేదీని గమనించాల్సి ఉంటుంది. గ్యాస్ బరువులో తేడాలు కన్పిస్తున్నాయనే సందేహాలను నివృత్తి చేసుకునేందుకు గ్యాస్ సిలిండరు డెలివరీ సమయంలోనే సిలిండరు బరువును తనిఖీ చేసుకోవాల్సిన బాధ్యత వినియోగదారులపై ఉంది. వంటగదిలో జాగ్రత్తలలో భాగంగా సిలిండరును ఎల్లవేళలా నిలువుగానే ఉంచాలి. సిలెండరును వాల్చి ఉంచడం, పడుకోబెట్టడం వంటివి చేయకూడదు. గ్యాస్ సిలిండరు ఉంచే వంట గదిలో గాలి, వెలుతురు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. గ్యాస్ స్టౌ కంటే సిలిండరు తక్కువ ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలి. గ్యాస్ సిలిండరుకు సమీపంలో ఎట్టి పరిస్థితుల్లోనూ కిరోసిన్, పెట్రోలు వంటి మండే వస్తువులను ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఐఎస్ఐ గుర్తింపు పొందిన గ్యాస్ స్టవ్, రబ్బరు ట్యూబ్, రెగ్యులేటర్‌లను మాత్రమే వాడాలి. ప్రతి 2 సంవత్సరాలకోసారి రబ్బర్ ట్యూబ్‌ను మార్చుకోవాలి. అయితే గ్యాస్ కంపెనీలు విక్రయించే సురక్ష హోస్ పైపును 5 సంవత్సరాల వరకు వినియోగించవచ్చు.

**గ్యాస్ లీకులను గుర్తించటం ఎలా ?**

గ్యాస్ సిలిండరు బుక్ చేసిన తర్వాత వినియోగదారుని రిజిస్టర్ మొబైల్ నెంబరుకు వచ్చే ఒటిపిని డెలివరీ బాయ్‌కి చెబితేనే సిలిండర్ పొందే అవకాశం ఉంటుంది. గ్యాస్ లీక్ అయితే గ్యాస్ వాసన వస్తుంది. వెంటనే రెగ్యులేటర్ ఆఫ్‌చేసి కిటికీలు, తలుపులు తెరవాలి. ఆ సమయంలో కరెంట్ స్విచ్‌లు, లైట్లు వేయడం వంటివి చేయ కూడదు. సహజ వాయువు వాసనను గ్లౌసెస్టం షైర్‌కు చెందిన ఇంజనీరు పీటర్ హాన్సెన్ కను గొన్నారు. గ్యాస్‌కు జోడించ దానికి ఒక వాసనను కనిపెట్టారు. సాధారణంగా అయితే గ్యాస్ వాసనలేనటు వంటిది. పీటర్ హాన్సెన్ సువాసనను కనిపెట్టి గ్యాస్‌కు జోడించినందున గ్యాస్ లీక్ ఏర్పడినప్పుడు వినియోగదారులు ఆ వాసనను పసిగట్టి అప్రమత్తమవుతున్నారు. శుద్ధి కర్మాగారాలలో గ్యాస్‌కు పీటర్ హాన్సెన్ కనుగొన్న సువాసనను మిల్ఫోర్డ్ హెవెన్ జోడించారు. ఏదేమైనప్పటికీ గ్యాస్ వినియోగ దారులకు ప్రయోజనకరంగా మారింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సాంకేతిక నిపుణునితో గ్యాస్ కనెక్షన్‌ను తనిఖీ చేయించుకోవాలి.

**గ్యాస్ నిబంధనల ఉల్లంఘన..**

గ్యాస్ సిలిండర్ వినియోగంలో కొందరు దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వ్యాపారాలకు సంబంధించి 19 కిలోల నీలి రంగు సిలిండర్లను మాత్రమే వినియోగించాలి. చట్టరీత్యా నేరమని తెలిసికూడా కొందరు రోడ్ సైడ్ ఫుడ్ కోర్టులు, టీ దుకాణాలలో గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన 14.2 కిలోల గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నా సంబంధిత అధికారులు తనిఖీలను నిర్వహించడంలేదనే విమర్శలు ప్రజల నుండే వస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో రశీదుపై ఉన్నదానికి కంటే డెలివరీ బాయ్స్ అదనంగా వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు సివిల్ సప్లైస్ శాఖకు అందుతున్నాయి. రశీదుపై ఎంత బిల్లు ఉందో అంతే చెల్లించాల్సి ఉంటుందని గ్యాస్ ఏజన్సీల నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘనకు దారితీస్తున్నాయి.

### గాంధీ పార్కులో అన్ని వసతుల కల్పనతో

# అభివృద్ధికి చర్యలు

> -సచివాలయాల వార్డుల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి..
> - ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ..

**నగర కమిషనర్ కే మయూర్ అశోక్**

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్క్ ని అన్ని రకాల వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ స్పష్టం చేశారు. గాంధీ పార్కుకి సంబంధించి ప్రస్తుతం



టికెట్ల ద్వారా వస్తున్న ఆదాయం, ఇతర వివరాలు అన్ని సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా కార్పొరేషన్ ట్రావెలర్స్ బంగ్లా పరిశీలించి వీటి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సాధించాలని ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, ప్రజారోగ్య విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తొలిత గాంధీ పార్కుల పర్యటించిన కమిషనర్ పార్కు విస్తీర్ణం మొత్తం ఎంత, వాకింగ్ ట్రాక్, డైనోసార్ స్ట్రక్చర్, స్కేటింగ్ ఏరియా, సాఫ్ట్ గేమ్ జోన్, వాటర్ గేమ్ జోన్, ఓపెన్ జిమ్, చెస్ బోర్డులను పరిశీలించి ప్రస్తుతం వాటి వివరాల పరిస్థితిపై అధికారులను ప్రశ్నించారు. పార్కు నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం పార్కులో ఉన్న అన్ని వాటిని వినియోగంలోకి తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పార్కులు గ్రీనరీ మరింత అభివృద్ధి చేసేందుకు ఉద్యానవన శాఖ దిష్టి సాధించాలని సూచించారు. నగరంలో ప్రస్తుతం ఉన్న ఎండల తీవ్రతకు డివైడర్ల లో గ్రీనరీ, మొక్కలు ఎండిపోతున్నాయని, అదరంగ ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. ట్రావెలర్స్ బంగ్లాలో రూములను శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. కమిషనర్ తో పాటు ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఈ ఈ సుందర్ రామిరెడ్డి, డి ఈ లు హనీఫ్, శ్రీనివాస్, వెంకటరమణ, ఆర్ వో రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ సాంబయ్య, అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శి పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి..**

గుంటూరు నగరంలో వార్డు సచివాలయాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కార్పొరేషన్ సమావేశ మందిరంలో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఈల వారీగా ఆయా డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు శరవేగంగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సంబంధిత అధికారులను బాధ్యులుగా చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం




అధికారులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు...**

నగరంలో ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కార్పొరేషన్ లో కమిషనర్ కే మయూరి అశోక్ కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధిపతులు, అధికారులతో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నిర్దేశిత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 46 మంది వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేస్తూ అర్జీలు సమర్పించారని కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సాంబశివరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఎస్ ఈ వెంకటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ భాష తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎమ్ఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి

**మంగళగిరి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను తెలిపారు. వారి నుండి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలపై స్పందిస్తూ ఆయా జిల్లాల అధికార ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ వెల్ఫేర్, కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బేతపూడి విజయ శేఖర్, పార్టీ నాయకులు, లీగల్ సెల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# తిరుగు ప్రభల సందడి

నరసరావుపేట,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ::మహా శివరాత్రి పర్వదినాన కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి సన్నిధిలో జాగరణ చేసి మొక్కులు తీర్చుకున్న ప్రభలు సోమవారం తరగని ఉత్సాహంతో తిరుగు ప్రయాణం అయ్యాయి. దీంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. సాంప్రదాయంగా శివరాత్రి







రెండో రోజున పట్టణంలో తీరనాళ్ళ జరుగుతుంది. కొండ నుండి తిరుగు ప్రభల రాకతో తిరుణాల సందడి మరింత ఉత్సాహంగా మారింది.నరసరావుపేట పరిసర ప్రాంతాల నుండి ఆదివారం ఉదయం రాత్రి వరకు మేళ తాళాలతో కొండకు బయలుదేరి వెళ్లిన మొక్కుబడి ప్రభలు ఆదివారం రాత్రి కోటయ్య సన్నిధిలో ఉండి సోమవారం ఉదయం బయలుదేరి వచ్చాయి.ప్రభల నిర్వాహకులకు, భక్తులకు మార్గం మధ్యలో పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ చేశారు. అలాగే పట్టణంలో శివుని బొమ్మ సెంటర్, పల్నాడు బస్టాండ్ ప్రాంతాల్లో సైతం అల్పాహారాలు అందజేశారు. మరో వైపు దూర ప్రాంతాలకు వెళ్లే యాత్రికులతో ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడింది. తిరునాళ్ల సందర్భంగా కోటప్పకొండ వద్ద వ్యాపారాలు సాగించిన బొమ్మల దుకాణ దారులు పట్టణం లోని ప్రధాన రోడ్లపై అమ్మకాలు జరిపారు. దీంతో పల్నాడు బస్టాండ్ ప్రాంతం నుంచి మల్లమ్మ సెంటర్ లో తిరునాళ్ల వాతావరణం నెలకొంది.

## డాక్టర్ ఎంవి రెడ్డి ఐ హాస్పిటల్ సేవా కార్యక్రమాలు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :: నర్సరావుపేట పట్టణానికి చెందిన డాక్టర్ ఎం వి రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. శివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ వద్ద జరిగిన జాతరలో ప్రత్యేక శిబిరాన్ని హాస్పటల్ సిబ్బంది ఏర్పాటు చేశారు. సేవా శిబిరాన్ని ఆసుపత్రి ఎం.డి డాక్టర్ ముద్దం వివేకానంద రెడ్డి, డాక్టర్ ఎల్ సృజన ప్రారంభించి మాట్లాడారు. పర్యాటకులు భక్తులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.మహిమాన్విత క్షేత్రమైన కోటప్పకొండ పై వేంచేసి ఉన్న త్రికోటేశ్వర స్వామి దర్శనానికి లక్షలాదిమంది భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. సమీప గ్రామాలతో పాటు ఇతర జిల్లాల నుండి రాష్ట్రవ్యాప్తంగా భక్తులు ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు. పదుల సంఖ్యలో విద్యుత్ ప్రభలతో పాటు వందల సంఖ్యలో సాధారణ ప్రభలను నిర్మించటం ఇక్కడ సాంప్రదాయంగా వస్తుందన్నారు. త్రికోటేశ్వర స్వామి దర్శనం తో పాటు భక్తులు ప్రభలపై జరిగే వేడుకలను చూసేందుకు తరలిరావడం, కుటుంబ సమేతంగా వేడుకలలో పాల్గొని రాత్రిపూట జాగారం చేయటం జరుగుతుందన్నారు. స్వామి సేవలో తరించే భక్తులకు తమ వైద్యశాల డాక్టర్ ఎం.వి రెడ్డి కంటి ఆసుపత్రి సిబ్బంది ఆకలి దప్పికల ను తమ వంతుగా తీర్చేందుకు పులిహోర,వాటర్ ప్యాకెట్లు పంపిణీ నిర్వహించామన్నారు. వేల సంఖ్యలో భక్తుల సేవలో తమ ఆసుపత్రి సిబ్బందితో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. తమ సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భక్తులందరూ క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లాలని ఈ సందర్భంగా హాస్పిటల్ ఎం.డి డాక్టర్ ముద్దం వివేకానంద రెడ్డి, డాక్టర్ ఎల్. సృజన ఆకాంక్షి ంచారు.



## 24 గంటల రిలే స్విమ్మింగ్ పోటీలు

నకరికల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :: పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్, నిత్య స్విమ్ స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం 24 గంటల రిలే స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. వివరాలను అసోసియేషన్ కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ ఏ వి రామలింగారెడ్డి పోటీలను ప్రారంభించినట్లు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎస్ఎన్ కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ హాజరయ్యారు. పల్నాడు జిల్లా వేదికగా ఇటువంటి పోటీలు నిర్వహించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.కోచ్ జి సురేష్ పోటీలను పర్యవేక్షి ంచారు. ఈనెల 15, 16 రెండు రోజులపాటు ఈతగాళ్లు 24 గంటల్లో 558 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పోటీలలో మొత్తం జిల్లా వ్యాప్తంగా 58 మంది ఈతగాళ్లు పాల్గొనటం విశేషమని తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ 24 గంటల రిలే స్విమ్మింగ్ పోటీలు చారిత్రాత్మక రికార్డు నెలకొల్పినట్లు పేర్కొన్నారు. పోటీలను విజయవంతం చేసిన కమిటీ సభ్యులను, ఈతగాళ్లను కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఏ ఏ వి రామలింగారెడ్డి అభినందించారు పోటీల ముగింపు కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు బి ఫణి రాజ్ కుమార్ , కోచ్ లు,ఈతగాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ళ.....

బొల్లాపల్లి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మహాశివరాత్రి పురస్కరించుకొని బొల్లాపల్లి మండలం శ్రీ మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ళ ఘనంగా జరిగింది. వేలాదిమంది భక్తులు పోటెత్తారు. ఒక్కరోజే తిరణాళ్ల మొత్తం ఆదాయం రూ. 7,99,271 రాగా హుండీ ద్వారా రూ.2,38,628 రాగా గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఒక లక్ష ఒక వేల రెండు వందల ఇరవై రూపాయలు ఎక్కువ రావడం జరిగిందని ఈవో సిహెచ్ శివనాగిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసరు కొల్లి హనుమంతరావు,జూనియర్ అసిస్టెంట్,దద్దాల కోటేశ్వరరావు,ఆలయ చైర్మన్ నాగిరెడ్డి పాల్గొన్నారు.



## నీలకంఠేశ్వరస్వామి ఆదాయం రూ.2,47,615

గురజాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని గోగులపాడు వేంచేసియున్న శ్రీనీలకంఠేశ్వరస్వామిని భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. హుండీ ద్వారా రూ.1,10,786, డొనేషన్ ద్వారా రూ.41,319, అభిషేకం టికెట్ల ద్వారా రూ.21,300, దర్శనం టిక్కెట్ల ద్వారా 68,610, లింగోద్భవ టిక్కెట్ల ద్వారా 5,600, మొత్తం రూ.2,47,615 ఆదాయం సమకూరింది. గతేడాది కంటే ఈ యేడాది రూ.34,500 ఆదాయం సమకూరింది. దేవాదాయ శాఖ అధికారి సైదయ్య, కార్యనిర్వహణాధికారి పూర్ణచంద్రరావు, గ్రామ పెద్దలు నీలకంఠారెడ్డి, కృష్ణారెడ్డిలు లెక్కింపును పర్యవేక్షించారు.

## ఎన్ఎస్‌పి గ్రౌండ్ నందు ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం..

వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని ఎన్ఎస్‌పి గ్రౌండ్ నందు ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం,జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారి సీనియర్ సభ్యులు భారతి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి భక్తుడికి కాశీ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించే అవకాశం ఉండకపోవచ్చు అలాంటి వారికి ఈ నమూనాల ద్వారా ఆ అనుభూతి కలిగించే ఉద్దేశంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు వీణ రాధిక,ఉమా అరుణ,శాంతి, భక్తులు పాల్గొన్నారు.



## పాఠశాలకు క్రీడా సామాగ్రి బహుకరణ

నూజెండ్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మండలంలోని సీతారామపురం గ్రామంలోని ఎస్.వి.ఎస్.సి హై స్కూలుకు బిరుదు వీరయ్య (పి.ఇ.టి) జ్ఞాపకార్థంగా వారి కుమారుడు,కోడలు బిరుదు ధ్యాన్ చంద్ శిరీషా రూ.12 వేలు విలువ చేసే క్రీడా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎస్.వి.ఎస్.సి పాఠశాలకు చెందిన పి.ఇ.టి గార్లపాటి విజయ్,హెచ్ఎం శిష్టా కామేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు. క్రీడా సామాగ్రి బహుకరించిన చందు శిరీషాలను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



# పల్నాడు జిల్లా వార్త



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అర్జీలు స్వీకరించిన కలెక్టర్

నరసరావుపేట,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ::జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి 28 అర్జీలను కలెక్టర్ కృత్తిక శుక్లా స్వీకరించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృత్తిక మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు తమ పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ క్లినిక్ నుండి 14 అర్జీలు, గురజాల నుంచి 5, సత్తెనపల్లి నుంచి 8, నరసరావుపేట నుంచి 1 వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృత్తిక శుక్లా దివ్యాంగులకుట్రై సైకిల్ పంపిణి చేశారు.



## కోటప్పకొండ హుండీ ఆదాయం రూ.1,95,81,848

నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ::రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండలో స్వయంభువుగా వెలసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానంలో సోమవారం హుండీలు లెక్కించారు. ముఖ్య ఉత్సవ అధికారి, ఉప కమీషనర్, కె.బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మల్రాజు వెంకట రామకృష్ణ కొండలరావు, నరసరావుపేట పరిశీలకులు,



కె.మంజూష, మీనా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి డి. చంద్రశేఖరరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీల ద్వారా రూ.75,52,700/ , పూజ టికెట్ల అమ్మకం ద్వారా రూ.77,78,318/, ప్రసాదముల అమ్మకం ద్వారా మొత్తం రూ.41,30,725/ మొత్తం రూ.1,95,81,848/ లు వచ్చినట్లు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి డి.చంద్రశేఖరరావు తెలిపారు. బంగారం 3 గ్రాముల 55 మిల్లీ గ్రాములు, వెండి 278 గ్రాములు 300 మిల్లీ గ్రాములు, విదేశీ కరెన్సీ 13 అమెరికన్ డాలర్లు వచ్చాయన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (యల్లమంద) బ్యాంకు మేనేజరు మరియు సిబ్బంది, డిప్యుటేషన్ సిబ్బంది, నరసరావుపేట సేవక బృందాలు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రాధాన్యత: యాగంటి

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: 2026-27 బడ్జెట్లో సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడానికి ఉపయోగపడేలా ఉందన్నారు. అన్ని రంగాలకు ఊతమిచ్చేలా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గారిదని వెల్లడించారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, పోలవరం నిర్మాణానికి రూ.6,105 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.4 వేల కోట్లు, 10 జిల్లాల పరిధితో విశాఖపట్నం ఆర్థిక ప్రాంతం అభివృద్ధికి రూ.28 వేల కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30 వేల కోట్లు ఇలా అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేసిందని యాగంటి సంతోషం వ్యక్తం చేశారు.



## బడ్జెట్లో ఎస్సీల సంక్షేమానికి రూ.20 వేల కోట్లు హర్షణీయం: ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమం, అభివృద్ధికి రూ.20 వేల కోట్లు పైగా కేటాయించి ఎస్సీలకు పెద్దపీట వేశారని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాచర్లలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌కు రూ.361 కోట్లు కేటాయింపు ఎస్సీలు ఆర్థికంగా పురోభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఇంత బడ్జెట్‌ను ఎస్సీలకు కేటాయించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## పనిఒత్తిడి తగ్గించాలంటూ వీఆర్వోల నిరసన

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: వీఆర్వోలపై పని ఒత్తిడిని తగ్గించాలంటూ జిల్లా వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి తహశీల్దారు కార్యాలయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆరుముళ్ల నాగేశ్వరరావు, ఆర్ఐ ఇంటూరి అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్వోలు తీవ్ర పనిఒత్తిడికి గుర వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడి వల్ల కొంతమంది ప్రమాదాలకు గురవడం, మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడటం బాధాకరమన్నారరు. మరణించిన వీఆర్వోలకు సంతాపం తెలుపుతూ, వారి కుటుంబాలకు సంఘీభావంగా నిలుస్తామని స్పష్టం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించలేదని వాపోయారు. అధికారులు స్పందించకపోతే రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు మరింత కఠిన కార్యాచరణకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజావలి, మాచర్ల మండల అధ్యక్షులు చిరంజీవి నాయక్, జూనియర్ అసిస్టెంట్ యశోదరాణి, వీఆర్వోలు నాగలక్ష్మి, శ్రీలక్ష్మి, ఉమాదేవి, రత్నప్రకాష్, వీఆర్ఏలు అన్నారావు, ఈషావలి, కోటయ్య పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్రగాయాలు

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: మాచర్ల మండలం భైరవునిపాడు వద్ద రోడ్డు దాటుతున్న వృద్ధుడిని డీసీఎం వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భైరవునిపాడుకు చెందిన దర్శి వీరయ్య రోడ్డు దాటుతుండగా నాగార్జునసాగర్ వైపు నుంచి మాచర్ల వైపుగా వెళ్తున్న డీసీఎం వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోవడంతో స్థానికులు, బంధువులు అప్రమత్తమై ద్విచక్రవాహనాలపై వెంబడించారు. మాచర్లలో ఉన్న బంధువులకు ఫోన్ సమాచారం ఇవ్వడంతో బైపాస్ వద్ద వాహనాన్ని అడ్డగించారు. అప్పటికీ వాహనాన్ని ఆపకపోవడంతో వాహనంపై రాళ్లదో దాడి చేసేందుకు ప్రయత్నించడంతో డ్రైవర్ లొంగిపోయాడు. ఈ ఘటనపై సాగర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వాహనాన్ని, డ్రైవర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రుడిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా వైద్యశాలకు తరలించారు.



## ఒరిగిన విద్యుత్ ప్రభ ...రూ. 8 లక్షల ఆస్తి నష్టం

### ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న భక్తులు

నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ప్రముఖశైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద అపశృతి చోటు చేసుకుంది. తిరునాళ్ల ముగించుకున్న చిలకలూరిపేట మండలం మద్దిరాల విద్యుత్ ప్రభకు ప్రమాదం జరిగింది.కోటప్పకొండ తిరునాళ్ల ముగించుకొని సోమవారం తిరుగు ప్రయాణంలో ఉన్న మద్దిరాల గ్రామానికి చెందిన విద్యుత్ ప్రభ ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఒరిగింది. ప్రభ ఒరిగి పడిపోయిన ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రభ నిర్వాహకులు, అధికారులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు 8 లక్షల రూపాయల నష్టం జరిగిందని ప్రభ కమిటీ సభ్యులు తెలియజేశారు. తొలుత విద్యుత్ ప్రభ కుంగి పోవడంతో ఒకవైపు ఒరిగిందని తెలియజేశారు. ప్రభ పడిపోకుండా మూడు ట్రాక్టర్లతో కొమ్మతాళ్ళు పట్టుకొని లాగి నిలబెట్టేందుకు ప్రయత్నించిన ఫలితం కనిపించలేదు అన్నారు. ప్రభ పూర్తిగా వాలి కింద పడడం జరిగినప్పటికీ త్రికోటేశ్వరుని ఆశీస్సులతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు. ప్రాణాపాయం తప్పడంతో పాటు దెబ్బలు సైతం తగలలేదు అన్నారు. ప్రభా ఏర్పాటు చేసిన రథం చక్రం ఒకటి విరిగిపోవటంతోనే ఈ ఘటన జరిగిందన్నారు. తమ గ్రామ ప్రభ ఈ విధంగా విరిగిపడిపోవడం బాధగా ఉందని గ్రామస్తులు తెలిపారు.ఒరిగిపోయిన ప్రభను క్రేన్ల సహాయంతో పైకి లేపడం జరిగిందన్నారు.అనంతరం ప్రభతో జాగ్రత్తగా మద్దిరాల గ్రామానికి చేరుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

నరసరావుపేట క్రైమ్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ::మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం కోటప్పకొండకు వచ్చే భక్తుల కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రథమ చికిత్స కేంద్రం, వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించినట్లు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎంఏఎం విద్యా సంస్థల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు సోమవారం తెలిపారు. కాలి నడకన కోటప్పకొండకు వచ్చిన భక్తులతో పాటు, స్వల్ప గాయలపాలైన వారికి చికిత్స అందజేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఎండ తీవ్రతతో అలసటకు గురైన వారికి, నడక దారిలో చిన్నపాటి గాయాలైన భక్తులకు రెడ్ క్రాస్ వాలంటీర్లు తక్షణ ప్రథమ చికిత్స అందించారన్నారు. త్రికోటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులు క్షేమంగా ఇళ్లకు చేరాలని వారు ఆకాంక్షి ంచారు. రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన సేవా కార్యక్రమాలకు సహకరించిన వాలంటీర్లకు, ప్రజలకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ వాలంటీర్లు క్యూలైన్ లో ఉన్న భక్తులకు మజ్జిగ, మంచి నీరు అందించడంతో పాటు మరిన్ని సేవలను అంకితభావంతో పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు వాలంటీర్లు పాల్గొన్నారు.



## కోటప్పకొండలో పల్నాడు ప్రగతి, వందేమాతరం చిత్రాల ప్రదర్శన

రొంపిచర్ల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ::కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేసే నిమిత్తం "వికసిత భారత్" కార్యక్రమంలో భాగంగా "పల్నాడు పురోగతి మరియు వందేమాతరం 150 సంవత్సరాలు" ఇతివృత్తంతో రూపొందించిన డాక్యుమేటరీలను కోటప్పకొండలో ప్రదర్శించారు.వీటి ప్రదర్శనను ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేష్ చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజులు కొనసాగింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత భారత్ నిర్మాణానికి చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు , వందేమాతరం 150 ఏళ్ళ సంబరాలతోపాటు 20 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల మీద సీబీసీ ఈ చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసింది. విలువైన సమాచారంతో కూడిన వందేమాతరం గేయ చరిత్రకు సంబంధించిన చిత్రాలతో పాటు దేశ, రాష్ట్ర, పల్నాడు జిల్లా స్థాయి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడానికి సీబీసీ చేసిన కృషిని ఎంపి లావు శ్రీకృష్ణ అభినందించారు. విద్యార్థులు, ప్రజల కోసం వందేమాతరం చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. నూతన వీబీ జీ రామ్ జీ పథకం విశేషాలను సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్ చంద్ర వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో గడచిన 11 ఏళ్లుగా దేశవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సందర్శకులకు తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం పాటు వి. దుర్గారావు నేతృత్వంలోని శ్రీ షిర్డీ సాయిబాబా తోలుబొమ్మలాట బృందం వినోదాన్ని అందించింది. జాగరణ కోసం వచ్చిన భక్తులు రామాయణంలోని వివిధ ఘట్టాలను తోలు బొమ్మలాటల రూపంలో చేసిన ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.



## తిరునాళ్లలో మద్యం అమ్మిన హోంగార్డు

నరసరావుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: నరసరావుపేట కోటప్పకొండ తిరుణాలలో హోంగార్డు మద్యంవిక్రయించటం పోలీస్ శాఖలో చర్చ జరుగుతుంది. ఎందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో హాట్ టాపిక్ అయింది.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోటప్పకొండలో మూడు రోజుల తిరునాళ్ళ అత్యంత వైభవంగా జరిగింది. తిరునాళ్ల సందర్భంగా అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్, కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావ్ లు కోటప్పకొండ పరిసర ప్రాంతాలలో మూడు రోజులపాటు మద్యం అమ్మకాలను నిషేధించారు. ఈ ఆదేశాలను ఎవరైతే ఉల్లంఘిస్తారో వారిపై న్యాయపరమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఐతే, ప్రభుత్వ ఆదేశాలను అమలుచేయాల్సిన ఓ హోంగార్డు ఆదివారం రాత్రి తిరునాళ్లలో బహిరంగంగా మద్యం అమ్ముతూ కనిపించాడు. నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ కు చెందిన కోటి అనే హోంగార్డు మద్యం అమ్ముతూ కనిపించిన వీడియో సోషల్ మీడియాలో అప్లోడ్ కావడంతో హాట్ టాపిక్ గా మారింది. తిరునాళ్ళ విధులను గాలికి వదిలేసి .... మద్యం వ్యాపారంలో తలమునకలైన హోంగార్డ్ తీరును చూసిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం అమ్మకుండా చూడాల్సిన పోలీసులు బహిరంగంగా అమ్మడంపై పలువురు విమర్శిస్తున్నారు. సదరు హోంగార్డు కోటిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రొంపిచర్ల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ::పిఆర్సి, ఐఆర్, డిఏ, ఎస్ఎల్, పెన్షనరీ బెనిఫిట్స్ కోసం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం. మోహనరావు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 12వ పిఆర్సి కమీషన్ చైర్మన్ వెంటనే నియమించాలని, 29 ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల, పెన్షనర్ల బకాయి చెల్లింపులకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, హెల్త్ కార్డు, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు.

## పారిశుధ్యకార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి: సిఐటీయు

తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):మున్సిపల్ పారిశుధ్య,బదిలీ కార్మికులబకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ ఇంజనీర్ కి వినతిపత్రం అందజేశారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్ )కార్యక్రమంలో వినతిపత్రం అందించారు.తెనాలి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య బదిలీ కార్మికులకు గత సంవత్సరం అక్టోబర్,నవంబర్,డిసెంబర్ నెలల వేతనాలు ఇంతవరకు చెల్లించలేదని,సకాలంలో జీతాలు రానందున ఇబ్బందులు పడుతున్నారని, పస్తులు వుండే పరిస్థితి రాకుండా వెంటనే బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే.బాబూప్రసాద్ మరియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్.హుస్సేన్ వలి పాల్గొన్నారు.

## ఉమ్మడివరంలో మహాశివరాత్రి పూజా కార్యక్రమాలు



వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గణపతి పూజ,స్వామివారికి అమ్మవారికి విశేష పూజలు,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భజన కార్యక్రమం రాత్రంతా జాగరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాలి వెంకటరమణరావు,గాలి శ్రీనివాసరావు,అప్పరాజు నాగేశ్వర రావు,గ్రామ సర్పంచ్ వీరగంధం ఆనంద్,అర్చకులు ప్రసాద్,గోవిందు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈతరంలో ఆటల పోటీలు ప్రారంభం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం హై స్కూల్ 30వ వార్షికోత్సవం ఈ నెల 21వ తేదీన (ఫిబ్రవరి 21, 2026) జరగనుండగా అందుకు సంబంధించిన ఆటల పోటీలను నేడు నరసరావుపేట భావన విద్యాసంస్థల డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ఈవిఎం ఇంజినీరింగ్ కళాశాల పూర్వపు ఛైర్మన్ ఈదర హరిబాబులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. క్రీడలు మానసిక వికాసానికి, శరీర దారుఢ్య నిర్మాణానికి



దోహదపడతాయని వారు విద్యార్థులకు వివరించారు. విద్యతో పాటుగా క్రీడలకు కూడా సమ ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సూచించారు. ఆటల పోటీలలో 50 కి పైగా విద్యార్థి బృందాలు పాల్గొనడం యాజమాన్యం చిత్తశుద్ధికి నిదర్శనమని వారు కొనియాడారు. మొత్తం 10 రకాల క్రీడలను పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నామని పాఠశాల డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విషయాల్లో శిక్షణ ఇస్తున్నట్లు మరో డైరెక్టర్ పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు) వివరించారు. ఆటల పోటీలను ప్రారంభించిన అనంతరం పాఠశాల యాజమాన్యం నరసరావుపేట భావన విద్యాసంస్థల డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ఈవిఎం ఇంజినీరింగ్ కళాశాల పూర్వపు ఛైర్మన్ ఈదర హరిబాబులను దుశ్శాలువాతో సత్కరించారు. అధ్యాపకేతర సిబ్బందికి ప్రోత్సాహకాల అందజేగడచిన 30 వసంతాలుగా తమతో మమేకమై పాఠశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించిన అధ్యాపకేతర సిబ్బందిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. వారికి ప్రోత్సాహకాలు అందించి, కృతజ్ఞతలు తెలిపింది. ఇక ముందు కూడా ఇలాగే పనిచేసి విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని వారి కోరింది. ఇందుకు వారంతా భావోద్వేగానికి యాజమాన్యానికి గురై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు), సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: గుంటూరు కిమ్స్ ఫెర్టిలిటీ ఐ వి యఫ్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక డా.ముప్పాళ్ళ హనుమంతరావు, డా. శైలజ చంద్ర ఆసుపత్రి, జానకి నర్సింగ్ హోం లో ప్రతి నెల మొదటి మరియు 3వ సోమవారం ఉచిత సంతాన సాఫల్య శిబిరం నిర్వహిస్తున్నట్టు డా.ముప్పాళ్ళ హనుమంతరావు తెలిపారు. ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు డా. గురిజాల శిరీష వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, తగిన సూచనలు సలహాలు ఉచితంగా అందజేస్తారని డా.ముప్పాళ్ళ వివరించారు. ఈ నేపద్యంలో సోమవారం తొలి సారిగా ఆసుపత్రిలో ఉచిత శిబిరం నిర్వహించారని ఆయన తెలిపారు. ఎంతో వృత్తి అనుభవం ఉన్న డా.శిరీష ఉచిత సేవల అవకాశాన్ని అవసరమైన దంపతులు వినియోగించుకోవాలని డా.ముప్పాళ్ళ కోరారు. ఈ సందర్భంగా డా.శిరీషనను డా.ముప్పాళ్ళ హనుమంతరావు, డా. శైలజ చంద్ర అభినందించారు.



## స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, గోల్కొండ గార్డెన్స్‌లోని వివిఐటి స్కూల్స్ ఆధ్వర్యంలో స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థుల నృత్యాలను తిలకించి, వారికి బహుమతులను అందచేసిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే ప్రత్తిపాటి



పుల్లారావు . ముందుగా స్కూల్ చైర్మన్ దండా పవన్ మరియు సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పిల్లల భవిష్యతుకు బాటలు వేసేలా స్కూల్ యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలు బాగున్నాయని, ఎన్నో కాంపిటేటివ్ పరీక్షల్లో పాల్గొనేవిధంగా విద్యార్థుల్ని తీర్చిదిద్దుతున్న స్కూల్ యాజమాన్యాన్ని పుల్లారావు అభినందించారు.

## నియోజకవర్గంలో ఉద్యాన పంటల సాగును పెంచాలి: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు అధిక ఆదాయం కల్పించవచ్చని ఆ దిశగా వ్యవసాయాధికారులు పనిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు,ఉద్యోగులతో తన కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ తక్కువ నీరు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందటానికి ఉద్యాన




పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అనేక సబ్సిడీ పథకాలు అమలు చేస్తుందని నియోజకవర్గంలోని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పండ్లు,కూరగాయల పంట సాగుతో ఎకరానికి రూ.2 నుంచి 3 లక్షలు ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. అన్ని రంగాల అభివృద్ధి,పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## 21న సీఎం చంద్రబాబు వినుకొండ పర్యటన

వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వినుకొండకు విచ్చేయనున్నారని చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలియజేశారు. ఈ మేరకు అధికారులతో సమావేశమై సీఎం పర్యటనకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్‌పి గ్రౌండ్‌లో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని అనంతరం సామాజిక ఆరోగ్యకేంద్రం పరిశీలించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఏరియా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన,ఆర్డీవో మధులత,మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ దస్తగిరి షకీలా,మున్సిపల్,మెడికల్,ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## ఉమ్మడివరం గ్రామంలో మహాశివరాత్రి పూజా కార్యక్రమాలు.

వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గణపతి పూజ,స్వామివారికి అమ్మవారికి విశేష పూజలు,మహాన్యాస




పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భజన కార్యక్రమం రాత్రంతా జాగరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాలి వెంకటరమణరావు,గాలి శ్రీనివాసరావు,అప్పరాజు నాగేశ్వర రావు,గ్రామ సర్పంచ్ వీరగంధం ఆనంద్,అర్చకులు ప్రసాద్,గోవిందు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ళ



బొల్లాపల్లి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మహాశివరాత్రి పురస్కరించుకొని బొల్లాపల్లి మండలం శ్రీ మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల ఘనంగా జరిగింది. వేలాదిమంది భక్తులు పోటెత్తారు. ఒక్కరోజు తిరణాళ్ల మొత్తం ఆదాయం రూ. 7,99,271 రాగా హుండీ ద్వారా రూ.2,38,628 కాగా గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఒక లక్ష ఐదు వేల రెండు వందల ఇరవై రూపాయలు ఎక్కువ రావడం జరిగిందని ఈవో సిహెచ్ శివనాగిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పెస్టివల్ ఆఫీసరు కొల్లి హనుమంతరావు,జూనియర్ అసిస్టెంట్,దద్దాల కోటేశ్వరరావు,ఆలయ చైర్మన్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పి గ్రౌండ్ నందు ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం..

వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని ఎన్ఎస్‌పి గ్రౌండ్ నందు ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం,జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారి సీనియర్ సభ్యురాలు భారతి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి భక్తుడికి కాశీ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ద్వాదశి జ్యోతిర్లింగాలను



దర్శించే అవకాశం ఉండకపోవచ్చు అలాంటి వారికి ఈ నమూనాల ద్వారా ఆ అనుభూతి కలిగించే ఉద్దేశంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు వీకే రాధిక,ఉమా అరుణ,శాంతి, భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామాగ్రి బహుకరణ

నూజెండ్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మండలంలో సీతారామపురం గ్రామములోని ఎస్.వి.ఎస్.సి హై స్కూల్‌కు బిరుదు వీరయ్య (పి.ఇ.టి) జ్ఞాపకార్థముగా వారి కుమారుడు,కోడలు బిరుదు ధ్యాన్ చందు శిరీషా రూ.12 వేలు విలువ చేసే క్రీడా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎస్.వి.ఎస్.సి




పాఠశాలకు చెందిన పి.ఇ.టి గార్లపాటి విజయ్,హెచ్ఎం శిష్టా కామేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు. క్రీడా సామాగ్రి బహూకరించిన చందు శిరీషాలను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి తుమ్మల భేటీ

గుంటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారంతో పరిష్కరించాల్సిన పలు అంశాలను భేటీలో ప్రస్తావించారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్లు వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజలకు లబ్ది జరుగుతుందని తుమ్మల అభిప్రాయపడ్డారు. వీటికి సంబంధించిన పలు వివరాలను ముఖ్యమంత్రికి ఆయన తెలియచేశారు. రెండు ప్రభుత్వాలు ఉన్నత స్థాయిలో సంప్రదింపుల ద్వారా ఈ సమస్యల పరిష్కారం జరుగుతుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



## బిలాల్ మసీదును సందర్శించిన ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం నందు నూతనంగా నిర్మించిన మస్జీద్ ఈ బిలాల్ ను సందర్శించి అనంతరం మసీద్ లో ప్రత్యేక నిర్వహించిన మాజీ మంత్రి , శాసన



సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ .ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న మత పెద్దలు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో అచ్చంపేట రోడ్‌లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి అభిషేకాలు, కళ్యాణం, అనంతరం కూచిపూడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. కూచిపూడి పిల్లల నృత్యాలు, శివుడు వేషాదారణతో డాన్సులు భక్తులకు కనువిందు చేశాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయిఅభిషేకలు కళ్యాణం, స్వామి వారి ప్రత్యేక అలంకరణ... స్వామి వారిని చూసే అందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాద్ స్వీకరించారు.



## శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: పట్టణంలో పాత శివాలయం త్రికోటేశ్వర స్వామి దేవాలయం లో అచ్చంపేట రోడ్డు లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో.... ప్రతి శివలింగం ఉన్న దేవాలయంలో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మహాశివరాత్రి పర్వదినం అంటే ఇలా



ఉండాలి అనే రీతిగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.. భక్తులకు మహిళలకు అభిషేకాలు చూడటానికి రెండు కళ్ళు సరిపోవటం లేదు. అన్న చందాగా జరిగాయి అచ్చంపేట రోడ్డులో ఉన్న శివాలయం దగ్గర స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు వాటితో పాటు కూచిపూడి నృత్యం శివుడు వేషధారణలో నాట్యం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .. తర్వాత దిశలో శ్రీ సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో శివాలయంలో 70 అడుగుల విద్యుత్ ప్రభ కోలాటాలు భక్తులకు కన్విందు చేశాయి... అలాగే అయ్యప్ప స్వామి గుడిలో భక్తిశ్రద్ధలతో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణ చేశారు పాత శివాలయం త్రికోటేశ్వర స్వామి దేవాలయం లో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు... ప్రతి శివాలయంలో ఎక్కడ చూసిన శివయ్య నామస్మరణ తో హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు మహాశివరాత్రి రాత్రి మొత్తం చేసే జాతర శివయ్యకి వినపడలే అనే విధంగా జరిగింది....

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణకుప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా




ఫిర్యాదులను స్వీకరించిన కన్నా మాట్లాడుతూ, గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు

## సంతోష్‌వర్మకు ఘననివాళి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో వంకాయలపాటి సంతోష్ వర్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



కన్నా లక్ష్మీనారాయణ .ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## న్యాయవాది మహమ్మద్ ఖదిర్ హత్యను ఖండించిన సత్తెనపల్లి బార్ అసోసియేషన్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ తీర్మానం మేరకు సోమవారం సత్తెనపల్లి నాలుగు న్యాయస్థానంలో విధులు బహిష్కరించి తాలూకా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద సోమవారం ఉదయం సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు ఆధ్వర్యంలో న్యాయవాదులు ముక్తకంఠంతో నినాదలు చేశారు. ఖదీర్ హత్య హైదరాబాద్ లో జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టం అమలు చేయాలి అని, న్యాయవాదుల ఐక్యత వర్థిల్లాలి అని, ఖదీర్ హత్య ను తీవ్రంగా ఖండిస్తూ దానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



# పోలీసులపై చర్యల కోసం దివ్యాంగుల డిమాండ్

**రేపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణంలోని ఇరువురు పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా డిమాండ్ చేశారు.సోమవారం రేపల్లె తాలూకా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో సుభానిపై వత్తిడి తీసుకువచ్చారని వినని కారణంగా చాలా కాలంగా తాము ఇక్కడే పనిచేస్తున్నామని మరో 5 సంవత్సరాలు ఇక్కడే పనిచేస్తామని బెదిరింపు ధోరణితో వ్యవహరించి భయభ్రాంతులకు గురిచేయడం విచారకరవన్నారు.సుభాని వైకల్యాన్ని ఎత్తిచూపుతూ



దివ్యాంగుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ దివ్యాంగుడిని అవమానించిన పోలీసులపై ఫిర్యాదు చేసినా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోనందున త్వరలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తమ సమస్యను తీసుకువెళతామని ఆయన తెలిపారు.రేపల్లె సిఐ కార్యాలయంలో విధులను నిర్వర్తించే వై.సోమశేఖర్,వి.రవికుమార్‌లు ఒక కేసు రాజీ వ్యవహారంలో దివ్యాంగుడు ఎస్కె అవమానించడం క్షమించరానిదన్నారు.జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం నేరమని షేక్ కాలేషా చెప్పారు.ఇప్పటికైనా పోలీసులపై విచారణ జరిపి చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ దృష్టికి తీసుకువెళతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భావపురి దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు,జనసేన విభాగం అధ్యక్షుడు జి.ఆదిశేషు,పి.శ్రీనివాస రెడ్డి,ఇ.వెంకటేశ్వర్లు, పి.అనిల్ నాయుడు,షేక్ భాషా పాల్గొన్నారు.

## నేడు చెరుకుపల్లిలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం

**చెరుకుపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** మండలంలోని అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బంది నేడు చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించే కలెక్టర్ సమావేశానికి విధిగా హాజరు కావాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని మండలంలోని వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు ,సిబ్బందితో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎవరికి ఎటువంటి సెలవులు లేవని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని హాజరు కాని వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

**రేపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండలంలోని అరవపల్లి పంచాయతీ శివారు గుంటూరువారిపాలెంలో సోమవారం చిక్కాల సూరిబాబుకు చెందిన రెండు నిట్టాళ్ళ పూరిల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది.ఈ ప్రమాదం వలన బాధిత కుటుంబానికి లక్షా 90 వేల రూపాయల నష్టం కలిగిందని రేపల్లె అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.బంగారం,నగదు అగ్నికి ఆహుతైనట్లు బాధితులు తెలిపారని ఆయన పేర్కొన్నారు. అగ్నిప్రమాద సమాచారం అందిన వెంటనే రేపల్లె అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా ప్రదేశానికి చేరుకుని గ్రామంలో ప్రమాదం విస్తరించకుండా మంటలను అదుపు చేసినట్లు ఆయన చెప్పారు.

## ప్రమాదవశాత్తు యువకుని మృతి

**చెరుకుపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చెరుకుపల్లి శివారులో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ కుమార్ వివరాలు ప్రకారం గుల్లపల్లి గ్రామానికి చెందిన కామినేని అచ్చయ్య తండ్రి కృష్ణ సోమవారం మధ్యాహ్నం మోటార్ బైక్ పై గోవాడ తిరునాళ్లకు వెళ్లి వస్తు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందాడు. మృతుడు అచ్చయ్య స్థానిక టింబర్ డిపోలో వడ్రంగి గా పనిచేస్తున్నాడు. అచ్చయ్యకు భార్య ,కుమారుడు ఉన్నారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో భార్య, కుమారుడు రోదన స్థానికులను కలచివేసింది. ప్రమాద సమయంలో అచ్చయ్య తోపాటు ఉన్న మరో యువకుడు సుధాకర్ కు స్వల్ప గాయాలు కావడంతో



చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి సంబంధించి ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బీసీ నేత శ్రీరాములుగౌడ్ జన్మదినం సందర్భంగా అన్నదానం

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):** రూరల్ గ్రామం సోమసుందరపాలెం నకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, బిసి నాయకుడు లుక్కా శ్రీరాములు గౌడ్ జన్మదినం సందర్భంగా,పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్తబృందం సేవాసమితి అన్నదానకేంద్రం వద్ద, సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో,స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సోమవారం పేదలు,నిరాశ్రయులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గౌడ్ మిత్రులు,తట్టుకూళ్ల అశోక్ యాదవ్,మల్లెబోయిన రాము మాట్లాడుతూ, నిరాడంబరుడు,స్నేహశీలి, శ్రీరాములు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని



కోరుకుంటూ,పుట్టినరోజు సందర్భంగా పేదలు, నిరాశ్రయులు,వికలాంగులకు అన్నదానకార్యక్రమం నిర్వహించడం శ్రీరాములుకి సమాజంపట్ల,అతనికున్న సేవానిరతిని తెలుపుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శానంపూడి రఘురామిరెడ్డి,టీ.కృష్ణ,పి. విజయ్,లుక్కా కిరణ్ కుమార్ లుక్కా రమేష్,బి.రంజిత్,బి. రామకృష్ణ,ఎం.సుధీర్, రోశయ్య,వెంకటేష్,శివ మోహనకృష్ణ,చంద్రశేఖర్, ఇంకా శ్రీరాములు మిత్ర బృందం మరియు శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృందం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి : సిఐటీయు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):** మున్సిపల్ పారిశుధ్య,బదిలీ కార్మికులబకాయి



వేతనాలు చెల్లించాలని కోరుతూ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ ఇంజనీర్ కి వినతిపత్రం అందజేశారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్)కార్యక్రమంలో వినతిపత్రం అందించారు.తెనాలి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య బదిలీ కార్మికులకు గత సంవత్సరం అక్టోబర్,నవంబర్,డిసెంబర్ నెలల వేతనాలు ఇంతవరకు చెల్లించలేదని,సకాలంలో జీతాలు రానందున ఇబ్బందులు పడుతున్నారని, పస్తులు వుండే పరిస్థితి రాకుండా వెంటనే బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే.బాబూప్రసాద్ మరియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్.హుస్సేన్ వలి పాల్గొన్నారు.

## వైభవంగా నృత్య కళాభారతి వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరం నృత్య కళాభారతి 27వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కూచిపూడి నృత్యప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా జరిగిన సభకి నాట్యాచార్య ఎన్.బాలు అధ్యక్షత వహించారు.అతిథులుగా ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్,పయనీర్ గ్రూప్స్ చైర్మన్ చుక్కపల్లి రమేష్,డాక్టర్ రాయపాటి మమత,డాక్టర్ వై.వి.ఎస్.ప్రభాకర్,డాక్టర్ పద్మావతి దేవీ చాగంటి తదతరులు పాల్గొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కూచిపూడి అధ్యాపకులు,నాట్య శిఖామణి మట్టుపల్లి విశ్వంను ఘనంగా సత్కరించారు.విద్యార్థులకు జ్ఞపికలు అందజేశారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 76మంది నర్తకీమణులు శ్రీవిఘ్నరాజం భజే,గం గం గణదీపతే,నాట్యహేళ,జయ జనార్ధన కృష్ణ,గోవర్ధనగిరి ధారి వినాయక కౌతమ్,బ్రహ్మాంజలి,రామాయణ శబ్ధం తదితర కీర్తనలకు అద్భుతమైన నాట్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులనుఆకట్టుకున్నారు.



# బాపట్ల జిల్లా వార్త

## బిసి గురుకుల కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంలోని మహాత్మాజ్యోతిబాపూలే ఎపి బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్‌లో చేరేందుకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మల్లికార్జునరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి, సిఇసి కోర్సులు ఉన్నాయని చెప్పారు. ప్రవేశ పరీక్ష ఆధారంగా సీట్లు భర్తీ చేస్తామన్నారు. ప్రవేశపరీక్ష వ్రాసే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలన్నారు.



# చేనేత కార్మికులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకువచ్చి కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని వాగ్దానాలు చేసిన కూటమి ప్రభుత్వం అధికార బాధ్యతలు చేపట్టి చేనేత కార్మికులను మోసం చేసిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(ఎఐటియుసి) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(సిఐటియు) జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణలు విమర్శించారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చేనేతకు కేటాయించిన బడ్జెట్ పాలకుల నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తున్నదని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3 లక్షల 32 వేల 204 కోట్ల బడ్జెట్‌లో చేనేత రంగానికి కేవలం రూ.115 కోట్లు కేటాయించినట్లు పేర్కొంటున్నప్పటికీ షాపింగ్ హాల్‌కు రూ.86 కోట్లు,లిఫ్ట్‌కు కోటి రూపాయలు,వెంకటగిరి హ్యాండ్‌లూమ్ సిబ్బంది జీతాల కోసం,త్రిఫ్ట్ ఫండ్ కోసం రూ.5 కోట్లు కేటాయించారన్నారు.రూ.203 కోట్ల బకాయిల గురించి ఎటువంటి కేటాయింపులు జరగకపోవడం విచారకరమని వారు ఆందోళన వెలుబుచ్చారు .చేనేత అభివృద్ధి,కార్మికుల సంక్షేమం కోసం రూ.2 వేల కోట్లు కేటాయించాలని బాలాజీ, సత్యనారాయణలు డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగించాలి

**రేపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కొల్లూరు మండలంలోని తోకలవారిపాలెంకు చెందిన పులిపాటి చిట్టెమ్మ ఇంటి నిర్మాణం చేపట్టిన స్థలం పక్కనే ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని ఆక్రమణ తొలగించాలని సోమవారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అర్జీ దాఖలైంది.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి అధ్యక్షత వహించారు.రేపల్లె పట్టణంలోని సింగిల్ యూజ్ ప్లాస్టిక్



వినియోగం విస్తృతమైనందున నియంత్రణకు చర్యలు తీసుకోవాలని రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మికి బిజెపి నాయకుడు పిన్ని సాంబశివరావు,ఒలేటి వీరరాఘవయ్య, కె.ఆదిశేషు,ఎస్.రాజు,కె.ముక్తేశ్వరరావు, సి.హెచ్. వెంకటేశ్వరరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు.హోటల్స్,కర్రీ పాయింట్స్ నిర్వాహకులు ప్లాస్టిక్ బ్యాగులలో వేడి పదార్థాలను ఉంచి విక్రయించడం వలన వినియోగదారులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వెలుబుచ్చారు.ప్లాస్టిక్ కవర్లలో వదిలేసిన ఆహార పదార్థాలను తింటున్న పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయని ఆర్డీవో రామలక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు.పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయానికి రూ.10.79 లక్షల ఆదాయం

**రేపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని అరవపల్లి శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయానికి రూ.10 లక్షల 79 వేల 503 ఆదాయం లభించినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు సోమవారం తెలిపారు.గత సంవత్సరం రూ.10 లక్షల 52 వేల 737 ఆదాయం లభించగా ప్రస్తుత సంవత్సరంలో రూ.26,766 ఆదాయం పెరిగిందని చెప్పారు.హుండీలు,దర్శనం, కేశఖండన,అభిషేకం టిక్కెట్ల విక్రయం,ప్రసాదాలు,కొబ్బరి చిప్పలు,తలనీలాలు, నెయ్యి విక్రయాలతో పాటు,ఇతర రకముల రుసుములకు సంబంధించి దేవాలయానికి ఆదాయం లభించినట్లు ఆయన వివరించారు.



## పోలీసుల లాఠీఛార్జి అమానుషం

**రేపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా అరవపల్లి శ్రీ బాలకోటేశ్వర స్వామి తిరునాళ్ళకు ప్రభలతో వెళ్తున్న జనసేన కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేయడం హేయమైన చర్యగా జనసేన పట్టణ కమిటి కార్యదర్శి రానంశెట్టి మహేష్ అభివర్ణించారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి పవన్ కళ్యాణ్ ఫొటోలతో వెళ్తున్న రెండు ప్రభలను అడ్డుకున్న రేపల్లె పోలీసులు జనసేన కార్యకర్తలపై దాడి చేశారన్నారు.జనసేన కార్యకర్తలు గాయపడ్డారని ఆయన చెప్పారు.ఈ వ్యవహారంపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# 19నెలల్లో 3సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కూటమిదే : ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి టౌన్ ఫిబ్రవరి16(ప్రభాతవార్త):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక,19 నెలల్లో మూడు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదని,రాష్ట్రంలోని ప్రతికుటుంబం సర్వతో ముఖాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని,దేశంలో సుమారు150 కోట్ల మంది ఉంటే 5 కోట్ల మందికి మాత్రమే అధ్యధిక శాతం సంక్షేమం,భద్రత అందుతుందని అదికూడా ఆంధ్రప్రదేశ్లో మాత్రమేనని, అందుకుకారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమని శాసన మండలి సభ్యులు,తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలపై మాట్లాడారు. అశాస్త్రీయంగా జరిగిన రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రానికి అప్పులు, తెలంగాణకి ఆస్తులు చెందాయని అలాంటి పరిస్థితుల్లో రాజధాని లేని రాష్ట్రంలో,ప్రజల దాతృత్వంతో,రైతుల సహకారంతో,నిత్య శ్రామికుడు లాగా 201419 వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగించిన విధంగానే నేడు కూడా 2026 27 బడ్జెట్లో ఆర్థికక్రమశిక్షణ పాటిస్తూ,అభివృద్ధి సంక్షేమం రెండుకళ్ళు లాగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత,ఈ ప్రభుత్వాన్నిదని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వ అసమర్థత పాలనవల్ల,కేంద్ర నిధులు వినియోగించుకోలేక పోగా,నిధులను పక్కదోవ పట్టిస్తూ,ప్రజలను మోసం చేస్తూ, భ్రమలు కల్పిస్తూ చేసిన పాలనతో,మసిపూసి మారేడుకాయ చేస్తే,నేడు కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి, నిజమైన అభివృద్ధి తో పాటు విద్యకు ప్రాధాన్యమిస్తూ, పాఠశాల స్థాయి నుండి ఉన్నత విద్య వరకు,ప్రజల వద్దకు తీసుకెళ్లిన ప్రభుత్వమని, అంతేకాకుండా డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా, ప్రజల భాగస్వామ్యంతో కేంద్రం సహకారంతో,చట్టబద్ధత కల్పిస్తూ రాజధాని నిర్మాణంలో ప్రజల్ని భాగస్వామ్యం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని,అలాగే



2027 జూన్ నాటికి పోలవరం ని పూర్తి చేసి రైతాంగానికి ఉపయోగపడే విధంగా వ్యవసాయం లాభసాటిగా యాంత్రికరణతో రైతుల జీవన ప్రమాణాలు పెంచే విధంగా, కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదలకు ఇచ్చే పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదు సంవత్సరాలు పట్టిందని నేడు కూటమి ప్రభుత్వం నేరుగా 1000 రూపాయలు పెంచి వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్ అందిస్తూ సామాజిక న్యాయం పాటిస్తూ ప్రతి కుటుంబంలో లక్షాధికారి ఉండాలని స్త్రీలకు అండగా ఉండే విధంగా బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు కల్పించిందని, అలాగే విద్యుత్ ట్రూ అప్ ఛార్జిలను,ట్రూ డౌన్ చార్జీలుగా చేసిందని, మొత్తంగా సంక్షేమానికి 41,750 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించిందని ఎంఎల్సి ఆలపాటి వివరించారు.అంతేకాకుండా బీసీ వర్గాలకు 5వేల కోట్లకు పైగా ఎస్టీలకు 2 వేల కోట్లకు ఎస్సీలకు 9వేల కోట్లు కేటాయించి బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు సమానత్వం పాటించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, పంచాయతీలకు నీటి, విద్యుత్,రోడ్లకు 22,942 కోట్లు కేటాయించినట్లు, మహిళా శిశు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, సంజీవని పథకం ద్వారా పేదల ఆరోగ్యాన్ని రక్షించడానికి, ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ముఖ్యంగా శాంతిభద్రతలు అదుపు కై,రాష్ట్రంలో గంజాయి లేకుండా చేయటం కోసం ఈగల్ టీం ని ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే మానవ వనరులు పెంచేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా 1232 కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు. ప్రపంచంలో డేటా సెంటర్లు ఒకటి అమెరికాలో రెండవది ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉద్యోగ వసతి కల్పించే దిశగా చర్యలు తీసుకున్నట్లు దీనివల్ల ఎనిమిది లక్షల కోట్లు పెట్టుబడితో పరిశ్రమల్లో యువతకి 16 లక్షల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తూ పోలీస్ శాఖలో ఉద్యోగాలు కల్పిస్తూ అలాగే ప్రజారోగ్యనికి19,306 కోట్లు,అన్నదాత సుఖీభవ పథకానికీ 6,600 కోట్లు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా,సమతుల్యత పాటిస్తూ, అత్యంత ప్రయోజనాలతో జీవించే విధంగా,చేయూత కల్పించాలని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్,నల్లిబోయిన నాగేశ్వరరావు,వసంతం అశోక వర్ధన్,కేసన కోటేశ్వరరావు,జొన్నాదుల మహేష్,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,దేవినేని రమాదేవి,కౌన్సిలర్లు బోయపాటి అరుణ,దివి అనిత,అడుసుమల్లి వెంకటేశ్వరరావు,అన్నం పిన్నారావు, పాలడుగు సురేంద్ర,మల్లవరపు విజయ్,నాసర్,ఫణిదపు దుర్గ,దొప్పలపూడి శ్యామ్,అత్తోట శరత్,కన్నయ్య,పూర్ణ, సుభాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో నులిపురుగుల నివారణకై "ఆల్బండజోల్" మాత్రలు పంపిణీ

**తెనాలి టౌన్ ఫిబ్రవరి16(ప్రభాతవార్త):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగముగా,తెనాలి పట్టణ పరిధిలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మరియు కిశోరులకు ఆల్బండజోలు మాత్రలు17వ తేదీ మంగళవారం ఉచితంగా పంపిణి చేయబడునని,జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈ.అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నులి పురుగుల ద్వారా వచ్చే వ్యాధులను నివారించి,వారి ఆరోగ్యం, పోషణ, పాఠశాల హాజరు మరియు విద్యాభ్యాస సామర్థ్యం మెరుగు పరచడం ప్రధానలక్ష్య మన్నారు.ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ స్కూల్స్, పాఠశాలలు మరియు పాఠశాలలకు వెళ్ళని పిల్లలకి ఈ



ఆల్బండజోలు మాత్రలు నోటి ద్వారా అందజేయబడుతుందని,పిల్లలు ఆహారం తిన్న తరువాత మాత్రలు ఇవ్వటం జరుగుతుందని డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,ఆశలు,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొంటారని, కావున పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లందరిని,అంగన్వాడీ సెంటర్స్ మరియు స్కూల్స్ కి పంపించి తమ చిన్నారుల్లో నులిపురుగులు నివారణకు చర్యలు తీసుకోవాల్సిందిగా డాక్టర్ అన్నపూర్ణ సూచించారు.

## ఘనంగా పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాలయ విస్తరణ ప్రతిష్ట ఆరాధన

**గుంటూరు విద్య ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాలయ విస్తరణ ప్రతిష్ఠ ఆరాధన నల్లపాడు ప్యారిస్ నందు ఘనంగా జరిగింది .ఆంధ్ర సౌవార్తిక లూథరన్ సంఘము అతిపురాతమైన సంఘము గా నిలచి ఘన చరిత్ర ఉన్న ఈ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికిముఖ్య అతిథి గారెవ. డాక్టర్. ఎస్.జే. బాబురావు (సెంట్రల్ గుంటూరు సినెడ్ బిషప్) హాజరయ్యి దైవ సందేశాన్ని అందించారు.ఫాదర్ క్రిస్టియన్ హయ్యర్ మన రాష్ట్రంలో వేసిన సువార్త జీజాలు (విత్తనాలు) ద్వారా ఈనాటి క్రైస్తవ సంఘము యొక్క వైభవానికి కారణము (రాష్ట్రము మొత్తము). విద్య, వైద్యము, ఆరోగ్యము ఇవన్నీ ఆనాడు తాము త్యాగము చేసిన కారణము వలన మనము అనుభవిస్తున్నాము. ఇవన్ని వారి కృషి త్యాగానికి నిదర్శనాలు. ఇందులో ప్రధానంగా ఫాదర్ హయ్యర్ గారు మన నల్లపాడులో పరిశుద్ధ పేతురు లూథరన్ దేవాయలం సంఘ స్థాపకులు. ఇంత గొప్ప సంఘం యొక్క అభివృద్ధి కొరకు, ఐక్యత కొరకు అందరం కలిసి మన సంఘ అభివృద్ధికి పాటుపడదామని బాబురావు పేర్కొన్నారు.రెవ. చేబ్రోలు రవి (స్థానిక సంఘకాపరి) మాట్లాడుతూ మన సంఘం ఐక్యతతో ఉండాలని ఐక్యతను కాపాడుకుందామని చెప్పారు. మన సంఘ అభివృద్ధికి ప్రభువు కృప మన అందరికి తోడై ఉండునుగాక అని పేర్కొన్నారు.రెవ. బి. సూర్య ప్రకాష్ ,రెవ. జి. సురేష్ ,రెవ. ప్రభాకర్ ,రెవ. కె. ప్రసన్న,రెవ. బి. మురళీ తదితర సంఘ దైవజనులు దైవ సందేశాలను అందిస్తూ సంఘ సభ్యుల ఐక్యత గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమములో దాతలు దుగ్గింపూడి యోగేశ్వరరెడ్డి కి, దుగ్గింపూడి కిషోర్ రెడ్డి కి సంఘస్తులు సన్మానించినారు.ఈ కార్యక్రమములో వివిధ సంఘాల పాస్టర్లు, సంఘస్తులు అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. యేసు క్రీస్తు దేవుని ఆశీస్సులతో ప్రజలాందరికి మంచి జరగాలని ప్రపంచ శాంతి కలగానని ప్రార్ధన చేసినారు. క్రైస్తవ హక్కుల సాధన కోసం పనిచేయడమే మన బాధ్యత అని సమాజ చైతన్య సంఘం అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు చెప్పినారు. భారతదేశము ప్రశాంతంగా ఉండాలని పాస్టర్లందరూ ప్రార్ధనలు చేసినారు. ఈ కార్యక్రమములో క్రైస్తవ విశ్వాసులు, సంఘస్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమము నిర్వహణ డెలికేట్ గుంటూరు ప్రఖ్యాత్ గద్దె రత్నపాల్ గారు, మేరుగ రత్నబాబు, గడ్డం రత్న కిరణ్ కుమార్, పోకూరి సంసాస్, గుంటూరు కోటేశ్వరరావు, గుర్రాల మని కుమార్, తురకా వీరయ్య, చుక్కా ఏలియ, పచ్చల రవికుమార్, మొద్దూరి కమలయ్య, మాజీ డెలికేట్ దొడ్డా సురేష్, నీసు వినోద్, దాసరి బుజ్జి, వైకుంఠపు రవి, వివర్ల అమరేశ్వరరావు, శానం రత్నరాజు, గుంటూరు పేరయ్య, గంజిమాళ జయప్రకాష్, గుంటూరు ప్రకాష్ బాబు, దాసరి దేవరాజు, సోంగా వెంకటరమణ, గుంటూరు కమలయ్య తదితరులు పాల్గొన్నారు.



17-2P□g5exHMNWJQEL 9_17-2P□g5exHMNWJQEL.qxd 16/Feb/26 11:14 PM Page 1





# ఏపిలో టెక్నాలజీ పాలన భేష్

- సిఎం చంద్రబాబును అభినందించిన బిల్ గేట్స్ • ఆర్‌టిజిఎస్ కేంద్రం సందర్శన
- డేటాలేక్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి గేట్స్‌కు వివరించిన సిఎం చంద్రబాబు
- ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్న బిల్ గేట్స్

విజయవాడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్ అక్కడ డిస్ ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజంటేషన్లను తిలకించారు. ఆర్టీజీఎస్ నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆసాంతం పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ముందుగా రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ విభాగాలనూ అనుసంధానించామని తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి దానిని ప్రజలకు వేగంగా అందిస్తున్నట్టు తెలియచేశారు. 42 రకాల సమాచారాన్ని ప్రజలకు, రైతులకు అందించటం ద్వారా తక్షణం స్పందించేందుకు ఆస్కారం కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవల్ని కూడా సులభతరం చేశామని...ప్రజల చేతుల్లోకి 921 సేవలను తీసుకెళ్లామని సీఎం వివరించారు. వీటిని ఆసక్తిగా పరిశీలించిన బిల్ గేట్స్ పౌరసేవలను సులభతరం చేయటం బాగుందని కితాబిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్న తీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఏపీలోని ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రిని గేట్స్ అడిగారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి బ్లాక్ చైన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులను భద్రపరుస్తున్నామని వివరించారు. భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేసి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వ డాక్యుమెంట్లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా ఏపీ ఏఐ సెర్చ్ బార్‌ను అందుబాటులోకి తెచ్చామని అధికారులు గేట్స్‌కు ప్రజంటేషన్ ఇచ్చారు. దీనిని పరిశీలించిన బిల్ గేట్స్ పన్నుల వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని వ్యాఖ్యానించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల వసూళ్ల ప్రక్రియ బాగా సులభతరమైందని, వసూళ్లు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి వివరించారు.

### సంజీవని ప్రాజెక్టు వెరీ నైస్: గేట్స్

గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి వైద్య పరీక్షల అనంతరం ఏం చర్యలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటే వారికి ఎలాంటి సేవలు అందుతున్నాయని గేట్స్ ఆరా తీశారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు చక్కగా ఉందని కితాబు ఇస్తూ...



గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు, డి.సీఎం పవన్ భేటీ

దట్స్ వెరీ నైస్ అంటూ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్ మార్పు, ఆహారం తీసుకునే అంశాల్లో సలహాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఏఐ వినియోగం ద్వారా ప్రాథమికంగా వారి సందేహాలను తీర్చేలా వైద్య సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి వైద్య సేవలు అందించే విధానం చాలా బాగుందని ప్రశంసించారు. భారత్ బయోడిజైన్ ద్వారా భవిష్యత్తులో వైద్య సేవలు అందించే విధానాన్ని గేట్స్ అడిగి తెలుసుకున్నారు. అల్ట్రా సౌండ్ పరీక్షలు, స్కానింగ్ పరీక్షల కోసం గర్భిణులు ఎక్కువ వ్యయం చేయాల్సి వస్తోందని.. డయాగ్నోస్టిక్స్ సేవలు తక్కువ వ్యయానికే అందితే వారికి వెసులుబాటు ఉంటుందని గేట్స్ వ్యాఖ్యానించారు. అనంతరం ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలపై ఇచ్చిన ప్రజంటేషన్‌ను కూడా బిల్ గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. రాజధాని నిర్మాణంలో 30 శాతం మేర నీటి వనరులు, పచ్చదనం కోసం కేటాయించిన ప్రణాళిక బాగుందని అన్నారు. రాజధాని నిర్మాణం జరుగుతున్న తీరును గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ వ్యాఖ్యానించారు.

### గేట్స్‌కు యువ అధికారుల ప్రజెంటేషన్

అంతకుముందు ఆర్టీజీఎస్ కేంద్రంలోకి వచ్చిన బిల్ గేట్స్‌కు వీడియో డిస్ ప్లే వాల్‌పై యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఆర్టీజీఎస్ ప్రత్యేక అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్, సురేశ్ కుమార్‌లు ప్రజంటేషన్ల ద్వారా డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో జరిగిన ప్రజంటేషన్ల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, సీఎస్ కె.విజయానంద్ సహా తదితర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



### వేడుకగా కపిలేశ్వర కామాక్షి అమ్మ కల్యాణం

తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి మహాశివరాత్రి వేడుకల్లో సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మ కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు కల్యాణమండపంలో ప్రత్యేక వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. సాయంసంధ్యవేళ చల్లటిగాలులు వీస్తుండగా కపిలతీర్థం ప్రాంగణం పచ్చని తోరణాల నడుమ పెళ్ళిపందిరిగా ముస్తాబైంది. ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ పుణ్యాహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ, మంగళసూత్రధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా కపిలేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం మరుసటిరోజు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించడం పరిపాటి. ఈ సందర్భంగా గృహస్థ భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులందుకున్నారు. హరహరమహాదేవ శంభో శంకర, ఓం నమ:శ్శివాయ అంటూ భక్తులు నామస్మరణ చేశారు. టిటిడి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసింది. జెఇఒలు వీరబ్రహ్మం, డాక్టర్ శరత్, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

**ఉదయం పురుషామృగవాహనంపై:** కపిలేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం స్వామివారు పురుషామృగవాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. అర్ధరాత్రి 12గంటల నుండి కపిలతీర్థంలో లింగోద్భవ అభిషేకం వేదోక్తంగా నిర్వహించారు. పురవీధుల్లో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.



### విమానాశ్రయంలో బిల్‌గేట్స్‌కి ఘనస్వాగతం

గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్‌కి గన్నవరం విమానాశ్రయంలో కూటమి మంత్రులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రరాజధాని అమరావతిలో ఒకరోజు పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో బిల్‌గేట్స్ గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. మంత్రి నారా లోకేష్ బిల్‌గేట్స్‌కు పుష్పగుచ్చం అందించి ఘనస్వాగతం పలికారు. మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, రాష్ట్రపరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజు, కృష్ణా జిల్లా కలెక్టర్ డికె. బాలాజీ, జిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు తదితరులు బిల్‌గేట్స్‌కు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డుమార్గాన అమరావతి బయలుదేరి వెళ్ళారు. ఇదిలా ఉండగా బిల్‌గేట్స్ ప్రయాణిస్తున్న విమానం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న సమయానికి విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో పొగమంచు కారణంగా విజిబులిటీ తక్కువగా ఉండటంతో కొద్దిసేపు గాలిలో చక్కర్లు కొట్టింది. దీంతో ఉత్కంఠత నెలకొనగా కొద్దిసేపటి అనంతరం వాతావరణం అనుకూలించటంతో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది.

**వీడ్కోలు:** అమరావతి పర్యటన అనంతరం రోడ్డుమార్గాన గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న బిల్‌గేట్స్‌కు మంత్రి లోకేష్, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తదితరులు విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు. అనంతరం బిల్‌గేట్స్ ప్రత్యేక విమానంలో ఇక్కడి నుండి బయలుదేరి వెళ్ళారు.

## వైభవోపేతంగా శ్రీగంగా భవానీ సమేత మల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం

### - శ్రీస్వామి అమ్మవార్ల నామస్మరణతో మార్మోగిన బెజవాడ నగరం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: విజయవాడ నగర వీధులలో హర హర మహాదేవ... దుర్గమ్మవారికి జయహో... భక్తులు జయజయ నాదాలు చేస్తుండగా వైభవోపేతంగా శ్రీ గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల రథోత్సవం అశేష భక్తులను అనుగ్రహిస్తూ ముందుకు సాగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన రథోత్సవం సోమవారం నాడు భక్తిప్రపత్తుల మధ్య, వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య కోలాహలంగా జరిగింది. సాయంత్రం 4గంటలకు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె. సీనా నాయక్ శాస్త్రోక్తంగా కొబ్బరికాయలు కొట్టి రథయాత్రను ప్రారంభించారు. మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు, కోలాట బృందాల ప్రదర్శనల మధ్య దివ్య రథం కనకదుర్గ నగర్ నుండి బ్రాహ్మణ వీధి, పాత శివాలయం, మెయిన్ బజార్, కెనాల్ రోడ్డు మీదుగా రథం వెళ్తున్న మార్గమంతా భక్తులకు దర్శనమిస్తూ సాగింది. "హర హర మహాదేవ" శంఖారావాలతో ఆధ్యాత్మిక వాతావరణంలో రథం సెంటర్ వద్ద ఊరేగింపు పూర్తికాగా ఉత్సవ మూర్తులను తిరిగి కనకదుర్గ నగర్ మీదుగా మల్లేశ్వర స్వామి ఆలయానికి చేర్చారు. ఆలయ స్థానాచార్య వి.శివప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు, వేద పండితులు మరియు అర్చకుల వేదనాదాలు పలుకుతుండగా ఆదిదంపతులు పరమ శివుడు పార్వతీ సమేతుడై భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, వన్ టౌన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అబ్బారు శ్రీనివాసరావు, బడేటి ధర్మారావు, గూడపాటివెంకట సరోజినీ దేవి, జి.వి. నాగేశ్వరరావు, జింక లక్ష్మీదేవి, మన్నె కళావతి, మోరు శ్రావణి, పద్మావతి ఠాకూర్,



పానబాక భూలక్ష్మి ..., పెనుమత్స రాఘవరాజు, సుబ్రహ్మణ్య కుమార్ ఏలేశ్వరపు, సుకాసి సరిత, తంబళ్ళపల్లి రమాదేవి, తోటకూర వెంకట రమణారావు, తరిగొప్పుల పార్వతి, వెలగపూడి శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**కమనీయం ఆదిదంపతుల కల్యాణోత్సవం:** మహాశివరాత్రి పర్వదినాన లింగోద్భవం కాలంలో ఆదివారం రాత్రి కమనీయంగా ఆదిదంపతుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఇఓ, చైర్మన్, అధికారులు భక్తులు పాల్గొన్నారు.

**వేదోక్తంగా పూజలు:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై మహాశివరాత్రి కల్యాణోత్సవాలలో సందర్భంగా ఆలయంలో ఉదయం 8 గంటలకు మంటప పూజ, మూలమంత్ర హవనం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ. ఉదయం 9 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో "సదస్యం", సాయంత్రం 4 గంటలకు మంటపారాధన, కలశారాధన, మూలమంత్ర హవనం, బలిహరణ, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు.

**నేడు మహాశివరాత్రి మహోత్సవాల పూర్ణాహుతి:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న మహాశివరాత్రి మహోత్సవాలలో



భాగంగా మంగళవారం 17న ఆలయంలో ఉదయం 8 గంటలకు మంటప పూజ, మూల మంత్ర హవనములు, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వినియోగం. పాత యాగశాలలో ఉదయం 9 గంటలకు "పూర్ణాహుతి" నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. అనంతరం వసంతోత్సవము, దుర్గా ఘాట్ నందు కృష్ణానదిలో అవభృతోత్సవము (చక్రస్నానం), ధ్వజావరోహణంతో మహాశివరాత్రి మహోత్సవాలు పూర్తవుతాయని, భక్తజనులందరూ అధిక సంఖ్యలో ఈ పూర్ణాహుతి, ఇతర విశేష పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.



### శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి

తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సు ప్రజలందరిపై కలగాలని, అందరికీ శుభాలు కలగాలని పలువురు కాంక్షించారు. సోమవారం ఉదయం మగధీర చిత్రం విలన్ దేవ్‌గిల్, జబర్దస్త్ నటులు ఆటో రాంప్రసాద్, తన్మయి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి, శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### రేపు మే నెల ఆర్జితసేవల కోటా విడుదల

#### - ఆన్‌లైన్‌లో శ్రీవారి దర్శనాలకు టిటిడి పిలుపు



తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న మేనెలకు సంబంధించి ఆన్‌లైన్ టిక్కెట్లు ఈనెల 18వ తేదీ నుండి 24వరకు విడుదల చేయనుంది. ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న సేవా దర్శనాల కోటాలో రేపు ఉ.10గంటలకు విడుదల చేసేలా టిటిడి ఐటి విభాగం ఏర్పాట్లు చేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 18వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వ తేదీ నుండి 22వ తేదీ మధ్యాహ్నాం 12గంటల లోపు లక్కీడిప్ ద్వారా టిక్కెట్లుకు భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వ తేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 21న మధ్యాహ్నాం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వ తేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప) 750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. ఇక శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కూడా పూర్తిగా ఆన్‌లైన్‌లో 23న ఉ. 11గంటలకు విడుదల చేస్తారు. దివ్యాంగులు, వృద్ధుల కోటా 23న మ.3గంటలకు, రూ.300లు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24న ఉ.10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేయనుంది. 24న గదుల కోటా విడుదల చేస్తారు. 27న మధ్యాహ్నాం 3గంటలకు శ్రీవారి సేవా కోటా ఏప్రిల్ నెలకు విడుదలవుతుంది. భక్తులు ఈ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో మాత్రమే బుక్ చేసుకోవాలని టిటిడి కోరింది.

### ఇక రెవెన్యూశాఖలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్లు

విజయవాడ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్తప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల పరిమితులను సమర్థవంతంగా నిర్వహించడానికి తీసుకుంటున్న మార్పుల్లో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలోని ఎమ్మార్వో కార్యాలయాల్లో పని చేసే జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టు పేరును మారుస్తూ, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా ఉత్తర్వులు విడుదల చేసింది. ఉత్తర్వుల ప్రకారం, ఇప్పటికే ఈ పోస్టులో పనిచేస్తున్న ఉద్యోగులు ఇక నుంచి జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ గా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ మార్పు కారణంగా ఉద్యోగ వివరణలు, జాబ్ ప్రొఫైల్, సమర్ధతా ప్రమాణాలు స్పష్టతతో గుర్తిస్తున్నట్లు తెలిపింది. ముఖ్యంగా జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ అసిస్టెంట్‌గా నిర్వహిస్తున్న విధులు ఇప్పుడు జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా మారాయి. రెవెన్యూ శాఖలో వర్క్ లోడును సరళతరం చేయడం, పోస్టుల మధ్య స్పష్టత, ఉద్యోగుల బాధ్యతలను సులభంగా గుర్తించడం ఈ మార్పు లక్ష్యంగా ఉంది. ఇది శాఖలో పనితీరును మరింత సమర్ధవంతంగా మార్చే దిశగా పరిగణించవచ్చు.

### నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడి

విజయవాడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి: పెదపారుపూడి మండలంలో దారుణం జరిగింది. నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడి జరిగింది. బాలిక కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదనాన్న వరసయ్యే వ్యక్తే లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక కుటుంబ సభ్యులు గుర్తించారు. వారి ఫిర్యాదు మేరకు.. పెదపారుపూడి పోలీసులు చర్యలు చేపట్టారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినిల్ మీడియాకు తెలిపారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం పోలీసులు సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు.

### అగ్నివీర్ నియామకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: సైన్యంలో నియామకాల కోసం ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి నట్లు రిక్రూట్‌మెంట్ అధికారి, గుంటూరు డైరెక్టర్ కర్నల్ రజత్ సువర్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ వివిధ విభాగాల్లో నియామకాలకు ఈ నెల 13న నోటిఫికేషన్‌ను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జాయిన్ ఇండియన్‌ఆర్మీ.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లో విడు దల చేసినట్లు తెలిపారు. గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం పరిధిలోని కర్నూలు, ఎస్పీఎస్ నెల్లూరు, అనంతపురం, కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరు పతి, అన్నమయ్య, శ్రీసత్యసాయి, మార్కాపురం జిల్లాలకు చెందిన అవివాహిత యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్‌మన్ విభాగాల్లో నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు రెండు విభాగాలకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గరిష్ఠ వయోపరిమితిని 21 నుంచి 22 ఏళ్లకు పెంచినట్లు చెప్పారు. ఐటీఐ, డిప్లొమా, ఎన్‌సీసీ, అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయన్నారు.

### మార్చి 3న శ్రీవారి ఆలయం మూత

#### - ఆ రోజు ఉదయం 9గంటల నుండి దర్శనాలు రద్దు



తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వతేదీ మంగళవారం 10.30గంటలు పాటు తిరుమలేశుని ఆలయాన్ని మూసివేస్తున్నారు. ఆరోజు సాయంత్రం 3.20గంటల గంటలకు గ్రహణం ప్రారంభమై సాయంత్రం 6.47గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణసమయానికి 6గంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. మార్చి 3వ తేదీ ఉదయం చంద్రగ్రహణం ప్రభావంతో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దు చేశారు. సాయంత్రం 7.30గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8.30గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పున:ప్రారంభమవుతుంది. ఆరోజు ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధనసేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని గమనించి తిరుమల యాత్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని టిటిడి కోరింది.

## 23న తెప్పోత్సవాల ట్రయల్‌రన్



- 20నుండి మార్చి 5వరకు పుష్కరిణి స్నానాలు రద్దు
- మార్చి 3న కుమారధార ముక్కోటి
- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: ఐదురోజులపాటు జరగనున్న శ్రీవారి తెప్పోత్సవాల ట్రయల్‌రన్ ఈనెల 20వ తేదీ శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్నారు. 26వతేదీ నుండి మార్చి 2వరకు తెప్పోత్సవాలు పుష్కరిణిలో జరగనున్నందున 20వ తేదీ నుండి మార్చి 5 వరకు భక్తులకు పుష్కరిణిలో స్నానాలు టిటిడి రద్దుచేసింది. మార్చి 3వతేదీ కుమారధారతీర్థ ముక్కోటి సందర్భంగా భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాలపై సోమవారం తిరుమల పద్మావతి అతిథిభవనంలో సుధర్మ సమావేశం మందిరంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమావేశమయ్యారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, సువర్ణమ్మ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఇఇలు శ్రీనివాసరావు, సుధాకర్, సురేంద్రతో కలసి సమీక్షించారు.

వేసవి సెలవులు మొదలు కావడానికి ముందే భక్తుల తాకిడి ఎక్కువగా ఉందని, అందుకు అనుగుణంగా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశాలిచ్చారు. మార్చి 3వ తేదీ మంగళవారం కుమారధారతీర్థ ముక్కోటి వేడుకలు జరుపుకోనున్నామని, అందుకు భక్తులకు పటిష్ట భద్రత ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలన్నారు. కుమారధారతీర్థ ముక్కోటికి ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు తీర్థానికి భక్తులను అనుమతిస్తామని. అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు.

అధిక బరువు, ఆస్తమా, గుండె జబ్బుతో బాధపడేవారిని అనుమతించరని, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీమార్గంలో తీర్థానికి నడచి వెళ్ళడానికి అనుమతించబోమన్నారు. పాపవినాశనం నుండి కుమారధార తీర్థం వరకు అక్కడక్కడ భద్రత సిబ్బంది భక్తులకు సేవలందించేలా చూడాలన్నారు. భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మార్చి 3న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్లు వెంకయ్యచౌదరి తెలిపారు.

### 26నుండి తిరుమలేశుని తెప్పోత్సవాలు

ఆర్జితసేవలు రద్దు



తిరుమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు ఈనెల 26వ తేదీ నుండి ఐదురోజులు వైభవంగా జరగనున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లుతో తెప్పను తీర్చిదిద్దుతారు. తిరుమలలో శ్రీవారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి అన్ని చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేస్తుంది. ఫిబ్రవరి 26వ తేదీ గురువారం సాయంత్రం నుండి మార్చి 2వతేదీ సోమవారం వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయ స్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మూడుచుట్లు, మూడవరోజు ఐదు చుట్లు. నాలుగు, ఐదు రోజుల్లో పలురకాల అలంకరణల్లో మలయప్ప తెప్పలపై విహరిస్తారు. తొలి రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేశారు.

# సత్య ధర్మాచరణే సమాజ శాంతికి మూలం

## -రాష్ట్రపతి అవార్డు గ్రహీత పిటిజివి రంగాచార్యులు

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** సత్య ధర్మాచరణే సమాజ శాంతికి మూలమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రవచన శిరోమణి, కళాప్రపూర్ణ పాల్వంచ తిరుమల గుడిమెళ్ళ వెంకట రంగాచార్యులు(పిటిజివి రంగాచార్యులు) చెప్పారు. స్థానిక గాయంత్రీ మందిరంలో ప్రతిమాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన రాక్షస ధర్మప్రవచనాలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సత్య ధర్మాలను ఆచరించే శ్రీరాముని ఆదర్శంగా తీసుకొని ధర్మమార్గంలో అందరూ నడవాలన్నారు. తద్వారా సమాజంలో శాంతి సౌఖ్యాలు పరిఢవిల్లుతాయన్నారు. రాక్షసులు ధర్మం పాటించకపోయినా ఏ విధంగా ధర్మాలను రావణాసురునికి బోధించారో రామాయణం ద్వారా తెలుస్తుందన్నారు. ఈ విషయాలను ప్రవచనాచార్యుడు రంగాచార్యులు ప్రమాణబద్ధంగా వివరించారు. ప్రధానంగా పరదారాపహరణం(పరస్త్రీ అపహరణం) ఘోరాతి ఘోరమైన పాపమన్నారు. అందుకు ఫలితాన్ని ఈ జన్మలోనే అనుభవిస్తారన్నారు. శ్రీరాముడుపై యుద్ధం విషయంలోనూ, సీతాపహరణ విషయంలోనూ రాక్షసులు ఎన్నోమార్లు ధర్మాలను బోధించినప్పటికీ రావణాసురుడు వాటిని పెడచెవిన పెట్టాడన్నారు. అందుకు రావణుడు ఏ విధమైన ఫలితాన్ని అనుభవించారో మనకు తెలిసిన విషయమేనన్నారు. హింస ఎప్పుడూ ధర్మబద్ధంగా ఉండాలని చెప్తూ మాల్యవంతుడు, ఖరుడు, కుంభకర్ణుడు, విభీషణుడు తదితరులు చెప్పిన ధర్మసూక్ష్మాలను తమ ప్రవచనం ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఉత్తరకాండతో కలిపి రామాయణం ఏడు కాండలుగా ఉన్న



విషయాన్ని గాయత్రీ బీజాక్షరాల ప్రమాణంగా నిరూపించారు. పురాణాలను, ఇతిహాసాలను నేటి సమాజానికి తెలియజేసేందుకు ప్రతిమాసం వాణీ దరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం సంస్థ తరపున రంగాచార్యులకు ప్రవచన చూడామణి బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహాసభ గౌరవాధ్యక్షుడు కొలను మంగనాధరావు, బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధరతిలక్, పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాయుడు, వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కె శర్మ, విశ్రాంత తెలుగు పండితులు ఎం.కృష్ణకిషోర్, సూరా రామారావు, నాగలింగం గిరిధరకృష్ణకిషోర్, పరాశరం శేషుకుమారి, నారాయణం మురళీధర తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్

# గణాంకాల పుస్తకం కాదు

### ఎమ్మెల్యే రామాంజనేయులు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం ఘనంకాల పుస్తకం కాదని రాష్ట్రంలోని కోట్ల మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ అని ప్రత్తి పాడు నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మంగళవారం బడ్జెట్ పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ..రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్తు దృష్ట్యా సమగ్ర బ్లూ ప్రింట్ గా రూపుదిద్దుకున్న రూ.3,32,205 లక్షల కోట్ల బడ్జెట్ ను 20262027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ లకు దక్కిందన్నారు. రాష్ట్రానికి కావలసిన నిధుల బడ్జెట్ ను ఆర్థికశాఖ మంత్రి ఆధ్వర్యంలో మూడవసారి ప్రవేశపెట్టే అవకాశం లభించిందన్నారు.ఇది రాష్ట్ర ప్రగతి కోసం రూపొందించిన బడ్జెట్టని, రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దశదిశ చూపేవిధంగా రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలపక్షాన వాకల్తా పుచ్చుకోవలసిన ప్రతిపక్షం మాత్రం చోద్యంచూస్తూ ఉందని విమర్శించారు. వైసీపీకి చెందిన 11మంది ఎమ్మెల్యేలు నోటికి వచ్చినట్లు వారి బులుగు మిడియాలో చేసే అసత్య ప్రచారాలు మానుకోవాలని హిత వు పలికారు. వైసీపీ అధినేత మరియు ఆ పార్టీ నేతలకు దమ్ముంటే బడ్జెట్ పై చర్చలకు మేము ఎక్కడికైనా రావడానికి సిద్ధమని సవాల్ విసిరారు.చంద్రబాబు నాయుడు విజన్ ప్రకారం 2047 ద్వారా పేదరికం లేని కుటుంబాల కోసం ఆర్థిక ప్రణాళికలు సిద్ధంచేసి అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20నెలల్లో జిడిపి రేటు రూ.1.79 లక్షలు అనగా



10శాతం అధికంగా పెంచిన ఘనత దక్కిందన్నారు.వ్యవసాయ రంగంలో 7.83శాతం, పారిశ్రామిక రంగంలో 12.94శాతం ముందాంజలో ఉన్నామని వివరించారు. అభివృద్ధి పదంలో దూసుకుపోతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆర్థికశాఖ ప్రకటించిన సంగతి ప్రతిపక్షాలకు తెలియకపోవడం దురదృష్ట కరమని విచారం వ్యక్తంచేశారు.రెవెన్యూ లోటు ఉంటుందని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది వాస్తవమేనని, దీనికంటే గత వైసీపీ హయాంలో చేసిన ఆర్థిక దుర్భర మూలాన్ని పూడ్చడానికే సరిపోతుందని, ఒకపక్క ఉద్యోగుల వేతనాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి అన్నింటిని సరిచేసుకుంటూ రావాలి కాబట్టి ఆర్థిక లోటు ఉంటుందన్నారు. ఆర్థిక లోటు రూ.1000 కోట్లు తగ్గించి అనేక పరిశ్రమలను స్థాపించడానికి అనుమతులు, అవకాశాలు కోసం మూలధనాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసి అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని తెలియజే శారు. దేవతల రాజధాని అమరావతి ప్రాంతంలో మూలధనంతో అనేక పరిశ్రమలు, పోలవరం ప్రాజెక్టు పనులు చకచక పరుగులు పెడుతున్నాయని, ప్రజలకు చంద్రబాబుపై నమ్మకం, విశ్వాసం, పెరిగిందని వివరించారు. రైతాంగం, పారిశ్రామికం, మహిళాభివృద్ధి అనేది చంద్రబాబుతోనే సాధ్యం మని ప్రజలు నమ్మినట్లు చెప్పారు.వైసీపీ పాలనలో మితిమీరిన అప్పులు, దారిమల్లించిన సబ్ ప్లాన్ నిధులు, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు పారిపోవడం వంటివి మన కళ్ళతోనే చూచినట్లు గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ఉద్యోగులు రోడ్డెక్కితే నేడు వారు ప్రశాంతంగా ఉద్యోగాలు చేసుకుంటున్నారని,గ్రామీన ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు రోడ్ల మరమ్మత్తులు పూర్తిస్థాయిలో 75 శాతం పనులు పూర్తిచేశామని, మిగిలిన 25శాతం పనులు అతిత్వరలో పూర్తిచేస్తామన్నారు. వైసీపీ పాలనలో బిల్ గేట్స్ కాదు, అయన కుటుంబంలోని గుమస్తా కూడా ఏపీకి రాలేదని, కానీ చంద్రబాబు పాలనలో బిల్ గేట్స్ స్వయంగా రావడం చూస్తే అభివృద్ధి పదానికి నాంది తెలుపుతుందని పేర్కొన్నారు. ఐటి విప్లవం ద్వారా హైదరాబాద్ ను అత్యంత ధనవంతమైన రాష్ట్రంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో అమరావతి రాజధాని కూడా అత్యంత వెలుగైన రాష్ట్రంగా నిలవడం ఖాయమని, గుంటూరు ఛానల్ అభివృద్ధి కోసం నిధులు, ప్రణాళికలు సిద్ధంచేసి ఉన్నామని తెలిపారు. వర్షాభావం మూలంగా ముంపు నివారణకు పటిష్టం చేస్తున్నామని, అమరజీవి పొట్టి శ్రీరాములు జలదార ద్వారా మంచి నీటి చెరువులను శుభ్రం చేస్తామని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్రాగునీటి కోసం రాబోయే రోజుల్లో మునిసిపల్, గ్రామీణ ప్రాంత చెరువులు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ గింజపల్లి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్2026లో టాప్ పర్సంటైల్‌తో భాష్యం

### 99.99 టాప్ పర్సంటైల్ సాధించిన భాష్యం విద్యార్థి యోగ శివ సాయి శ్రీరామ్

**గుంటూరు విద్య ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** జేఈఈ మెయిన్2026 జనవరి ఫలితాలలో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఎ) సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్2026 సెషన్1 ఫలితాలలో భాష్యం విద్యార్థి నూతలపాటి యోగ శివసాయి శ్రీరామ్ 99.99 వంటి టాప్ పర్సంటైల్ తో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాపర్ గా నిలిచి చరిత్ర సృష్టించారన్నారు. సుమారు 13.5 లక్షల మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడగా భాష్యం విద్యార్థి యోగ శివసాయి శ్రీరామ్ ఉత్తమ ప్రతిభకనబరచడం భాష్యం విద్యాసంస్థలకే గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ ప్రతి ఏటా అంచనాలకందని ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఈ సంచలన విజయాలకు భాష్యం ఐఐటి ఫౌండేషన్ కరిక్యులమే కారణమన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు, అధ్యాపకులకు ఛైర్మన్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ లు అభినందనలు తెలిపారు.



## సంక్షేమ పథకాల జీవనాడి ఫార్మర్ ఐడి

### -మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు

**పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల జీవనాడి అయిన రైతన్న ఐడిని ప్రతి రైతు పొందాలని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైతు తప్పని సరిగా 11అంకెల ఫార్మర్ ఐడిని పొందాలన్నారు. ఈ ఐడిని పొందేం దుకు రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ లింక్ అయిన మొబైల్ ఫోన్‌ను తీసుకొని సమీపంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్ళాలని సూచించారు. ఈ నెలాఖరులోపు భూమి ఉన్న ప్రతి రైతు విధిగా ఫార్మర్ ఐడిని పొందాలని తెలిపారు. దీని ద్వారా రాబోయే రోజులలో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ప్రభుత్వం ద్వారా లభించే పథకాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సహాకులతో మాట్లాడి, వారికి ఆధారాలు ఇచ్చినట్లయితే ఫార్మర్ ఐడి నమోదు అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వరరావు సూచించారు.



## దేశీయ గోశాలను సందర్శించిన చిల్లపల్లి శ్రీనివాసరావు

**తాడేపల్లి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సీతానగరంలోని వేద విద్యాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ అలివేలు మంగమ్మ దేశీయ గోశాలను సోమవారం ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్,జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి



శ్రీనివాసరావు సందర్శించారు.ఈ సందర్భంగా గోశాలలోని దేశీయ ఆవులను భక్తిశ్రద్ధలతో దర్శించి,గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గోసంరక్షణ,గోసేవ ప్రాముఖ్యతపై మాట్లాడిన ఆయన,భారతీయ సాంప్రదాయాల్లో గోమాతకు ఉన్న విశిష్టస్థానం ఎంతో గొప్పదని తెలిపారు.దేశీయ గోశాలలను సంరక్షించడం ద్వారా ప్రకృతి సమతుల్యత,ఆరోగ్య పరిరక్షణ,సాంస్కృతిక విలువల పరిరక్షణ సాధ్యమవుతుందని, లాంటి సేవ కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## రూ.17.30లక్షల ఆదాయం

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి, వడ్లమూడి(క్వారీ)లో వేంచేసియున్న శ్రీ



బాలకోటేశ్వరస్వామివారికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రూ.17.30లక్షల ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి బి.నరసింహారావు తెలిపారు. భక్తులు స్వామివారికి హుండీలలో సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.6,03,208, వివిధ సేవా టిక్కెట్ల ద్వారా రూ.7,40 ,500, కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాల ద్వారా రూ.2.15 లక్షలు, కొబ్బరి చిప్పల ద్వారా రూ.80వేలు, గ్యాస్ స్టౌవ్‌ల ద్వారా రూ.34,500లు, డొనేషన్ల ద్వారా రూ.57,390 వచ్చాయన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది రూ.1.3లక్షలు ఆదాయం అదనంగా వచ్చినట్లు చెప్పారు. తిరునాళ్ళమహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించిన ప్రతి ఒక్కరికి కార్యనిర్వహణాధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## శివరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న చిల్లపల్లి

తాడేపల్లి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : మండల పరిధిలోని సీతానగరంలోని శ్రీపార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన శ్రీ పార్వతీ



సమేత సోమేశ్వరస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం త్రయాహ్నిక దీక్షా పూర్వకంగా ఆలయ వార్షిక ఉభయ దాతలు,తాడేపల్లి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు,అంబటి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్,జ నసేన పార్టీ మంగళగిరి నియోజక వర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు హాజరై ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... మహాశివరాత్రి వంటి పవిత్ర పర్వదినాల్లో భక్తి,సేవ,సమాజ హితం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలి. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సద్భావన,ఐక్యతను పెంపొందిస్తాయన్నారు.ఆలయ అభివృద్ధి,ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలి,భక్తులకు అన్న ప్రసాదం అందించడం గొప్ప పుణ్యకార్యం. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది విజయవంతంగా నిర్వహించిన నిర్వాహ కులకు, దాతలకు,స్వచ్ఛంద సేవకులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ స్వామివారి ఆశీస్సులు వారికి వారి కుటుంబాలకు, ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,జనసేన పార్టీ రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల,వార్డు, గ్రామాల నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు ,భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెదపాలెంలో కెఎల్‌యు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

తాడేపల్లి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : పెదపాలెం గ్రామంలో కెఎల్‌యు సిఎస్ఈ-2 ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రత్యేక శిబిరం ప్రారంభించినట్లు ఎన్ఎస్ఎస్



ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ నాగమణి తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.పథకం వివరాలు,అర్హత,కావాల్సి న పత్రాలు, దరఖాస్తు విధానం వివరించినట్లు విభాగాధిపతి డాక్టర్ బి.తిరుపతిరెడ్డి వివరించారు.అధ్యాపకులు బి.జోనాథన్,ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ శిబిరాన్ని పర్యవేక్షించగా డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,గ్రామ సర్పంచ్ పి.కృష్ణప్రసాద్,కార్యదర్శి సాయి కృష్ణ సహకారం అందించడంతో పాటు సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు అభినందించారు.

## ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్-ధన్ యోజనపై అవగాహన

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** అసంఘటిత రంగ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక స్వచ్ఛంద మరియు సహకార పెన్షన్ పథకం ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ యోజన పథకమని గుంటూరు మూడవ సర్కిల్ కార్మిక సహాయాధికారి జి.నాగరాజు పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలంలోని యనమదల గ్రామంలో మంగళవారం ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు కార్మిక సహాయాధికారి నాగరాజు మాట్లాడుతూ..18 40 ఏళ్ల వయస్సు ఉండి నెలకు రూ. 15,000 కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులని, లబ్ధిదారులు వయసును బట్టి నెలకు రూ.55 200ల వరకు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం కూడా అదే మొత్తాన్ని జమ చేస్తుందని వివరించారు. లబ్ధిదారునికి 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.3,000 పెన్షన్ లభిస్తుందని తెలియజేశారు. అసంఘటిత రంగాలలో పని చేస్తున్న స్ట్రీట్ వెండర్స్, డొమెస్టిక్ వర్కర్లు, నిర్మాణ కార్మికులు, చిన్న రైతులు, వీధి వ్యాపారులు, బరువులు మోసే వారు, వివిధ రంగాల్లో మేస్త్రులు, చెప్పులు కుట్టేవారు, చెత్త ఏరుకునేవారు, ఇళ్లల్లో పనులు చేసేవారు, రిక్షా తొక్కుకునేవారు, కూలీలు, వ్యవసాయ కూలీలు, చేనేత కార్మికులు, తోలుపని చేసేవారు, మొదలైనవారికి వృద్ధాప్యంలో సామాజిక భద్రత మరియు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని చెప్పారు.18 నుండి 40 సంవత్సరాల లోపు వయస్సు, నెలకు రూ.15,000 లేదా అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న వారు, ఈపిఎఫ్ఓ, ఈఎస్ఐసి లేదాఎన్పిఎస్ సభ్యులు కాకుండా ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు అనర్హులన్నారు.60 ఏళ్ల వయస్సు తర్వాత నెలవారీ కనీస పెన్షన్ రూ.3,000.అర్జీదారుడు మరణిస్తే, జీవిత భాగస్వామికి 50శాతం పెన్షన్ (రూ.1,500) కుటుంబ పెన్షన్‌గా లభిస్తుందని పేర్కొన్నారు. ఇది 50:50 నిష్పత్తిలో ఉంటుందని, అంటే కార్మికుడు జమ చేసే మొత్తానికి సమానమైన వాటాను కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుందని వివరించారు.సమీపంలోని సాధారణ సేవా కేంద్రాల ద్వారా, లేదా **https://maandhan.in** పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చానారు.ఆధార్ కార్డ్, పొదుపు బ్యాంకు ఖాతా లేదా జన్ ధన్



ఖాతా, మొబైల్ నంబర్ తదితర ధృవప త్రాలు అవసరమని తెలిపారు.ఈ పథకం ద్వారా అసంఘటిత రంగంలోని కార్మికులు వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు. ఈ పథకంలో చేరేందుకు వయసు 18 నుండి 40 సంవత్సరాలు ఉండాలని,ఒకసారి ఈ పథకం తీసుకున్న తర్వాత 60 ఏళ్ల వరకు డబ్బులు చెల్లించాలని చెప్పారు.18 ఏళ్ల నుండి ఎంత తక్కువ వయసులో ఈ పథకంలో చేరితే అంత తక్కువ మొత్తంలో వాయిదాలు చెల్లించే అవకాశం లభిస్తుందని వివరించారు. ఈ పథకాన్ని మధ్యలో ఆపేస్తే నష్టపోయేది ఏమీ లేదని, ఒక వ్యక్తి ఈ పథకంలో చేరిన తర్వాత ఏదైనా సంస్థలో ఫుల్ టైం ఉద్యోగం వస్తే కనీసం మూడు సంవత్సరాలు ఆ రంగంలోనే ఉన్న అతడి ఖాతా యాక్టివ్గానే ఉంటుందని తెలిపారు. కాకపోతే ప్రభుత్వం ఇచ్చే 50 శాతం వాటా ఆగిపోతుందని, మీరు ఈ స్కీమును కొనసాగించాలనుకుంటే పూర్తి డబ్బు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అప్పుడు 60 ఏళ్ల తర్వాత మీరు వడ్డీతో పాటు మీ డబ్బును తిరిగి తీసుకోవడానికి అవకాశం ఉంతుందని, ఒకవేళ మీరు వికలాంగులు అయితే లేదా ఏదైనా కారణము వల్ల డబ్బులు కట్టలేకపోతే ఐదు సంవత్సరాలు డబ్బులు కట్టిన తర్వాత మీరు ఈ స్కీమును ఆపేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అప్పుడు మీరు కట్టిన డబ్బు వడ్డీతోపాటు ప్రభుత్వం అందజేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రత్తి పాడు బిజెపి అధ్యక్షులు కె.దత్త ప్రసాద్, గ్రామంలోని అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు.

## దామోదర సంజీవయ్య సేవలు ఎనలేనివి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ..ఎన్డీఎస్ఎస్ (నవ్యాంధ్ర దాసు సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రివర్యులు దామోదర్ సంజీవయ్య 105వ జయంతి వేడుకలు జరిగాయి.గుంటూరులోని అడపా బజార్లో గల ఎన్.డి.ఎస్ ఎస్ రాష్ట్ర కార్యాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడు కలలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్డీ.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మెండెం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు దామోదర సంజీవయ్య దళితుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, 60 లక్షల ఎకరాల బంజర భూముల్ని ఎస్సీ,ఎస్టీ, బీసీలకు అన్ని వర్గాలకు పంచిపెట్టిన వ్యక్తి ,ఏఐసిసి అధ్యక్షుడిగా రెండుసార్లు ఏకగ్రీవమైన వ్యక్తి, పింఛనుకు ఆద్యుడు, క్రియాశీల రాజకీయాల్లో అత్యున్నతమైన పదవులు చేసిన మహోన్నత వ్యక్తి అని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చెవుల.కోటి రామాంజనేయులు, ఉద్యోగ సంఘ నాయకులు నేలటూరి రవీంద్ర బాబు, నామాల దామోదర్, మెండెం ఈశ్వరరావు, పొత్తూరి చెన్నకేశవులు, చెవులు నాగరాజు,చింతా రవికుమార్, మెండెం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు..

## అబాకాస్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన శ్రీ వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14వ తేదీ శనివారం విజయవాడ అశోక్ నగర్ లోని మనం కళ్యాణ వేదిక నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ కాంపిటీషన్ రాజీవ్ గాంధీ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర పబ్లిక్



స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు స్కూల్ డైరెక్టర్ బత్తిన మల్లికార్జున రావు తెలిపారు. ఈ కాంపిటీషన్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2000 ల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ లెవెల్ స్టేట్ కాంపిటీషన్లో 3వ తరగతి చదువుతున ధనావత్ లాస్య భాయ్ కి రైజింగ్ స్టార్ బహుమతి రాగా, సీనియర్ లెవెల్ విజువలైజేషన్ కాంపిటీషన్ లో 5వ తరగతి చదువుతున చల్ల నందినీ కి రైజింగ్ స్టార్ బహుమతి కైవసం చేసుకున్నారు. గతంలో డిసెంబర్ 7వ తేదీ 2025 న గుంటూరు జోనల్ స్థాయి అబాకస్ కాంపిటీషన్లో ధనావత్ లాస్య భాయ్ కి ప్రథమ స్థానం రాగా సీనియర్ లెవెల్ విజువలైజేషన్ కాంపిటీషన్లో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి కాంపిటీషన్ కి ఎంపికయ్యారు.

## బడ్జెట్ ప్రతిపాదనలు రాష్ట్ర అభ్యున్నతికి ఉపయోగపడతాయని ఊహించలేం..ఆశించలేం...

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త ::** భారీ అప్పులతో ముచ్చటగా మూడోసారి రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు రాష్ట్రాన్ని కాసేపు గాల్లో తేల్చడానికి తప్ప అభివృద్ధికి,అభ్యున్నతికి ఉపయోగపడతాయని ఊహించలేము, ఆశించలేమని అవగాహన సంస్థ సభ్యులు రాష్ట్ర బడ్జెట్ పై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో మాట్లాడుతూ అభిప్రాయ పడ్డారు. అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన చర్చలో



న్యాయవాది, విశ్లేషకులు అవధానుల హరి మాట్లాడుతూ రాష్ట్రం ముందున్న సవాళ్ళకు ప్రభుత్వ పెద్దల ఆశలకు మధ్య ఊగిసలాటకు పక్కా నిదర్శనంగా ఈ బడ్జెట్ నిలిచిపోయిందన్నారు.రూ.3,32,205కోట్ల ఈ భారీ బడ్జెట్ వివిధ రంగాలకు కేటాయింపులు చేసినట్లు కనిపిస్తున్నా ఆచరణలో అసాధ్యమనే చెప్పాలన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుడికి పన్నుల భారం తప్పదనే విషయాన్ని స్పష్టంచేస్తుందన్నారు.అప్పులు తెచ్చి వడ్డీలు కట్టే దౌర్భాగ్యం ఆర్థిక స్థితిని ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుందన్నారు.ఈ బడ్జెట్ మొత్తం మీద అంకెల గారడీగానే ఉందన్నారు.చర్చలో విశ్రాంత ఇంజనీర్ సదాశివమ్, ఘనశ్యామా చార్యులు,వి.సాయిబాబు,మురళీధర్,వెంకటరత్నం,తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీల్లో ప్రథమ స్థానం పొందిన ఆవు

**కొల్లిపర, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):** రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీల్లో మండల కేంద్రం కొల్లిపరకు చెందిన జొన్నల శివారెడ్డికి చెందిన ఆవు ప్రథమ స్థానంలో నిలిచింది. మహాశివరాత్రి పర్వదినం పురస్క రించుకుని, ఒంగోలు గోజాతి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో, గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు న వీ ఎ వ ం లో ని కిలారి బ్రదర్స్ గ్రౌండ్లో రాష్ట్ర స్థాయి ఆవుల అందాల పోటీలు నిర్వహించారు. ఒంగోలు జాతి ఆవు పెయ్యల అందాల పోటీలు పాలపళ్ళ విభాగంలో జొన్నల శివారెడ్డికి చెందిన ఆవు పెయ్యి పాల్గొనడంతో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఒంగోలు గోజాతి సంక్షేమ సంఘం సభ్యులు,జొన్నల శివారెడ్డికి 15వేల రూపాయలు నగదు బహుమతిగా అందజేశారు.



## నులి పురుగు నివారణ గోడపత్రిక ఆవిష్కరించిన అధికారులు

**కొల్లిపర, ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):** జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా, సోమవారం కొల్లిపర మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఎంపీడీవో విజయలక్ష్మి మ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగులు ఏర్పడటానికి కారణం రక్తహీనత పౌష్టికాహార లోపం వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వంటి అంశాలు ముడిపడి ఉంటాయని వీటి నివారణకై ప్రతి ఏడాది రెండు పర్యాయాలు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మండల వైద్యాధికారి నేహ



మాట్లాడుతూ కొల్లిపర మండల పరిధిలో 460 మంది చిన్నారులకు నులి పురుగు నివారణ మందులు పంపిణీ చేయాల్సి ఉందని ఫిబ్రవరి 17వ తేదీ మంగళవారం నుండి ఒక సంవత్సరం పైబడి 19 సంవత్సరాలు లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు, తల్లిదండ్రులు తమ విధిగా పిల్లలను ఈ నులిపురుగు నివారణ మందులు వేయించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజేష్,మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీ లత, ఆరోగ్య విస్తరణాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కనులపండువగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య కళ్యాణం

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల సోమవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవిగా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం 5.00 లకు





సుప్రభాతసేవ, మహా హారతులతో మె దలై శ్రీ స్వామి వారికి మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములను శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు నంది వాహనముపై మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామోత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.మహాశివరాత్రి ఆదివారము రాత్రి 10.30 లకు లింగోద్భవకాలమున స్వామ వారికి ఏకాదశ ద్రవ్యములతో విశేష రుద్రాభిషేకము చేసినారు. ధూళిపాళ్ల నరేంద్రకుమార్ శాసనసభ్యుల వారి కుటుంబ సభ్యులు లింగోద్భవకాల అభిషేకమునకు హాజరైనారు. 12.00 లకు గజవాహనము పై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున 2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరిగింది. ఆలయ పునః నిర్మాణ దాతలు శ్రీ కొల్లిపర వంశీకులు వారిచే అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించారని ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణమునకు హాజరైనారు. కళ్యాణము అనంతరము భక్తులకు ఉచితముగా లడ్డు ప్రసాదము, శ్రీ స్వామి వారి కళ్యాణ అక్షింతలు భక్తులకు అందజేసినారు. మంగవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారములో భక్తులను అనుగ్రహించెదరని తెలిపినారు. బ్రహ్మోత్సవములలో భాగముగా మంగళవారము సాయంత్రం 4.00 లకు శ్రీ స్వామి వారి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము పంచ



వాద్యములు, విశేష వేషధారణలతో విద్యుత్ దీపాలతో అత్యంత వైభవముగా జరుగునని తెలిపినారు అలాగే బుధవారము మధ్యాహ్నం 4.00 నుండి శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహకారముతో నిర్వహించబడునని అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవము, తెప్పోత్సములో పాల్గొన్ని జయప్రదం చేయవలసినదిగా ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.



# కమనీయం..శివ కళ్యాణం..

### -పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు
### -భక్తిపారవశ్యాన్ని నింపిన మహాశివరాత్రి వేడుక

పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామి దేవాలయం ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ



కాశీవిశ్వేశ్వరస్వామివారి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పుర్కరించుకొని ఆదివారం రాత్రి కళ్యాణోత్సవం నిర్వహించారు. తొలుత స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించిన అనంతరం శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామివారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపైకి వేంచేపు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇక్కడ జరిగిన మహాశివరాత్రి వేడుకలు భక్తుల్లో భక్తిపారవశ్యాన్ని నింపాయి. కమనీయం.....కళ్యాణం చూతము రారండి అంటూ భక్తులు దేవాలయానికి వచ్చి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అర్చకస్వాములు మామిళ్ళపల్లి గురుమూర్తి, నాగలింగం యోగనాథశాస్త్రి తదితరులు కళ్యాణోత్సవానికి సంబంధించిన క్రతవును నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ధర్మకర్తల మండలి సభ్యులు నేతృత్వంలో దేవాలయం సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# అన్ని కోర్సుల్లో ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు

### - అవకాశాలపై వీసి గంగాధరరావు ప్రత్యేక శ్రద్ధ - ప్లేస్‌మెంట్‌పై త్వరలో అధికారులతో భేటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త: రాజధాని అమరావతిలో ప్రభుత్వ యూనివర్సిటీగా ఉన్న ఏఎన్‌యులో విద్యార్థుల భవిష్యత్‌కు పెద్దపీట వేయడం ప్రథమ కర్తవ్యమని వీసి ఆచార్య కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు. పీజీ, బి.టెక్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్, స్పోర్ట్ కళాశాలల్లో విద్యార్థులకు ఉద్యోగాల కల్పనపై వీసి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విద్యార్థి ఏకోర్సు చేసిన దానికి తగిన ఉద్యోగం కల్పించేందుకు వర్సిటీ సన్నాహాలు మొదలుపెట్టడం గమనార్హం. ముఖ్యంగా ఆర్ట్స్ కోర్సుల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి డాక్టర్ అంబేద్కర్ లైబ్రరీలో ప్రత్యేకంగా ఉన్న కాంపిటేటివ్ సెల్‌ను బలోపేతం చేయనున్నారు. క్రీడా విద్యార్థులకు వివిధ స్కూల్స్, కళాశాలల్లో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అలాగే గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రిక్రూట్ చేసిన డిఎస్‌సి ద్వారా ఏఎన్‌యులో చాలా మంది విద్యార్థులు టీచర్లుగా ఉద్యోగాలు పొందారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో కూడా వర్సిటీ విద్యార్థులు మెరిశారు. ఇలా టెక్నాలజీ, ఫార్మశీ కోర్సులు మాత్రమే కాకుండా ఆర్ట్స్ కోర్సుల వారికీ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు వస్తున్నాయని వీసి పేర్కొన్నారు. ఉద్యోగాలు కల్పించే వాతావరణం వర్సిటీలో నెలకొందని పేర్కొన్నారు. గడిచిన కొన్నేళ్ళుగా విద్యార్థులు ఏదో ఒక ఉద్యోగంలో ప్రతిభ చూపి జీవితంలో స్థిరపడుతున్నారని వివరించారు. ఈక్రమంలో అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి, వారి ద్వారా విభాగాధిపతుల సమావేశం నిర్వహించి విద్యార్థుల డేటాను స్వీకరించే ఏర్పాట్లు చేస్తామన్నారు. తద్వారా విద్యార్థికి ఉన్న నైపుణ్యాల ప్రకారం ఉద్యోగ అవకాశం కల్పించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సైన్స్ విద్యార్థులకు కూడా ఆయా కంపెనీలు క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహించేందుకు వస్తున్నట్లు సమాచారం ఇస్తున్నారని పేర్కొన్నారు. క్యాంపస్ డ్రైవ్‌లు విభాగాల వారీగా చేయాలా లేదా కళాశాలల వారీగా చేయాలా అనేది చర్చల దశలో ఉందన్నారు. ఈ ఏడాది అన్ని కోర్సుల వీరికి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. చాలా విభాగాల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల వివరాలు కూడా సేకరిస్తున్నట్లు వీసి వెల్లడించారు. విభాగాధిపతులకు కొన్ని లక్ష్యాలు నిర్దేశించి దానికి అనుగుణంగా విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. చాలా మంది విభాగాధిపతులకు, అధ్యాపకులకు తెలిసిన ఆయా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లయితే వారి నుంచి తగు సమాచారం తెప్పించుకుని క్యాంపస్ డ్రైవ్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.



**ఇంజనీరింగ్‌లో బోట్ ఏర్పాటు**

బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్ ట్రైనింగ్ (బోట్) ను వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం అనుబందంగా ఉంది. ఇందులో విద్యార్థులకు అవసరమైన ఎంప్లాయిబులిటీ ట్రైనింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, కమ్యూనికేషన్ స్కిల్, సాఫ్ట్ స్కిల్స్‌తో పాటు విద్యార్థులు ఇంటర్వ్యూలకు ఎలా ప్రిపేర్ అవ్వాలి అనే శిక్షణ, సూచనలు, సలహాలు ఇస్తుంది. అలాగే త్వరలో హై ఫెర్ఫామెన్స్ ఎన్‌విడియా జిపియు కంప్యూటర్‌ను కొనుగోలు చేయనున్నారు. ఇది ఏఐ, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ కంప్యూటింగ్‌లో అతి తక్కువ సమయంలో బెస్ట్ ఫలితాలు ఇస్తుంది. అలాగే కొన్ని నెలల్లో టెక్నాలజీ హబ్ (రూసా ప్రాజెక్ట్ ) అందుబాటులోకి రానుంది.

# చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి

### పోలీసు అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీసు అధికారులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. సోమవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల



వారి కార్యాలయంలో నియోజకవర్గంలోని పోలీసు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏడాది కాలంలో గుంటూరు నగరంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ వంటి అంశాలపై వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో మసీదుల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. బస్టాండ్ ప్రాంతంలో పిక్ పాకెటింగ్, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు.

త్వరలో కొత్తపేట పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టబోతున్నామని వెల్లడించారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపాలని, ఎక్కడైనా గంజాయిని ప్రోత్సహించినా సేవించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని సూచించారు. రోడ్ల పక్కన ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా ఉండే వాహనాలను నియంత్రించాలన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. లాడ్జిలలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని సూచించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా ఆలకించాలని చెప్పారు. పోలీసులకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని, సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**పవన్ కుమార్ కు ఎమ్మెల్యే నసీర్ అభినందనలు**

ఈ నెల 4 నుంచి 8 తేదీలలో ఢిల్లీలో జరిగిన ఓపెన్ ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కాంపిటేషన్ 2026లో గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత గుంటూరుకి చెందిన చెన్న పవన్ కుమార్ 2వ స్థానం సాధించి సిల్వర్ మెడల్, 200 యూఎస్ డాలర్ నగదు బహుమతి గెలుపొందారు. చెన్న పవన్ కుమార్ కు సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పవన్ కుమార్ ను సన్మానించి అభినందించారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. పవన్ కుమార్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# భద్రతా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** ఇండియన్ ఆర్మీ వారి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం అర్ధరాత్రి నుండి ప్రారంభం కానున్నఅగ్నివీర్" ఎంపికల ప్రక్రియ నేపథ్యంలో,




గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు విస్తృత భద్రతా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు మంగళగిరి రూరల్ సీఐ ఏ.వి. బ్రహ్మం తెలిపారు.మంగళగిరి రూరల్ ఎస్సై వెంకట్ ఆధ్వర్యంలో ఈ భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని, యూనివర్సిటీ ప్రాంగణం చుట్టూ సమగ్ర ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రవేశ ద్వారాల వద్ద అభ్యర్థులను తనిఖీ చేయడానికి మెటల్ డిటెక్టర్లను వినియోగిస్తున్నామని, ఎటువంటి అవాంచనీయ



సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని తెలిపారు.అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ కేడింగ్ ఏర్పాటుతో క్యూలైన్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు.వైద్య సదుపాయాలు,తాగునీటి ఏర్పాట్లపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని, అవసరమైన సదుపాయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు, అభ్యర్థులు,వారితో పాటు వచ్చే తల్లిదండ్రులు, బంధువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, శాంతి భద్రతలను కాపాడుతూ ఎంపికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అభ్యర్థులు సమయానికి హాజరై, పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని గుంటూరు జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భద్రతా ఏర్పాట్లు పరిశీల

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉండవల్లి గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం **Bill Melinda Gates Foundation** సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక"సంజీవని ప్రాజెక్ట్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా, కార్యక్రమ ప్రాంగణంలో చేపట్టిన భద్రతా,బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సమగ్రంగా సమీక్షించారు. అదనపు ఎస్పీ (లా ఆర్డర్) ఏ.టి.వి. రవి కుమార్, నార్త్ డీఎస్పీ మురళీ కృష్ణ,ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ1 అలహరి శ్రీనివాస్, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, మంగళగిరి రూరల్ సీఐ ఏ.వి. బ్రహ్మం తదితర అధికారులు పాల్గొన్నారు.సభా వేదిక, ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన భద్రతా వలయం, వీవీఐపీ,వీఐపీ రాకపోకల మార్గాలు, రూట్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు వంటి అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.వీవీఐపీ, వీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అలాగే భద్రతా విధులు నిర్వహించే సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.కార్యక్రమం పూర్తయ్యేంత వరకు విధుల్లో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, భద్రతా పరిరక్షణలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అత్యంత వైభవంగా శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి వారి వార్షిక తిరునాళ్ల

**కొల్లిపర,ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):** మండల కేంద్రం కొల్లిపర లోవేంచేసిన శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి వారి వార్షిక తిరునాళ్ళ సోమవారం రాత్రి అత్యంత వైభవముగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు తొలుత శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు అర్చకులు ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం భక్తుల చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వాహనంపై ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఇదే విధంగా మండలంలోని శివలూరు, దావులూరు, హనుమాన్ పాలెం అత్తోట, మున్నంగి,తూములూరు తదితర గ్రామాల శివాలయాల్లో అర్చకులు, ప్రజలు అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# యాచకుడు మృతి

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** :భిక్షాటన చేసుకుంటూ జీవనం కొనసాగించే 45 సంవత్సరాల వ్యక్తి సోమవారం మృతి చెందాడు. నగరంపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నగరంపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని పునీత ఆంథోనీ చర్చ్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు తెలియజేశారు. ఆ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు నగరంపాలెం సిఐ ఫోన్ నెంబర్ 8688831336 తెలియపర్చగలరని సిఐ కోరారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై ఈగల్ టీం అవగాహన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** ఏఎన్‌యు ఫార్మశీ కళాశాల విద్యార్థులకు సోమవారం ఈగల్ టీం మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈగల్ టీం



గుంటూరు జిల్లా ఎస్ఐ సునీల్‌బాబు విద్యార్థులతో మాట్లాడారు. యువత తెలిసో తెలియకో మాదక ద్రవ్యాలకు బానిసలౌతున్నారని వాటిని అరికట్టాలన్నారు. మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్ లలో ఈగల్‌యాప్1972ను సబ్‌స్క్రైబ్ చేయించారు. సుమారు 80మంది విద్యార్థులు ఈ యాప్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.తేజోమూర్తి, సిఎస్‌ఆర్ డైరెక్టర్ డా. బి.బబిత, సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం.వెంకటరమణ, ఫార్మశీ కళాశాల అధ్యాపకులు డా. కె.యి.ప్రవల్లిక, ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# కొల్లిపర లో వీధికుక్కల స్వైర విహారం

### పలువురిపై దాడిచేసిన వైనం

**కొల్లిపర,ఫిబ్రవరి 16(ప్రభాతవార్త ):** మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.దీంతో రోడ్లపై తిరగాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సోమవారం మండల కేంద్రమైన కొల్లిపరలో ఆరెమండ నాగమణి,కొల్లిపర బుజ్జమ్మ,పెద్ద శివయ్య తో



పాటుగా పలువురిని వీధి కుక్కలు గాయపరచడంతో,వారిని వైద్యనిమిత్తం,స్థానికులు వెంటనే సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. కాగా వీధికుక్కల సమస్యపై గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని, గతంలో కూడా పలువురు కుక్కకాటులకు గురైతే,గ్రామ పంచాయతీ అధికారుల్లో ఎటువంటి చలనం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన కొల్లిపర తో పాటు వల్లభాపురం, మున్నంగి,దావులూరు పాలెం, తూములూరు, అత్తోట చక్రాయపాలెం వంటి పలు గ్రామాల్లో ఈ వీధికుక్కల బెడద ఎక్కువగా ఉందని, పిల్లలు మహిళలు వృద్ధులు రోడ్లపైకి రావాలంటే భయపడుతున్నారని అధికారులు గానీ పంచాయతీ కార్యదర్శి గాని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవట్లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా వీధి కుక్కల బెడదను నివారించుటకు, అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# తిరువూరులో 21వ రోజు డ్రగ్స్‌పై దండయాత్ర

**తిరువూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో 21వ రోజు డ్రగ్స్ పై దండయాత్రలో మహిళా పోలీసులు పట్టణంలో చేపట్టిన సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికిన విద్యార్థులు పట్టణ ప్రజలు యువత డ్రగ్స్ బారిన



పడకుండా వారిలో చైతన్యం కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు జిల్లా వ్యాప్తంగా 510 కిలో మీటర్ల మేర శ్రీకారం చుట్టగా ఇప్పటికే సుమారు 300 కి.మీ మేర పూర్తయింది.

# అంతర్జాతీయ ఎస్‌ఏ రైటింగ్ పోటీల్లో పిఏయస్ కళాశాల విద్యార్థుల సత్తా

**పెదనందిపాడు, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త) :** 2025 నవంబర్ మరియు డిసెంబర్ నెలలలో హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ మరియు శ్రీరామచంద్ర మిషన్ గుంటూరు వారు ది కామన్ వెల్త్ గ్లోబల్ ఫౌండేషన్ వారి సహకారంతో ఇంటర్నేషనల్ వైడ్ స్టూడెంట్స్ కి ఆన్లైన్ ఎస్.ఏ రైటింగ్ కాంపిటీషన్



నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఏఎస్ కళాశాలకు చెందిన 101 మంది కళాశాల ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు "ఇండివిడ్యువల్ ఎవల్యూషన్ ఇజ్ నాట్ పాజిబుల్ వితౌట్ ది సపోర్ట్ ఆఫ్ అదర్స్" అనే అంశము మీద, అలాగే డిగ్రీ విద్యార్థులకు "బీయింగ్ ఇన్ ట్యూన్ విత్ నేచర్ ఈజ్ ఏ ప్రీ రిక్విసైట్ ఫర్ హ్యూమన్ ఎవాల్యూషన్" అనే అంశాల మీద ఎస్.ఏ రైటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కంపిటేషన్ లో పాల్గొన్న కళాశాల ఫస్ట్ బీ.ఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థి జి ప్రభాస్ నేషనల్ వైడ్ 4వ స్థానంలో నిలిచారు. అలాగే సెకండ్ బీ.కామ్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని జి శివ లక్ష్మి కళాశాల ఫస్ట్ పేస్ సాధించగా, సీనియర్ ఇంటర్మీడియట్ సీఈసీ కి చెందిన జి అమ్ములు సెకండ్ ప్లేస్, సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ కి చెందిన ఏం. మేఘన థర్డ్ ప్లేస్ సాధించినారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని విద్యార్థులకు నేడు కళాశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రతినిధులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి వీర రాఘవయ్య . అధ్యాపకుల సమక్షంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను, మెరిట్ సర్టిఫికెట్లను, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ ఎస్.ఏ రైటింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ , కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ . విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య ,ట్రెజరర్ లావు ఆదిశేషయ్య జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ , వైస్ ప్రెసిడెంట్ మండడి చలపతిరావు, గవర్నమెంట్ బాడీ సభ్యులు నర్రా వీరయ్య మరియు కమిటీ మెంబర్స్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# డ్రగ్స్‌పై దండయాత్ర సైకిల్‌ర్యాలీలు పోలీసుల వృధా ప్రయాస : తిరువూరు మైలవరం నియోజకవర్గ ప్రజలు ఆవేదన

**ఎ కొండూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో సైకిల్ ర్యాలీలో భాగంగా పోలీసులు నిర్వహించిన ర్యాలీలో 10ఏళ్ల విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం ర్యాలీలో భారీ ఎత్తున పటాసులు బాంబులు పేల్చడం ఆ ర్యాలీలో భాగంగా బాబా దర్బార్ వద్ద పేల్చిన టపాసులు, బాంబులు పేలి ప్రమాదవశాత్తు ఎఎంటికె దర్బార్ పీఠాధిపతి ఎడమ కాలుకు తీవ్ర గాయంకావడం పట్ల గ్రామ ప్రజలు బాబా వారి భక్తులు పోలీసుల తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ఇదే ర్యాలీలో డప్పు వాయిద్యాలు తీన్‌మార్ డిజె సౌండ్ బాక్సులతో గ్రామాన్ని హోరెత్తించడంతో వివిధ రకాల రుగ్మతలు గుండెజబ్బు బిపి షుగర్ వ్యాధిగ్రస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ర్యాలీలో టపాసులు విచ్చలవిడిగా కాల్చడం డిజె సౌండ్ బాక్సులు వినియోగించడాన్ని నిషేధించాల్సిన పోలీసులే ఈ విధంగా నిర్వహించడం పట్ల గ్రామ ప్రజలు వివిధ రకాల రోగులు పోలీసుల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ డ్రగ్స్‌పై దండయాత్ర ర్యాలీ అవగాహన సదస్సుల వల్ల మత్తు పదార్థాలు వినియోగించే వారిపై ఎటువంటి ప్రభావం చూపదని అసలు గంజాయి తోటలను గంజాయి అక్రమ రవాణా చేసే వ్యక్తుల పట్ల పోలీసులు విధి నిర్వాహణలో అంకితభావంతో పనిచేస్తే ఈ గంజాయి పెంపకం, విక్రయాలకు అడ్డుకట్ట వేయవచ్చని కాని కొందరు పోలీసులే ఈ గంజాయి మత్తును ప్రోత్సహించడం వెనుక వీరి ఆగడాలు నానాటికి పెచ్చు మీరుతున్నాయని పలువురు ఆరోపించారు. ఇకనైనా తిరువూరు, మైలవరం నియోజక వర్గాల్లో ఉన్న గంజాయి అక్రమ విక్రయాలపై పోలీసులు గట్టి నిఘా ఉంచి విశాఖ తదితర ప్రాంతాల నుండి అక్రమ రవాణా చేసే వారిని వెంటనే పట్టుకుని శిక్షించాలని లేని పక్షంలో ఈ గంజాయి డ్రగ్స్ మత్తుపై ఎన్ని అవగాహన ర్యాలీలు దండయాత్రలు చేసినా పోలీసుల చర్య వృదా ప్రయాస తప్ప ఒనగూడే ప్రయోజనం ఏమీ లేదని తిరువూరు మైలవరం నియోజక వర్గాల ప్రజలు అవేదన చెందుతున్నారు.

16-2pg10 12 GNT_16-2pg10.qxd 16/Feb/26 11:07 PM Page 1






# ఇషాన్ మ్యాచ్ ఫిక్సింగ్

**ఢిల్లీ:** టీమిండియా డైనమైట్ ఇషాన్ కిషన్ త్వరలో ఓ ఇంటివాడుకానున్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో దుమ్మురేపుతున్న కిషన్... టోర్నీ ముగిశాక ప్రేయసి అదితి హుండియాతో కలిసి పెళ్లి పీట లెక్కబోతున్నాడుడు. ఇషాన్ తాత అనురాగ్ పాండే ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. ఇషాన్ ఎవరిని చేసుకున్నా అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇప్పటికే ఇషాన్ సోదరుడు కూడా ప్రేమించిన అమ్మాయినే పెళ్లి చేసుకున్నారు. పిల్లల సంతోషం కంటే తమకు కావాల్సిందేమి టనీ అనురాగ్ పాండే అన్నారు. దీంతో అదితి హుండియాతో ఇషాన్ పెళ్లి దాదాపు ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

ఇషాన్ ప్రేయసి అదితి జైపూర్‌కు చెందిన ప్రముఖ మోడల్. ఆమె 2017లో మిస్ ఇండియా ఫైన లిస్టుగా నిలిచారు. 2018లో మిస్ దివా సూపర్ నేషనల్ టైటిల్ గెలుచుకుని గ్లామర్ ప్రపంచంలో తనదైన ముద్రవేశారు. అదితి తరచుగా ఇషాన్ మ్యాచ్‌లను చూసేందుకు స్టేడియానికి వచ్చే అదితి కెమరాల ఫోకస్‌లో పడ్డారు. ముఖ్యంగా 2022 ఐపీఎల్ సమయంలో ఆమె ఫోటోలు వైరల్ అవడం తో వీరిద్దరి ప్రేమ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటూ ఇషాన్ సక్సెస్‌ను ఎపుడూ అభినందిస్తుంటారు. త్వరలోనే ఈ జంట తమ వివాహ తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని నెటిజన్లు అంచనా వేస్తున్నారు.

# ఒమర్ జాయ్ ఆల్‌రౌండ్ షో



**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్‌లో అఫ్ఘనిస్తాన్ బోణీ చేసింది. గ్రూప్-డి లీగ్ మ్యాచ్‌లో యూఏఈపై ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన యూఏఈ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. ఆరం భంలోనే వికెట్ కోల్పొయినా అలీషాన్(31 బంతుల్లో 40 రన్స్), షోయబ్ ఖాన్(48 బంతు ల్లో 69 రన్స్) మూడో వికెట్‌కు 84 పరుగులు జోడించడంతో యూఏఈ 150 మార్క్ దాటింది. అఫ్ఘనిస్తాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్‌జాయ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు.

161 పరగుల లక్ష్యాన్ని ఆఫ్ఘనిస్తాన్ మరో నాలుగు బంతులు మిగిలివుండగానే 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఇబ్రహీం జద్రాన్ 53 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా వారిలో రసూలీ 33 రన్స్, అజ్మతుల్లా ఒమర్ జాయ్ 40 రన్స్‌తో రాణించారు. మూడు మ్యాచ్ ల్లో ఆఫ్ఘనిస్తాన్‌కు ఇది తొలి విక్టరీ.

# పాక్‌ది చెత్త టీమ్

## ఆ నలుగురు వేస్ట్ - మాజీ క్రికెటర్లు గరంగరం



**లాహోర్ :** కొలంబో వేదికగా జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ పోరాడకుండానే భారత్ చేతిలో ఘోరంగా ఓటమి పొందడంతో ఆ జట్టుపై ఇంటా, బయటా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా పాక్ మాజీలు తమ జట్టుపై దుమ్మెత్తి పోస్తున్నారు. చిరకాల ప్రత్యర్థి పై మ్యాచ్‌లో పాక్ ఆటతీరును తప్పు పడుతు న్నారు. సరైన వ్యూహం లేకుండానే బరిలోకి దిగారని మండిపడుతున్నారు.

బాబర్, షాబాద్, షాహీన్‌లకు ఇప్పటికే చాలా అవకాశాలు వచ్చాయని, అయినా విఫల మవుతున్నారని షాహిద్ అఫ్రిది ఫైర్ అయ్యాడు. తన చేతుల్లో అధికారం ఉంటే వీరిని జట్టులోకి తీసుకోనని కుండబద్దలు కొట్టారు. అలాగే ఆరుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగడం సరైన నిర్ణయం కాదని మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్ అన్నాడు. పాతవాళ్లను తప్పించి పాక్ టీ20 జట్టును కొత్త ఆటగాళ్లతో నింపాల్సిన సమయం వచ్చిందని మహ్మద్ యూసుఫ్ పేర్కొన్నాడు. మరోవైపు బాబర్ ఆజమ్ బ్యాటింగ్ వైఫల్యం పాక్‌ను వెంటాడుతోందని షోయబ్ అక్తర్ అన్నాడు.

# ఆస్ట్రేలియా జట్టులోకి స్టీవ్ స్మిత్



**కొలంబో:** టీట్వంటీ ప్రపంచకప్‌లో ఆడుతున్న ఆస్ట్రేలియా జట్టులోకి స్టీవ్ స్మిత్‌ను తీసుకు న్నారు. గాయపడ్డ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో స్మిత్‌ను తీసుకున్నట్లు ఐసీసీ టెక్నికల్ కమిటీ ధృవీకరించింది. కెప్టెన్ మిచెల్ మార్ష్, ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినీస్ గాయాలతో ఇబ్బంది పడుతుండడంతో బ్యాటింగ్ విభాగాన్ని పటిష్టం చేసేలా స్మిత్‌ను ఎంపికచేశారు. జింబా బ్వే చేతిలో అనూహ్య పరాజయం కూడా మరో కారణం. శ్రీలంకలోని పిచ్‌లు స్పిన్‌కు అనుకూలి స్తుండడం, స్పిన్నర్లను ఎదుర్కోవడంలో చక్కగా ఎదుర్కోగల స్మిత్ జట్టులోకి రావడం ఆస్ట్రే లియాకు బూస్టింగ్ ఇవ్వనుంది.



## బెన్, స్టీవర్ట్ మెరుపులు - పోరాడి ఓడిన ఇటలీ

# సూపర్-8లో ఇంగ్లాండ్

**కోల్‌కతా:** ఇటలీ క్రికెట్ కూనే అయినా మేటి టీమ్ ఇంగ్లాండ్‌ను వణికించింది. గెలుపు ముంగిట బోల్తా పడింది. బెన్, స్టీవర్ట్ మెరుపులతో అలరించారు. ఈడెన్‌గార్డెన్స్ వేదికగా జరిగిన గ్రూప్-సి టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 24 రన్స్‌తో నెగ్గి ఊపిరిపీల్చుకుంది. 3 విజయాలతో సూపర్ 8కు చేరింది.

మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ ఆరంభంలోనే జాస్ బట్లర్ వికెట్ కోల్పోయింది. మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్(15 బంతుల్లో 28 రన్స్), జాకబ్ బెతెల్(20 బంతుల్లో 23 రన్స్) ధాటిగా ఆడుతూ స్కోరు వేగం పెంచారు. టామ్ బాటన్ కూడా వస్తూనే పరుగులు సాధించాడు. స్టీవర్ట్ రెండు వికెట్లతో మధ్య ఓవర్లలో ఇంగ్లాండ్ మరోసారి తడబడింది. స్లాగ్ ఓవర్లలో విల్ జాక్స్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 22 బంతుల్లోనే మూడు ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో అర్ధసెంచరీ సాధించడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 202 పరుగులు చేసింది.

203 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇటలీని తొలి ఓవర్లోనే రెండు వికెట్లఉ తీసి జోఫ్రా అర్చర్ దెబ్బతీశాడు. ఓవర్టన్ కూడా మరో వికెట్ తీయడంతో ఇటలీ 22 పరుగులకే మూడు వికెట్లు కోల్పో యింది. ఈ దశలో జస్టిన్ (34 బంతుల్లో 43) అండగా బెన్ మనెంటి.. ఇంగ్లాండ్ బౌలర్లపై సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఏకంగా ఆరు సిక్స్‌లు, మరో నాలుగు బౌండరీలతో 25 బంతుల్లోనే 60 పరుగులు సాధించాడు. క్రీజ్‌లోకి వచ్చిన గ్రాంట్ స్టీవర్ట్(23 బంతుల్లో 45రన్స్) బ్యాట్‌కు పనిచెప్పి ఇంగ్లాండ్‌ను బెంబేలెత్తించాడు. ఓ దశలో ఇటలీ గెలిచే ఊపులో కనిపించింది. అయితే సామ్ కుర్రాన్.. మొదట స్టీవర్‌తో పాటు వెంటవెంటనే మరో రెండు వికెట్లు తీసి ఇటలీని 178 పరుగులకు పరిమితం చేశాడు. ఇంగ్లాండ్‌కు గెలుపందించాడు.

**సంక్షిప్త స్కోర్లు: ఇంగ్లాండ్-202/7**(20 ఓవర్లలో) (విల్ జాక్స్ 53 నాటౌట్, టామ్ బాంటన్ 30, ఫిల్ సాల్ట్ 28, స్టీవర్ట్ 2/51, కలుగమగే 2/41); **ఇటలీ-178 ఆలౌట్**(20 ఓవర్లలో) (బెన్ మనెంటి 60, గ్రాంట్ స్టీవర్ట్ 45, జస్టిన్ 43, సామ్ కుర్రాన్ 3/22, జేమీ ఓవర్టన్ 3/18)

# హాకీ ప్రొలీగ్ : భారత్ హాకీ వీరుల పూర్ షో



**రూర్కెలా :** హాకీ ప్రొ లీగ్‌లో భారత జట్టు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. సొంత గడ్డపై జరిగిన ఎఫ్ఐ హెచ్ ప్రొలీగ్ అంచె పోటీల్లో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ పరాజ యాలే ఎదురయ్యాయి. చివరి లీగ్ మ్యాచ్‌లోనూ అర్జెంటీనా చేతిలో 2-4తో భారత హాకీ జట్టు ఓటమి చూసింది. ప్రొ లీగ్‌లో తొమ్మిది జట్లు పోటీపడుతున్నాయి. భార త్ అంచె పోటీల్లో నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓడి భారత్ 8వ స్థానంలో నిలిచింది. తదుపరి ప్రొలీగ్ ఆస్ట్రేలి యాలో జరగనుంది. హోబర్ట్ వేదికగా ఈనెల 21న స్పెయిన్‌తో, 22న అతిథ్య ఆస్ట్రేలియాతో, 24న మరోసారి స్పెయిన్, 25న ఆస్ట్రేలియాతో భారత్ మొత్తం నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది.

# వింటర్ ఒలింపిక్స్‌లో క్లేబో రికార్డు



**ఇటలీ:** నార్వే క్రాస్ కంట్రీ స్కీయర్ జోహానెస్ క్లేబో చరిత్ర సృష్టించాడు. తాజాగా 4 ఇంటూ 7.4 కిలోమీటర్ల రిలే టీమ్‌లో నార్వేకు స్వర్ణం అందించాడు. ఇటలీలో జరుగుతున్న వింటర్ ఒలింపిక్స్‌లో ఆరో స్వర్ణాన్ని, ఓవరాల్ గా తొమ్మిదో గోల్డ్ మెడల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. వింటర్ ఒలింపి క్స్‌లో అత్యధిక స్వర్ణాలు గెలుపొందిన ఒకే ఒక్కడుగా క్లేబో నిలిచాడు. 2018 ప్యాంగ్‌చాంగ్ వింటర్ ఒలింపిక్స్‌లో మొదటిసారి బరిలోకి దిగిన క్లేబో మూడు స్వర్ణాలు, ఆ తర్వాత బీజింగ్ వింటర్ ఒలిం పిక్స్‌లో ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్ గెలుపొందాడు. ఈ వింటర్ ఒలింపిక్స్‌లో క్లేబో అద్భుత ప్రద ర్శన ఇస్తున్నాడు. మొత్తంగా ఆరు స్వర్ణాలు అందుకున్నాడు. రిలే టీమ్‌తో కలిసి ఈ ఫీట్ అందుకోవడం గర్వంగా ఉందని క్లేబో పేర్కొన్నాడు.

# టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం1.81%



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత్ టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం జనవరిలో 1.81శాతంగా స్థిరపడింది. పదినెలల గరిష్టానికి చేరింది. గత ఏడాది డిసెంబరునెలలో 0.83శాతం మాత్రమే ఉన్న ఈ ద్రవ్యోల్బణం ఒక్కసారిగా 1.81శాతానికి పెరిగింది. ద్రవ్యోల్బణ గణాంకాలను వాణిజ్యమంత్రిత్వశాఖ సోమవారం విడుదలచేసింది. ఉత్పత్తిరంగ ప్రాథమిక ఖనిజాలు, ఇతర ఉత్పత్తిరంగా వస్తువులు, ఆహారేతర ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులు, వస్త్ర పరిశ్రమ ఉత్పత్తులధరలు పెరగడమే ఇందుకు కీలకం. జనవరిలో ఆహార ఉత్పత్తులధరలుపెరిగాయి. దీనితో ద్రవ్యోల్బణం 1.41శాతానికి పెరిగాయి. ప్రైమరీ ఆర్టికల్స్ వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు, ముడిచమురు వంటివి జనవరిలో 0.15శాతం తగ్గాయి. ఆహార ఉత్పత్తులధరలు కూడా 1.79శాతం తగ్గాయి. ఖనిజవనరుల ధరలు 0.47శాతంతగ్గాయి. ఇక ఆహారేత్తర ఉతప్పత్తులధరలు మాత్రం ప్రియంగా మారాయి. 5.32శాతానికి పెరిగినట్లు తేలింది. ముడిపెట్రోలియం, సహజవాయుధరలు 4.27శాతం పెరిగాయి. చమురు, ఇంధన ధరలు 1.62శాతం జనవరిలో తగ్గినట్లు తేలింది. విద్యుత్‌ధరలు 2.91శాతం, మినరల్ ఆయిల్ 1.68శాతంతగ్గితే బొగ్గుధరలు మాత్రం 0.73శాతంపెరిగాయి. తయారీ రంగ ఉత్పత్తులు 1.30శాంపెరిగాయి. మొత్తం 22 ఉత్పత్తిరంగ గ్రూపుల్లో 19 విభాగాల్లో ధరలు పెరిగాయి. మూడు ధరలు తగ్గాయి. బేసిక్ మెటల్స్, ఆహార ఉత్పత్తులు, వస్త్రపరిశ్రమ, విద్యుత్ సామగ్రి, ఇతర ఉత్పత్తిరంగ వస్తువులు వీటిలో ఉన్నాయి. ఫార్మా రంగ ఉత్పత్తులు, యంత్రసామగ్రి, ఫర్నిచర్ వంటివి మాత్రం డిసెంబరుతో పోలిస్తే తగ్గాయి.



# లక్ష దిగువకు రానున్న పసిడి!

## ఆర్థిక వేత్తల విభిన్న అంచనాలు

**ముంబై, ఫిబ్రవరి 16:** బంగారం ధరలు సమీప భవిష్యత్తులో భారీగా పడిపోయే అవకాశం ఉందని, 2027 చివరి నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష లోపునకు దిగిరావొచ్చని ఆర్థిక వేత్తలు విశ్లేషిస్తున్నారు. రికార్డు గరిష్ఠాలకు చేరిన పసిడి ధరలు ఇప్పటికే కొంతమేర తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో, ఈ కరెక్షన్ మరింత లోతుగా ఉండబోతోందన్న అంచనాలున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు సుమారు 5వేల డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది జనవరిలో నమోదైన గరిష్ఠ స్థాయి 5,626 డాలర్లతో ప్పో లి ే స్త తక్కువే. ఇక భారత మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.1,56,200 వద్ద ఉంది. జనవరిలో నమోదైన ఆల్‌టైమ్ హై రూ.1,80,779తో పోలిస్తే 13.5 తగ్గింది. 2027 చివరి నాటికి కామెక్స్ గోల్డ్ ధర ఔన్సుకు మూడువేలు డాలర్ల స్థాయికి, భారత మార్కెట్లో తులం బంగారం ధర రూ.90 వేల నుంచి రూ.లక్ష మధ్యకు స్థిరపడవచ్చని అంచనా. ప్రపంచ రాజకీయ పరిణామాలు, రష్యా తిరిగి అమెరికా డాలర్లతో వాణిజ్య లావాదేవీలు ప్రారంభించవచ్చనే వార్తలు ఇందుకు కారణంగా భావిస్తున్నారు. డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకునే (డీడాలరైజేషన్) ఒత్తిడి తగ్గి, సెంట్రల్ బ్యాంకులు బంగారం కొనుగోళ్లను తగ్గించే అవకాశం లేకపోలేదు. 2025 ఆగస్టులో ఔన్సు బంగారం ధర 3,335 డాలర్లుగా ఉన్నప్పుడు, అది 2,800 డాలర్లకు పడిపోతుందని ప్రముఖ ఆర్థికవేత్త అమిత్‌గోయల్ అంచనా వేశారు. అయితే అందుకు విరుద్ధంగా రికార్డుస్థాయికి చేరింది. ఈ పెరుగుదలను "క్లాసిక్ కమొడిటీ బబుల్"గా గోయల్ పేర్కొన్నారు. జేపీ మోర్గాన్, ఏఎన్‌జెడ్ వంటి ఇతర సంస్థల విశ్లేషకులు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సెంట్రల్ బ్యాంకులు, ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ కొనసాగుతుందని, 2026 చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 5వేలనుంచి 5,800 డాలర్ల స్థాయికి చేరవచ్చని వారి అంచనాలున్నాయి. మార్కెట్ ప్రస్తుతం అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు, భౌగోళిక రాజకీయ పరిణామాలపై ఆధారపడి తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతోంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# భారత్ వాణిజ్యలోటు 34.68 బిలియన్ డాలర్లు

## ఈవారంలోనే 18శాతానికి సుంకాల తగ్గింపు అమలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత వాణిజ్య ఎగుమతులు 0.6శాతంపెరిగి జనవరినెలలో 36.56 బిలియన్ డాలర్లకు చేరినట్లు తేలింది. భౌగోళిక ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ భారత్ ఎగుమతులు మాత్రం వృద్ధిపథంలో ఉన్నాయని వాణిజ్యశాఖ ప్రకటించింది. అలాగే దిగుమతులు కూడా 19శాతంపెరిగి 71.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రత్యేకించి బంగారం, వెండి దిగుమతులు పెరిగాయి. వాణిజ్యలోటు గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 23.43 బిలియన్ డాలర్లతోపోలిస్తే 34.68 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత ఏడాది డిసెంబరులో కూడా వాణిజ్యలోటు 25 బిలియన్ డాలర్లుగా ఉంది. వాణిజ్యకార్యదర్శి రాజేష్ అగర్వాల్‌మాట్లాడుతూ వాణిజ్య ఎగుమతి, దిగుమతులు, సేవలరంగ ఎగుమతులు మాత్రం సానుకూలంగానే ఉన్నాయని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 860 బిలియన్ డాలర్లవరకూ ఉంటాయని అన్నారు. సమిష్టిగా చూస్తే వాణిజ్యం, సేవలపరంగా చూస్తే 6.15శాతం పెరిగి 720.76బిలియన్ డాలర్లుగా ఉన్నాయని రాజేశ్ వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా ప్రస్తుతం ఉన్న 25శాతం ట్యారిఫ్‌లను 18శాతానికి తగ్గిస్తుందనిఈవారంలోనే ఈ తగ్గింపు ఉంటుందని తెలిపారు. జాప్యం జరిగినపక్షంలో భారత ప్రతినిధిబృందం చర్చఇస్తుందని అన్నారు. వచ్చేవారంలోనే ప్రతినిధిబృందం అమెరికాకువెళుతుందన్నారు. 18శాతం తగ్గింపు అనేది ముందు అమలుకు తీసుకురావాలని ప్రత్యేకించి అమెరికాకు అల్టిమేటమ్ ఇచ్చినట్లు ఆయన అన్నారు.

# జనవరినెలలో చెలామణీలో ఉన్న నగదు రూ.40లక్షల కోట్లు!

**ముంబయి, ఫిబ్రవరి 16:** యూపిఐ లావాదేవీలు రికార్డుస్థాయిలో కొనసాగుతుండటం, క్యాష్ విత్‌డ్రాలు కూడా ఎటిఎంలనుంచి పెరుగుతున్నా చెలామణీలో ఉన్న నగదు మాత్రం పెరిగింది. కరెన్సీటు జిడిపి నిష్పత్తి ప్రస్తుతం రికార్డుస్థాయికి వెళ్లింది. జనవరిలో 40 లక్షలకోట్లు నగదు చెలామణీలో ఉన్నట్లు తేల్చింది. వార్షిక వృద్ధి 11.1శాతంగా ఉంది. గత ఏడాది ఇదే 5.3శాతం మాత్రమే ఉంది. అదే చెలామణీలో ఉన్న నగదు అంటే సిఐసి 88,517 కోట్లనుంచి రూ.2.76 లక్షలకోట్లకు పెరిగింది. అలాగేప్రజలవద్ద ఉన్న కరెన్సీ సిడబ్ల్యుపి ప్రకారం చూస్తే చెలామణీలో ఉన్న కరెన్సీలో 97.6శాతంగా ఉందని అంచనా. అంటే ఆల్‌టైమ్ రికార్డుస్థాయి 39 లక్షలకోట్లుగా ఉన్నట్లు జనవరిలో ఆర్థికవేత్తలు అంచనావేసారు. ఎస్‌బిఐ ముఖ్య ఆర్థికవేత్త సౌమ్యకాంతిఘోష్ మాట్లాడుతూ ప్రజలవద్ద ఉన్న కరెన్సీ కరోనా మహమ్మారి తర్వాత గణనీయంగా పెరిగిందని రూ.4.6 లక్షలకోట్లుకుపైగా పెరిగినట్లు వెల్లడించారు. అయితే నగదు జిడిపిల నిష్పత్తిమాత్రం ఇటీవలి కాలంలో 14.4శాతంనుంచి 11శాతానికి తగ్గింది. కర్ణాటక, తమిళనాడు, కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఎటిఎంలనుంచి క్యాష్ విత్రాలు పెరిగినట్లు ఎస్‌బిఐ ఆర్థికవేత్త తెలిపారు. చిరువ్యాపారాలకు జిఎస్టీ నోటీసులు వెళ్లడం, చిన్నవ్యాపారులు, వెండాలర్లకు కర్ణాటకలో ఈ నోటీసులు అందయి. 40 లక్షలు దాటిన యుపిఐ లావాదేవీలు జరిపిన వారికి ఈ నోటీసులు ఇచ్చారు. ఈ విధానంతమిళనాడు, కేరళ, బెంగాల్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలను కూడా ప్రభావితంచేసింది. ఎటిఎంలద్వారా విత్‌డ్రాలు రూ.37 కోట్లు.

వాణిజ్యం

KWALITY WALL'S™

# యూనిలీవర్‌తో వేరుపడిన తర్వాత స్వతంత్ర సంస్థగా క్వాలిటీవాల్స్ లిస్టింగ్

## రూ.31వద్ద ట్రేడ్ అయిన షేర్లు

**ముంబయి, ఫిబ్రవరి 16:** హిందూస్తాన్ యూనిలీవర్‌తో డీలిస్టింగ్ అయిన తర్వాత ఐస్‌క్రీమ్‌బ్రాండ్ క్వాలిటీ వాల్స్ రెండంకెల వృద్ధిని సాధించే లక్ష్యంతో దూసుకుపోతోంది. కంపెనీ రూ.7300 కోట్ల విలువైనదిగా నిర్ధారించారు. సోమవారం షేర్లు 31చొప్పున ట్రేడ్ అయ్యాయి. ఐస్‌క్రీమ్ మార్కెట్లలో తలసరి వినియోగం 400 నుంచి 500 మిలీలీటర్లుగా ఉందని ఇప్పటికే సర్వే సంస్థలు అంచనాలు వేసాయి. క్వాలిటీ వాల్స్ సిఎఫ్ఒ ప్రశాంత్‌ప్రేమ్‌రాజ్‌కా మాట్లాడుతూ తలసరి వినియోగం పెరగాల్సి ఉందని మార్కెట్‌లో సగం వాటా అసంఘటిత తరంగంలోనే ఉందని, ప్రీమియం కేటగిరీలో మార్కెట్ పెరగాల్సి ఉందని సిఎఫ్ఒ అన్నారు. క్వాలిటీ వాల్స్ ఇండియాకు మార్కెట్‌లో రెండు లక్షలకుపైగా కూలర్లు ఉన్నాయని, వీటిని పదిలక్షలకు పెంచే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఏటా 50 నుంచి 60 వేల ఔట్‌లెట్లు తెరవాలన్న లక్ష్యంతోపనిచేస్తున్నట్లు తెలిపారు.

ది మాగ్నమ్ ఐస్‌క్రీమ్ కంపెనీ క్వాలిటీ వాల్స్ ఇండియాలో 26శాతం వాటాను 21.33 షేరుధరకు మొత్తం 1303 కోట్లు ఆఫర్ ఇచ్చింది. అయితే ఇప్పటికిప్పుడు క్వాలిటీ వాల్స్ స్వతంత్ర సంస్థగా మార్కెట్‌లో రన్ అవుతోంది.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ!

## బ్యాంకులు, ఫైనాన్స్ కౌంటర్ల మద్దతు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీ లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో జోరుగా కొనుగోళ్లు జరగడం సూచీలకు కలిసొచ్చింది. దాంతో గత రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఉదయం 82,480.40 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్.. క్రమంగా కోలుకుని లాభాలబాట పట్టింది. చివరికి సెన్సెక్స్ 650 పాయింట్ల లాభంతో 83,277.15 వద్ద ముగియగా నిఫ్టీ 211.65 పాయింట్ల లాభంతో 25,682.75 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా బంగారం ఔన్సు 5,033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బిఎస్ఇలో



మిడ్‌క్యాప్‌సూచీ 0.64శాతంపెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.16శాతం క్షీణించింది. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 1747 షేర్లుపెరిగితే 2565 షేర్లు దిగజారాయి. 201 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. మార్కెట్ల దోరణి ప్రతికూలంగానే ఉన్నా చివరినిమిషంలో ఎంపికచేసిన రంగాల్లో కొనుగోళ్లుపెరిగాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ 2 నాటి సెటిల్మెంట్లు రూ.1,55,333గా కొనసాగాయి. విక్రమ్ ఇంజినీరింగ్ 10.21శాతం,

ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ 6,70శాతం, శక్తిపంప్స్ ఇండియా 11.83శాతంచొప్పున క్షీణిస్తే జికె ఎనర్జీ ఐదుశాతం ఎగువన ఉగిసింది. క్రిసిల్ కూడా 3.38శాతం పైకి ఎగబాకింది. క్వాలిటీ వ్స్ షేర్లు 38.15బిఎస్ఇలోను, 40.20 చొప్పున ఎన్ఎస్ఇలోను ట్రేడ్ అయ్యాయి. ప్రెసిసన్ వైర్స్ ఒడియా 15.14శాతం పెరిగాయి. కార్‌ట్రేడ్ టెక్ 5.37శాతంపెరిగితే టెన్నెకో క్లీన్ ఎయిర్ ఇండియా 2.19శాతం, టిటాఘర్ రైల్ సిస్టమ్స్ 1.59శాతం క్షీణించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14